(శ్రీ) కె. వెంకటరత్నం:—మన యం. యల్. ఎ, ల బాధ్యత ఉంది. బాధ్యతగల పంచాయితిసమితి అధ్యక్షులు మనకి సంబంధించిన మనుష్యులు యీ డబ్బు ఇంత ఇచ్చారు ఇంతఇవ్వలేదు అని వారు ఇన్ ఫర్మేషను ఇవ్వకపోతే ఎలాగ ?

(శ్రీ) టి. సి. రాజన్ :—కంప్లీట్ అయిన రిపోర్టు వ్రాస్తే కూడ పంచాయితి సమితి ఆమోదించకపోతే ఏమిచేశారు ?

(శ్రీ) కె. వెంకటరత్నం:—ఇప్పుడయినా రైతులకివ్వాలనే ధోరణిలో ఉన్నాము. ఉన్న ఇబ్బందులు మనవిచేశాను. నిజంగా 25 శాతం సబ్సిడి 66-67 లో ప్రకటించారు. 67-68, 68-69 కి కూడ ఇవ్వడానికి రడిగా ఉన్నాము. ఇన్ ఫర్మేషను ఇవ్వకపోతే ఎలాగ ?

(శ్రీ) టి. సి. రాజన్:-జనరల్ గా పంచాయితి సమితిలో రిపోర్టులు పంప లేదని ప్రజలనుంచి వసూలుచేస్తే ఎలాగండి ?

Mr. Speaker:—What is it you want the Government to do now ? You want the Government to postpone the collection of all the amounts. I don't think it will be done generally.

(శ్రీ) పి. సుబ్బయ్య:-అది కాకపోతే సబ్సిడి పోర్షనుతోను మిగతాది వసూలు చేయమనండి.

Mr. Speaker:—If aggrieved persons file petitions I will ask the Government to see that it is immediately done

(శ్రీ) చంద్రశేఖరరెడ్డి .— పంచాయితీ సమితులనుంచి కూడ రిపోర్టులు పంపినారు. ఇవి ఎ. బి నుంచి సబ్సిడి డిక్లేరు చేస్తేతప్ప ఇవ్వడానికి అవకాశం లేదని పంచాయితి సమితులకు వ్రాసినందువలన పంచాయితీ సమితులు సబ్సిడి లేకుండా అన్ని ఇన్ స్టాల్ మెంట్సుకు కలక్టు చేస్తున్నారు. ఈ విషయంలో మంత్రి గారు అకౌంటెంటు జనరల్ తో మాట్లాడి డిక్లేకు చేస్తే బాగుంటుంది. 1965నుంచి కూడ సబ్సిడి ఇచ్చేది డిక్లేరు చేయలేదు. అది ఇంపార్టెంటు పాయింటు.

(శ్రీ) కె. వెంకటరత్నం :—అధ్యక్షా, Subsidy ఇచ్చే కార్యక్రమం వెంటనే చేస్తున్నాము. ఆ కాలసినటువంటి వ్యవహారం అంతా కూడా చేస్తాము, 66, 67 declare చేశాము. అన్నికూడా ఉన్నాయి. లేకపోలేదు, delay లేదు. త్వరగా ఆ వ్యవహారమంతా కూడా వెంటనే చేయిస్తామని కూడా మనవి చేస్తున్నాను.

Sri D. Venkatesam :— You can take action against B. D. Os. B.D.Os. sre there and Panchayat institutions can take action against the B. D. Os.

(శ్రీ) కె. వెంకటరత్నం :—తప్పకుండా ఆ action తీసుకొంటాము. దాని లేమి సందేహంలేదు. మీరు తొందరపడవలసిన అవసరంలేదు. Immediate గా ఆ వ్యవహారమంతా చేస్తాము.

(శ్రీ) టి. వెంకటేశ్వరం :—దయచేసి ఆ subsidy portion పోను, మిగిలిన డబ్బు అయినా వసూలు చేయండి. అసలు instructions ఇవ్వండి.

(శ్రీ) పూల సుబ్బయ్య:—వసూలు చేయకుండా అపుదల చేయాలి.

ఒక గౌరనీయ సభ్యుడు: —ఈ subsidy తరువాత నిర్ణయించుకొనిన తరువాత, రైతులకు రావసు ఇస్తామనేటటువంటిది మీరు ఇస్తారా కనీసం?

Sri P. Subbaiah:—That is impossible, Sir, అసలు వసూలుచేయకుండా అపుదల చేయాలి, లేదా 75 per cent వసూలు చేయండి.

(శ్రీ) కె. వెంకటరత్నం :—చేయవలసినటువంటి కార్యక్రమం అంతా చేస్తున్నాము. రైతులకోరకు subsidy కూడా ఇచ్చి, declare చేసి, ఆ పని అంతా వెనువెంటనే అమలుపరుస్తాము. రైతులను బాధపెట్టి రుణాలు వసూలు చేయాలని ప్రభుత్వము యొక్క ఉద్దేశం కాదు. మరి సౌకర్యంకోసం వాళ్లకు ఇస్తే, అది లెక్క పక్క లేకుండా చేయమంటే ఎట్లా చేసేది? ఆది తప్ప ఇంక వేరే కార్యక్రమంలేదు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇప్పుడు వారు Accounts మా దగ్గర లేవని చెప్పుతున్నారు. Accounts మీ దగ్గర లేకుండా subsidy ఎంతో తెలియకుండా డబ్బు వసూలు చేస్తామంటే ఏమి న్యాయము Government ఉన్నదంటారా, లేదంటారా?

(శ్రీ) కె. వెంకటరత్నం :— Subsidy వసూలు చేయాలనేటటువంటి నిర్బంధన ఏమి లేదు. అంతా కూడా సవ్యంగా జరగాలని భావము. నేను మనవి చేస్తున్నాను, వెంటనే దాని మీద తగినటువంటి చర్య కూడా తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— మీ ఉద్దేశం బాగానే ఉన్నది, దానికి మేము అభినందిస్తున్నాము. కాని అది అమలు జరగడంలేదు.

(శ్రీ) కె. వెంకటరత్నం :—చేయిస్తాము కదా.

(శ్రీ) పి. సన్యాసిరావు :—అధ్యక్షా, వాస్తవంగా విశాఖపట్నంలో loan No. 80/68, గుల్లెలపాలెం గ్రామంలో ఒక రైతు వి. వెంకటస్వామి అనే ఆయన వెయ్యి రూపాయలు సూతికోసం అప్పు తీసుకొన్నాడు, దానికి అయన వడ్డితో కలిని వెయ్యి చిల్లర రూపాయలు కట్టాడు. తరువాత, నీవు ఇంతా పూర్తి కట్టలేదు కాబట్టి 76, 77, 78 ఫసలీలకు వడ్డితో మొత్తం కలిసి 810 రూపాయలు—ఇందులో అవరాధపు వడ్డి కూడా ఉన్నది, Sir—మరి subsidy

550 రూపాయలు ఇవ్వాలి. అని, 250 రూపాయలు ఇవ్వకపోగా అపరాధపు వడ్డీ కూడా కలిపి 810 రూపాయలకు demand notice ఇచ్చారు. దీన్ని గురించి ఏమంటారు?

(శ్రీ) కె. వెంకటరత్నం :—అటువంటి కేసులు, నిజంగా అన్యాయం చేశారు అనేటటువంటి కేసులు ఉంటె నాకు ఇవ్వండి. దాని మీద తగిన చర్య తీసుకొంటాను. రెండవది, ఈ విధంగా జరగకుండా, subsidy మాత్రం, ఇవ్వడానికి వెంటనే declare చేసినటువంటి డబ్బు అది, దానిని వెంటనే వసూలు చేయవలసిన అవసరం కూడా లేదు. దానికి కూడా మేము తాఖీదు పంపించి చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

FARMERS INTER-STATE EXCHANGE PROGRAMME

660

* 197 (2624) Q.—Sri Agarala Easwara Reddy (Tirupathi) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether a study tour under a Farmers' Inter-State Exchange Programme sponsored by the National Tonnage Club of Farmers was conducted in Andhra Pradesh; and

(b) the usefulness of such tours ?

(a) No Sir..

Sri K. Venkataratnam :—

(b) Such tours help the young, enlightened and literate farmers to visit far-off agricultural Research Institutes and places and acquire fairly adequate knowledge on various aspects of agriculture like quality seed, proper use of fertilizers and pesticides, irrigational facilities and cultural techniques. The tour thus infuse necessary zeal and confidence in the farmers to adopt agriculture as a remunerative venture and reap higher production by adoption of improved agricultural practices.

(a) లేదు.

(b) అక్కడ పర్యటన మూలంగా ఉత్సాహవంతులైన, విద్యావంతులైన రైతు యువకులు దూర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పరిశోధన స్థలాలను సందర్శించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు సక్రమ వినియోగము, నీటిపారుదల సౌకర్యములు, సేద్యంలో మెలకువలువంటి వివిధ వ్యవసాయ అంశాలను గురించి తగినంత పరిజ్ఞానాన్ని పొందడానికి వీలున్నది. లాభదాయకమైన వృత్తిగా వ్యవసాయాన్ని చేపట్టడానికి గామ కర్షకులతో అవసరమైన ఉత్సాహాన్ని, నమ్మకమును కలుగజేయడానికి, మేలురకం వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధికోత్పత్తిని సాధించడానికి ఈ పర్యటనలు దోహదము చేస్తాయి.

(శ్రీ) ఎ. ఈశ్వరరెడ్డి :—మంత్రిగారు వాటి usefulness గురించి చాలా చెప్పారు. వీటివలన జాతీయ సమైక్యత కూడా పెంపొందించే అవకాశము ఉన్నది కాబట్టి దానికి వీలైనా ప్రభుత్వము ఆలోచన చేసి సత్వరమే అటువంటి tours కు ప్రోత్సాహం ఇస్తారా?

(శ్రీ) కె. వెంకటరత్నం :—ఇది పెంటనే చేయాలని ఆ క్లబ్ వాళ్ళు ఈ సంవత్సరం ఏర్పాటు చేశారు. కొన్ని పేర్లు కూడా వచ్చాయి, కృష్ణా, గుంటూరు, West Godavari నుంచి కాని ఎవరు కూడా రాలేదు. వారు ఎవరు కూడా వెళ్లలేదు. ఏప్రిల్‌లో వెళ్లవలసిన వారు వెళ్లలేదు. దీనిని ఏక్కువగా ప్రోత్సహించి ఇతర రాష్ట్రాలతో ఉన్నటువంటి పరిస్థితులు, అక్కడ వ్యవసాయ పరిస్థితులు, మంచి చెడ్డా తెలుసుకోడానికి, ఇంకా ప్రోత్సాహం మాత్రం ఇస్తామని మనవి చేస్తున్నాను.

(శ్రీ) టి. సి. రాజన్ : దీనికి తగిన ప్రచారం ఏమీ లేదు. ఇది చాలా మందికి తెలియదు. ఇది విరివిగా ప్రచారం చేస్తే ప్రయోజనకరం అవుతుంది.

(శ్రీ) కె. వెంకటరత్నం :— ఈ వేళ అసెంబ్లీలో మాట్లాడుతున్నాము గనుక తప్పకుండా ప్రచారం అవుతుంది. ఎక్కువ మంది పెట్టుకోవచ్చు కూడా.

(శ్రీ) టి. సి. రాజన్ :— ఇప్పుడు మాట్లాడాము. ప్రచారం అవుతుంది గాని ఇదివరకు ఎవరికీ తెలియదు.

(శ్రీ) కె. ప్రభాకరరావు : —ఇది కేవలం మన ఒక్క State కేనా లేక దేశమంతా పంపిస్తారా ?

(శ్రీ) కె. వెంకటరత్నం :— ఇది ఇండియాలో ఉన్న అన్ని రాష్ట్రాలకు సంబంధించింది ఇది. ఈ club మాత్రం ఢిల్లీలో ఉంటుంది.

Mr. Speaker: —Answers for the other questions will be laid on the Table of the House except the questions 667 and 668.

Auction of Reserve Forest

667—

721 (1625) Q.—Sarvasri T. C. Rajan and Agarala Easwara Reddi :—Will the hon. Minister for Forests be pleased to state :

(a) whether it is a fact that the Forest Department has auctioned an extent of 650 acres of reserve forest near cattle farm, Palmaner taluk, Chittoor district in the month of October, 1968 for Rs. 7,000;

(b) what is the miuimum rate fixed to a reserve forest area per acre to confirm such auctions and if so, is this auction in accordance with the Government policy;

(c) has the Government given due pbulicity for this sale;

(d) whether the Government has received any representation in the month of November, 1968 and if so, what is tne action that Government has taken and on whom the responsibility has been fixed?

The Minister for Forests (Sri S. Suryanarayana Raju) :—

(a) Yes, Sir.

(b) The minimum rate to be fixed depends upon the apdroximate yield of the area to be sold and the sale in this case was confirmed in accordance with the policy of the Government.

(c) Yes, Sir. Due publicity was given.

(d) Yes, Sir. A representation was received from Sri T. [illegible] Rajan, M,L A., on 20-11-68, requesting resale of the area but as the auction had already been confirmed on 17-10-1968 in the name of the highest bidder as per rules, the request could not be complied with. The question of fixing responsibility, on any one, does not arise.

ఎ. అవునండి, వాస్తవమే.

బి. నిర్ణయించబడే కనీస రేటు అమ్మవలసిన ప్రాంతం ఫలసాయాన్ని బట్టి వుంటుంది. ఈ సందర్భంలో జరిగిన అమ్మకం ప్రభుత్వ విధానాన్ని అనుసరించి ఖాయపరచబడింది.

సి. అవునండి. అవసరమైన ప్రచారం జరిగింది

డి. అందిందండి. ఆప్రాంతాన్ని తిరిగి వేలం వేయవలసిందని కోరుతూ 20-11-1968 తేదీ శాసనసభ్యులు, టి. సి. రాజన్ గారివద్ద నుంచి ఒక విన్నపం అందింది. కాని నియమావళిని అనుసరించి ఎక్కువ పాటపాడిన వారిపేరిట 17-10-68 తేదీన ఖాయపరచబడినందున ఆ విన్నపాన్ని పాటించడానికి వీలు కాలేదు. ఎవరికైనా బాధ్యత నిర్ణయించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ టి. సి. రాజన్ :—మంత్రిగారు, ఈ పాట పాడేదానికి ఎవరూ పాల్గొనలేదు అన్నారు. కాని Reserve Forest లో, కనీసం మావల్ల నీరులో వదిమోపులుకట్లు అమ్మితే కూడా 20 రూపాయలు వస్తుంది. 650 ఎకరాలు కలిగిన reserve forest ను 7 వేల రూపాయలకు auction వేసినట్లు వ్రాశారు అంటే, ఎకరాకు 11 రూపాయలు మాత్రమే వచ్చింది. ఇంత పెద్ద విస్తారమైన forest ను వేలము వేసేటప్పుడు, గవర్నమెంటు పత్రికలతో due publicity ఇవ్వవలసిన అవసరం లేదా ? లేకపోతే కనీసం ఒక ton కలప ఈరోజు 50 రూపాయలు అమ్ముతున్నది. Reserve Forest లో ఈరోజు కలప దొరకదా ? ఆ లెక్కలో 75 వేలు ; లక్ష రూపాయలు వినువ చేసే కట్టెలు దొరుకుతుంది 650 ఎకరాలలోకి కాని దీనిని మీకు 11 రూపాయల లెక్కన వేలం వేసి, ఎవరి నైన నేరం establish చేయలేదని మీరు తప్పించుకొంటే, మేము మీ దృష్టికి తెస్తే కూడా మీరు దానిపైన action తీసుకోకపోతే, అంటెప్పుడు మీరు దాని పైన action తీసుకొంటారు ?

(శ్రీ ఎన్. సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, contractors అందరికీ తెలిపాము, ప్రచారం నిమిత్తము.....

(శ్రీ టి.సి. రాజన్ :—అధ్యక్షా, ఒక చిన్న మనవి. Contractorsకు చెప్పినామని ఒక నాలుగు పేర్లు తీసుకొని, కంట్రాక్టర్ల బంధువుల పేర్లు అక్కడ వేసుకొని ఇది auction తీసుకొన్నట్లుగా record సృష్టించారేగాని, నిజంగా యిది జరిగిందా లేదా అనేది మీరు దర్యాప్తు చేయించమంటే, వారు చేయకపోతే ఎట్లా ?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :—జిల్లా Collectorకు, జిల్లా పరిషత్తు Chairmanకు notice పంపించాము.

(శ్రీ) టి. సి. రాజన్ :—వాళ్ళకు పంపిస్తే ఏమి లాభము. వాళ్ళేమైనా auction లో పాల్గొంటారా?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :— అయిదు బ్లాకులలోమ ఎకరాకు ఒకింటికి శాఖవారు నిర్ణయించిన ప్రకారం I coupe లోను 9 రూపాయలరేటు, 9 రూ.లు ఉంటె, 12 రూ లు వచ్చింది; రెండవ కూపులో 5 రూ.ల రేటు ఉంటె, 12 రూ.లు వచ్చింది. మూడవ కూపులో 11 రూ.లు rate ఉంటె 14 రూ.లు వచ్చింది. నాల్గవ కూపులో 11 రూ.లు rate ఉంటె 11 రూ.లు వచ్చింది. అయిదవ కూపులో 5 రూ. లు rate ఉంటె, 9 రూ లు వచ్చింది. Generalగా వారు మాట్లాడుతూ ఉంటె నేను మనవి చేయలేను. ఏ Blockకు ఆ Blockకు Government నిర్ణయించిన rate కంటె ఎక్కువ రాబట్టే ఆ వేళ అది 20 రూపాయల వరకు, Forest Officer సాయపరచడానికి వారికి అధికారం ఉండబట్టి, అయన ఆ రోజునే ఖాయపరచడం జరిగింది.

(శ్రీ) టి. సి. రాజన్ :—అది రిజర్వు ఫారెస్టా? లేక ఆర్డినరీ ఫారెస్టా? రిజర్వు ఫారెస్టులో 5 రూ.లు నిర్ణయిస్తే దానిని రిజర్వు ఫారెస్టు అని మీరు ఎట్లా అంటారు? దానికి యీ సిబ్బందినంతా అనవసరంగా ఎందుకు పెట్టారు?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :— పుంగనూరుజాతి పశువులకు పాడి పరిశ్రమకోసం గడ్డిమేతకోసం తక్కువ అని నిర్ణయించారు. దానిని మళ్ళీ తీసి వేయటంచేత వచ్చి ఉంటుంది. అది తక్కువ అడవి అయి ఉంటుంది. లేకపోతే అంత తక్కువ రాము.

(శ్రీ) టి. సి. రాజన్ :—కేటిల్ ఫారమ్‌కు ఇవ్వటానికి ఆక్షన్ వేసినమాట నిజమేగాని అది రిజర్వు ఫారెస్టు. మీ డి. ఎఫ్. 5 రూ.లు ఫిక్స్ చేశానంటే, దానిని మీరుకూడా విచారణ చేయకుండా ఖాయం అంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :—కొన్నిచోట్ల గడ్డి మొలవనటువంటి రిజర్వు ఫారెస్టులు ఉన్నవి. రిజర్వు ఫారెస్టు అయినంత మాత్రమున పెద్ద ఆదాయం వస్తుందని అనుకోటానికి వీలులేదు.

(శ్రీ) వి. సత్యసభాపతి (రాజంపేట) :— వీరు సమాధానం చెబుతూ, ఫలసాయాన్నిబట్టి ఆధారపడుతున్నదని మంత్రిగారు చెప్పారు. ఈ ఫలసాయం రెండు మూడు సంవత్సరాలది తీసుకొని యావరేజ్ చేసి ఆది ఫిక్స్‌డ్ రేట్, దీని కంటె తక్కువ పెండకూడదు అని ఏర్పాటు చేస్తారని నేను అనుకొంటున్నాను. అటువంటిది గత సంవత్సరం అంతకు ముందు సంవత్సరం ఎంత రేటు ఫిక్స్ చేశారు? ఆ రేటుకు ఈ సంవత్సరం ఇచ్చిన రేటుకు ఏమైనా సంబంధం ఉన్నదా? దీని వ్యవహారం చూస్తే—అక్కడి డి. ఎఫ్. ఏదో తతంగం చేసినట్లు అర్థం అవుతున్నది. దానిపైన సరిగా విచారణ చేసి మీరు వదన్నా యాక్షన్ తీసుకోటానికి వీలవుతుందా?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :— ఇది 1956లో పశువుల మేపు కోసం ఇచ్చింది. అంతకు పూర్వం రేటు ఉండదు. ఫలసాయాన్ని బట్టి నిర్ణయించినపుడు ఇందులో ఎంత ఫారెస్టు ఉన్నది అన్నది నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు. ఇది సరైన పద్ధతిలో ఆఫీసర్స్ చేశారని నా నమ్మకం.

(శ్రీ) వి. రత్నసభాపతి :—మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేనప్పుడు చేసినదంతా సరైనదని ఎట్లా నిర్ణయిస్తారు? మీరు ఇన్‌ఫర్మేషన్ తీసుకువచ్చి, అది సక్రమంగా ఉన్నదా, లేదా అన్నది చెప్పండి.

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :— ఉన్న ఇన్‌ఫర్మేషన్‌బట్టి చెబుతున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ కంట్రాక్టు తీసుకున్నవారుఎవరు? ఇచ్చిన ఆఫీసర్స్ ఎవరు? రత్నసభాపతిగారు మూడు సంవత్సరాల యావరేజి తీసుకొని చేస్తారంటున్నారు. ఈ అధ్వాన్నపు ధరయొక్క యావరేజ్ వచ్చే సంవత్సరానికి వస్తుంది. కాబట్టి, బహిరంగంగా ఎందుకు వేలం వేయలేదు? 500 ఎకరాలు ఏమిటి? 7 వేల రూ.లు ఏమిటి? ఇది ఫారెస్టు వ్యవహారంగా ఉన్నదా? లేక ప్రజల వ్యవహారంగా ఉన్నదా?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :— ఇది పశువుల మేతకోసం గవర్నమెంట్ నిర్ణయం చేశారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఏ గవర్నమెంట్? మీరు రిపోర్టు మొత్తం చూస్తే అసలు విషయం బయట వడుతుంది. ఫారెస్టు ఆఫీసర్సు తప్పుడు లెక్కలు వ్రాసుకొని వారు ఎవరికో ఇవ్వాలని అతిరహస్యంగా లెక్కలంతా ధరలువేసి, దానికన్నా ఎక్కువ ఇచ్చినట్లు చూపించటానికి ప్రదర్శన చేసినట్లు అగుపడుతుంటే కాదని అంటారేమిటి?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :—అధ్యక్షా, ఏ గవర్నమెంట్ అని అంటున్నారు. వారుకూడా యీ గవర్నమెంట్‌లోనే ఉన్నారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— మేము గవర్నమెంట్‌లో లేము. మీరు గవర్నమెంట్‌లో ఉన్నారు. మేము అసెంబ్లీలో ఉన్నాము. మీరు ఎగ్జిక్యూటివ్. మేము లెజిస్లేచర్.

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు —మన ప్రభుత్వం క్రింద అంతా పరిపాలించపడుతున్నారు.

(శ్రీ) వి. రత్నసభాపతి :—56 సం నుండి పశువులమేతకు ఇది ఇస్తున్నాము అన్నారు. 56 సం. నుండి ఇప్పటివరకు సంవత్సరం సంవత్సరం గవర్నమెంట్‌కు ఎంత ఆదాయం వస్తున్నదో చెబుతారా?

(శ్రీ) ఎస్. సూర్యనారాయణరాజు :—పశువుల మేతకొరకు నిర్ణయంచేసి తర్వాత 66 లో దానిని పశువులమేతనుండి తీసివేసి ఫారెస్ట్‌క్రిందకు తీసుకొని దీనిని వేలంవేస్తే అంతకు మునుపు రేటు ఉండదు,

శ్రీ వి. రత్నసభాపతి :—66 తర్వాత వచ్చిన ఆదాయం అయినా చెప్పగలుగుతారా ?

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—66 తర్వాత ఆ కూపుకు మొట్ట మొదట వేసిన వేలం ఇదేనండి.

శ్రీ వి. రత్నసభాపతి :—ఇంతకాలం వేలం వేయకుండా అందరికి ఫ్రీడమ్ ఇచ్చారన్న మాట.

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—66 లో మళ్ళీ ఫారెస్ట్ క్రింద చేయటంచేత 63 లో వేలం వేయటం జరిగింది.

శ్రీ వి. రత్నసభాపతి :—68 లో మొట్టమొదటిసారి వేలంచేశారు. దానికి రేటు ఎట్లా ఫిక్సు చేశారు? ఏ బేసెస్ మీద రేటు ఫిక్సు చేశారు; ఇది మినిమమ్ అని. ఇపుడు 6 రు. లు ఒక వరియాకు అని చెప్పారు. ఏ బేసిస్ పైన నిర్ణయించారు ? కేవలం అర్ బిట్రరీగా ఆఫీసర్స్ చెప్పిన మాట విన్నారేగాని అక్కడ వచ్చినటువంటి ఫలసాయం, ఉత్పత్తి శక్తి ఎంత ఉన్నది అన్నది ఆధారం చేసుకొని వేయలేదు. అందువల్ల దీనిలో మిస్ ఎప్రోప్రియేషన్ జరిగిందనే అనుమానం వస్తున్నది.

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—అక్కడ ఉన్న అడవినిబట్టి అక్కడి ఉద్యోగస్థులు చేయవలసిన పనికాని, ఇక్కడ మనవిచేయవలసినది కాదు.

శ్రీ వి. రత్నసభాపతి :— ఆ ఉద్యోగస్థులు చేసిన వని సక్రమంగా జరగలేదన్నది అర్థం అవుతుంది. దానిపైన మళ్ళీ మీరు విచారణచేసి సక్రమంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పరిస్థితి చేస్తారా ?

(జవాబులేదు)

శ్రీ టి. సి. రాజన్ :—కనీసం వారి పేర్లు చెప్పమనండి. ఇపుడు వారు న్యాయంగా ఇచ్చామని అక్కడ కలపలేదని చెప్పినారు. అడవి అంతా కొట్టి వేశారు. ఇంతకుమునుపు ఆయన ఒప్పుకొన్నారు. అతడి కొడుకు పేరుతో ఇచ్చారు. ఆయన ఎంత కలప తోలటానికి డి. ఎఫ్. ఓ కు పర్మిట్ కు అప్లయి చేశారు ? దానినిబట్టి దాని విలువ తెలుస్తుంది.

శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు :—వారు అడిగిన ప్రశ్నకు ఇక్కడ సమాచారంలేదు.

Stocks of Lower Grade Virginia Tobbaco

668—

*512 (2512) Q.—Sri G. Siviah :—Will the hon. Minister for Marketing be pleased to state :

(a) what is the approximate stock of lower grade Virginia tobacco in Andhra Pradesh which is ready for sale ;

(b) what steps have been taken to dispose of the said tobacco,

(c) whether it is a fact that the production of tobacco in Andhra Pradesh increased this year more than the previous year; and

(d) what are the steps taken so far to promote the export facilities for the tobacco ?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani):—

(a) 29 Million Kgs. of 1965 to 1968 crops and 24 Million Kgs. of 1969 crop of low grade flue-cured Virginia tobacco is estimated to be ready for sale.

(b) Government are pursuing the State Trading Corporation of India and the National Agricultural Co-operative Marketing Federatin, New Delhi, for purchse of accumulated stocks of tobacco. Further, it is learnt that Govt of India have entered into a barter deal with spain for export of low grade tobacco and in return to import Chemicals. Govt. of India are also exploring new foreign markets for sale of Indian tobacco. It is learnt that trade delegations were sent to various countries for this purpose.

(c) Yes Sir. The increase in production of Flue Cured Virginia tobacco during the year 1968-69 would be estimated at 20% over and above that of previous year's crop.

In addition to the steps mentioned in answer to clause (b) the Govt. of India are constituting a Tobacco Board to deal with different problems on tobacco Marketing including Export promotion to Foreign Countries.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది ఎవరికో వ్యక్తులకు ఎందుకు ఇచ్చారు ? స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ తీసుకొని డైరక్ట్‌గా ఎక్స్‌పోర్టు చేయటం మానుకొని ఎవరో వ్యక్తులకు ఇస్తే వారు రైతులదగ్గర కొనకుండా అన్యాయం చేస్తున్నారు, తక్కువ ధరకు కొంటున్నారు. చివరకు వారు కొనము అన్నారు. గవర్నమెంట్ ఇట్లా ఎందుకు చేసింది ?

(శ్రీ రామచంద్రరావు కళ్యాణి :—అది బిజినెస్ వ్యవహారము. ఎవరు తీసుకోవేందుకు తయారుగా ఉన్నారో వారినే మేము అడగాలి. వేరే వారిని అడిగితే ఎవరు తీసుకొంటారు ? ఈ బిజినెస్ ఎవరు చేస్తారో వారినే అడగాలి.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ పుట్టింది బిజినెస్‌కోసము. ఆ బిజినెస్ తమ అభిమానులకు, కొంతమంది వ్యక్తులను అప్పగించి గుంటూరుజిల్లాలో ఉన్న పొగాకు నిర్వహణం చేశారు. సెంట్రల్ గవర్నమెంట్‌కు రావలసిన డబ్బు స్వాహా చేయటానికి సెంట్రల్ గవర్నమెంట్‌లో కూర్చున్నవారి చుట్టాలకు ఇచ్చారు. ఇక్కడ పొగాకు అమ్మకం కాకుండా ఉన్నది.

(శ్రీ రామచంద్రరావు కళ్యాణి : —ఫారెస్ట్ బిజినెస్ మార్కెట్ దొరకనందు యీ వ్యవహారం నడపటంలేదు. దీంట్లో చాలా చిక్కులు ఉన్నవి. ఇక్కడ ఎవరూ పర్చేజ్ చేసేవారు లేరు. ఫారెస్ట్‌లో మాకు పది మార్కెట్ దొరికితే ఈజీగా వంపుకోవచ్చు.

(శ్రీ) సి. హెచ్. హనుమయ్య (గుంటూరు) :—దీనిలో కొంత మందికి కార్టర్ మీద పర్మిషన్ ఇచ్చారు. ఏమైనా మందులు కెమికల్స్ ఇంపోర్టు చేసుకొని టోకాకో ఆమ్ముమని అన్నారు. కాని అది ఫాల్సు. కొంత మంది స్వంతంగా ఎక్స్‌పోర్టు చేసిన వారిదగ్గర నుండి ఎక్సుపోర్టు చేసినటువంటి ఎమౌంట్ కొనుక్కొని వారికి పదో 20 పర్సెంట్ ఇచ్చి ఆ మందులు ఇంపోర్టు చేసుకొని గవర్నమెంట్‌ను మోసంచేస్తున్నారు; తప్ప మిగిలిన పొగాకు ఎక్స్‌పోర్టుకోసం ప్రయత్నం చేయటంలేదు. అది ఇండియా గవర్నమెంట్‌కు మన గవర్నమెంట్ తెలియజేసి వారిపైన తగు చర్యలు తీసుకొని గవర్నమెంట్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌వారే కొనే దానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందేమో—అది ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ) రామచంద్రరావు కళ్యాణి :—ఆలోచిస్తాను.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Enhancement of Pension

670/A

S. N. Q. No 1728-L. Q.–Sri B. Niranjana Rao (Malleswaram):–Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether the Government have decided to enhance pensioners in the State;

(b) whether the State Government is going to follow the same scales that are followed by Government of India:

(c) if so, what is the extra expendidure for the Government and howmany pensioners are going to be benefited by this ?

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy):—The Government orders enhancing the temporary increase on pension by Rs. 10/– will apply only to persons who retired from Government service and are drawing pensions upto Rs. 200/- p.m. from Government Funds, This will also apply to the families of deceased Government servants drawing family pension and Compassionate pension.

(b) This Government had not previously adopted the scales of Government of India regarding the rate of Temporary Increase. However the Temporary Increase now sanctioned is equal to the Government of India's recent enhancement.

(c) The extra expenditure on account of Temporary Increase is about Rs. 75 lakhs per annum and about 62,500 pensioners will be benefitted by the Temporary Increase sanctioned by the Government.

(శ్రీ) బి. నిరంజనరావు: —ఇప్పుడు ఈ పెన్షనర్సు అంతా ప్రభుత్వోద్యోగాలలో ఉండి సేవచేసినవారే. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఇస్తున్నటువంటి మెడికల్ ఫెసిలిటీను, ఎడ్యుకేషను పెసిలిటీను వారికికూడ ఎక్సుటెండుచేసే దా ప్రభుత్వం పూనుకుంటుందా ? పేకమిషన్ వేసి శాలరీస్‌ను ఇక్రీంజు చేస్తున్నాము. ఇక డేట్ అయిపోయిన తరువాత కొంత మందికి ఎక్కువ

పిన్షన్ రావడం, కొంతమందికి తక్కువరావడం ఈ డిస్పారిటిను ఉన్నాయి, ఈ డిస్పారిటిస్ అన్నిటినికూడ తగ్గించేదానికి ప్రభుత్వం ఇప్పుడు ఇంక్రీజుచేసిన దానితోపాటు అదికూడ ఆలోచన చేస్తారా ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి: —మెడికల్ ఫెసిలిటీస్కూడ యిప్పుడు కొంత ఇవ్వడానికి నిర్ణయంచేశాము. రిఎమ్బెర్స్ చేయకుండా హాస్పటల్స్లో ఉన్న మెడిసిన్స్ తీసుకోడానికి తక్కిన ఉద్యోగస్థులకు వివిధంగా వెసిలిటిను ఉన్నాయో వారికికూడ అవి వర్తిస్తాయి. డిస్పారిటీ అన్నది యిప్పుడు వీమి ఆలోచనలేదు. 70 వరకు రిటైర్ అయినవారికి వచ్చే పెన్షన్కు యిది యాడ్ చేస్తున్నాము. 70 తరువాత ఈనాడు ఇచ్చిన డి. ఎ. యాడ్ అవుతాయి. కాబట్టి వాళ్ళకు వీమిలేదు.

(శ్రీ) పి. సుబ్బయ్య: —వారిపిల్లలకు ఎడ్యుకేషన్ వెసిలిటిను ఇవ్వాలి అన్నారు. దానిని ఆలోచన చేయలేదు. ఈ రెండు వరకు ఇంక్రీజు 10 రూపాయలా, 20 రూపాయలా ? ఎంతో చెప్పలేదు ?

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి: —10 రూపాయలని చెప్పాను. హౌస్లో కూడ అనౌన్సు చేశాను.

(శ్రీ) పి. సుబ్బయ్య: —మెడికల్ వెసిలిటిను అన్నారు. What about education facilities.

Sri R. Vijaya Bhaskara Reddy :—Notice, Sir.

MECHANISED BOATS TO THE MYPADU FISHERMAN COOPERATIVE SOCIETY

670-B—

S.N.Q.No. 1729-W: Q. Sri K. Narayanaswamy (Secunderabad) and R. Mahananda :— Will the hon. Minister for Fisheries and Ports be pleased to state :

(a) is it a fact that seven mechanised boats were supplied by the Govt. on subsidy basis to Mypadu Fishermen Cooperative Society in Nellore District;

(b) are they in good condition and usage;

(c) is there any complaints from the members of the Society that the President of the Society misused and sold away the boats to other States;

(d) is there any proposal before the Government to supply some more boats to this society now;

(e) whether the Government supplied Nylone Yarn to this society; and

(f) if so, has it been distributed to the Members and whether any complaints were made thereon ?

The Minister for Fisheries and Forests (Sri S. R. A. S. Appala Naidu) :

(a) Yes .Sir.

(b) All the boats were in good condition except boat No. 92 which met with an accident in July, 1967. From that time onwards it is reported that the boats are under the repair and not produced for inspection till day.

(c) Yes. Sir.

(d) No, Sir.

(e) Nylone Yarn was supplied to the Society at the time of distribution of boats as was done for all the mechanised boats.

(f) The Nylon supplied at the time of distribution of the boats is not meant for distribution among the members. It is meant only for repairing nets to be operated from the mechanised boats.

ఎ. అవును.

బి. 1967 సంవత్సరంలో జులై నెలలో ప్రమాదానికి గురిఅయిన పడవ నం. 92 తప్ప మిగిలిన పడవలన్నీ మంచిస్థితిలో ఉన్నాయి. అయినప్పటికి అప్పటినుంచి ఆపడవలన్నీ మరమ్మతులోనే ఉన్నట్లుగా ఈనాటివరకు తనఖీ చేయడానికి పంపలేదని తెలియచేయబడింది.

సి. అవును.

డి. లేదు.

ఇ: పడవలను పంపిణీచేసే సందర్భంలోనే ఈసంఘానికి నైలాన్ దారం సరఫరా చేయబడింది. ఇదేపద్ధతి అన్ని యాంత్రికపడవల పంపిణి సమయంలోను జరుగుతుంది.

ఎఫ్. పడవలతోపాటు యిచ్చిన నైలాన్ దారం సంఘసభ్యులకు పంపిణి చేయుటకు ఉద్దేశింపబడలేదు. ఆది యాంత్రిక పడవలనుండి ఉపయోగించు వలలను తయారుచేయుటకు మాత్రమే ఉద్దేశించబడింది.

(శ్రీ ఆర్. మహానందః —ఏ జవాబు చెపుతూ 7 పంపించామన్నారు. కాని అసలు అక్కడ యదార్థంగా జరిగింది ఏమంటే రెండుపడవలు ఎ. జనార్దన్ అండ్ కంపెని, కడియప్ప కడిమిలన్ కేరళకు అమ్మాడు. మూడు జార్జి మైదన్ కంపెనీ అని కేరళ స్టేటుకు అమ్మేశారు. ఈ 5 పడవలు గవర్నమెంటుదగ్గర 50 వేలు, 60 వేలు సబ్సిడీ తీసుకొని ఇలా అమ్మినకే అ రిపోర్టు వచ్చినా ఇంతవరకు దానిమీద విచారణలేదు. 8-4-69, 24-7-69 మూడు పెటిషన్‌లు గవర్నమెంటుకు పంపించాము. డైరక్టర్ ఆఫ్ ఫిషరీస్‌కు కూడ పంపించాము. దానికి విచారణలేదు. ఈపడవలు ఇక్కడే ఉన్నాయి. అంటారు, ఈపడవలను ఎక్కడికి అమ్మారో, ఎందుకు అమ్మినారో విచారణ చేయిస్తారా ? సబ్సిడితో ఇచ్చినవి కాబట్టి గవర్నమెంటుయొక్క పర్మిషన్ లేకుండా అమ్మినదానికి అతనిమీద ఎంక్వయిరీకి ఏమైన ప్రొవిజన్ చేస్తారా ?

(శ్రీ ఎస్. ఆర్. ఎ ఎన్. అప్పలనాయుడు: —ఈ పడవలు గవర్నమెంటు అనుమతిలేకుండా అమ్మినట్లు భోగట్టా తెలిసినది. అందుకోసం ఆ ప్రెసిడెంటు గారిని సంజాయిషి ఇవ్వమని కోరడం జరిగింది. వెంటనే దానినిగురించి తగిన చర్య తీసుకోబడుతుందని నేను మనవిచేస్తున్నాను.

(శ్రీ టి. సి. రాజన్ :—ఈ పడవలు అమ్మినట్లు మీకు ఎప్పుడు భోగట్టా చేరినది మీరు ఎప్పుడు ఎంక్వయిరీ చేశారు? ఈ పడవలకు రిజిస్ట్రేషన్ అలాంటిది ఏదైనా యున్నదా? ఎక్కడంటే అక్కడ అమ్మేదానికి వీలు లేకుండా కట్టుబాట్లు చేసే ఆలోచన ఉన్నదా?

(శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు :—నెల్లూరు అసిస్టెంట్ డైరక్టర్‌ను 22-4-69 వ తేదీన యితనిని విచారణ చేయవలసిందని కోరడం జరిగింది. నాలుగు పడవలు కేరళ రాష్ట్రంలో చేపల వ్యాపారులకు ఈ అధ్యక్షునిచే అమ్మబడినట్లు భోగట్టా వచ్చినది. ప్రమాదంలో పోగా 6 పడవలలోను కోవూరు నందలి స్థానిక వ్యక్తికి ఒకటి, 5 పడవలు కేరళ వ్యాపారులకు అమ్మివేయబడ్డాయి. నెల్లూరు సహాయ మత్స్యశాఖాధికారి విచారణ చేయగా ఈ సంఘ అధ్యక్షుడు కృష్ణపట్టణం రేవు యిసకతో పూడిపోయినందున నౌకాయానమునకు అనుకూలంగా లేని కారణంచే ఈ పడవలను చేపలు పట్టుకోడానికి సరిహద్దులకు తీసుకొని వెళ్ళినట్లుగా చెప్పినాడు. ఒక వారం రోజులలోగా ఈ పడవలను తనిఖీ చేయుటకు సిద్ధపరచవలసిందిగా కోరుతూ ఈ సంఘాధ్యక్షునికి నోటీసు పంపవలసిందిగా మత్స్యశాఖాధికారి 2-8-69 న సహాయ మత్స్యశాఖాధికారిని కోరడం అయింది. ఆ విధంగా పడవలు తనిఖీ చేయడానికి పెట్టనివఱంలో చట్టరీత్యా తగు చర్య తీసుకొనబడునని హెచ్చరిక చేయబడింది. ఈ విషయంలో నెల్లూరు మత్స్యశాఖాధికారి నుంచి సమాచారం యింకను రావలసియున్నది.

(శ్రీ కె. మునుస్వామి :—దీని విషయంలో పోలీసు ఎంక్వయిరీ చేశారా? అతనిని కస్టడీలోకి తీసుకొన్నారా? ఎట్ లీస్టు ఆ ప్రెసిడెంట్ పదవి నుంచి రిమూవ్ చేశారా? నైలాన్ నూలు వలలకు ఉపయోగించడానికి ఫ్రీగా యివ్వడానికి మేము ఆనుమతి యివ్వలేదని అన్నారు. కాని కనీసం అక్కడ ఉన్నటువంటి సొసైటి మెంబర్స్‌కు అయినా వలలు తయారు చేసి యివ్వవచ్చు గదా? అది లేకుండా నడి బజారులో అమ్మడం ప్రత్యక్షంగా చూడబడింది. దానిమీద కూడ ఏమి యాక్షన్ తీసుకోలేదు.

(శ్రీ ఎన్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు :—నైలాన్ దారం ప్రభుత్వం సప్లయి చేయడం లేదు. ఎవెక్సు కో-ఆపరేటివ్ సొసైటీస్ అని మాత్రం సప్లయి చేస్తున్నారు. ఆ విషయమైన ప్రభుత్వానికి తెలియదు. పోలీసు ఎంక్వయిరీ అన్నారు. ఈ విషయం గురించి యింకా రిపోర్ట్ రాలేదు. సహాయ మత్స్యశాఖాధికారి నుంచి. వచ్చిన తరువాత దీనిమీద తగు చర్యతీసుకుంటానని మనవి చేస్తున్నాను.

(శ్రీ వాటిలాల గోపాలకృష్ణయ్య :—మంత్రిగారికి యివ్వడే తెలిసి ఉంటుందేమో. వెంటనే పోలీసుల చేత ప్రొసిక్యూషన్ చేయించండి. అంత నాటకం అడుతున్నట్లుగా అవుపడుతున్నది. ఇక్కడ కాగా లేక అక్కడికి తీసుకు

పోతున్నారంటే కేరళకు పోయే ప్రయాణం తీసుకుపోతూ మద్రాసులో ఉన్నాయి, కాగు చేయడానికి తీసుకుపోయినానని వంక చెపుతున్నట్లు ఉన్నాడు. వెంటనే పోలీసుకు హాండ్ ఓవర్ చేసి పరిష్కారం చేస్తారా?

(శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎన్. అప్పలనాయుడు :—దీనిమీద అవసరమైన చర్య తీసుకుంటాము.

(శ్రీ పి. సుబ్బయ్య :—అసలు గవర్నమెంట్ పర్మిషన్ లేనిది అమ్మకూడదని యున్నది. అమ్మినాడు అని వార్త వచ్చినది. గవర్నమెంటు ఏమి చర్య తీసుకొన్నది? అతనిని అరెస్టు చేసి వెంటనే ఆ ప్రాపర్టీ సీజ్ చేయాలి గదా? అటువంటి కార్యక్రమం ఏమి జరగకుండా హెచ్చరిక చేయడం ఏమిటి? అట్లా హెచ్చరికలు చేస్తే కోట్ల రూపాయలు దిగమ్రింగివేస్తే స్వాములు ఉన్నారు హెచ్చరికలు లెక్క పెట్టుకుంటున్నారా?

Mr. Speaker :— The Officer served notice and gave him time to produce all these things.

(శ్రీ పి. సుబ్బయ్య :—అయినప్పటికి కూడ పర్మిషన్ లేనిది అమ్మకూడదు.

Mr. Speaker :—He said 2—8—1969, He has served a notice on him. You probably did not hear his answer. They are taking action against him. The Minister is awaiting further report.

Sri P. Subhiah :—What kind of action, Sir? మాకు చెప్పాలి గదా?

(శ్రీ ఆర్. మహానంద :—విచారణకు ఏప్రిల్‌లో పంపించినాను అన్నారు. సంవత్సరం క్రిందట అమ్మినాడు. సంవత్సరం క్రిందట అమ్మితే 12 నెలలు అధికారులు నిద్రపోయారా? అర్జి పెట్టిన తరువాత యింకా విచారణ చేస్తాము. విచారణలో ఉన్నది అంటే ఎట్లా?

(శ్రీ పి. సుబ్బయ్య :—హెచ్చరిక అనేది యాక్షన్ అవుతుందా?

మిస్టర్ స్పీకర్ :—చెప్పారు గదా! He has served notice.

(శ్రీ పి. సుబ్బయ్య :—హెచ్చరిక చేస్తూ యిచ్చినారు. హెచ్చరిక ఏమి?

Mr. Speaker :— He said he served a notce on him colling upon him to produce all these things wthin a particular date, failing which he has stated that be will take action against him.

(శ్రీ పి. సుబ్బయ్య :—ఎప్పుడు యివి మిస్ అయినాయి? ఆ వివరాలు యివ్వలేదు.

(శ్రీ జి. లచ్చన్న (సోంచేట మంత్రిగారు చెప్పినట్లుగా—ఫైర్‌మాన్ వున్న దని మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. ముందు నష్టనివృతిలో పెట్టి తరువాత యాక్షను తీసుకోవడం ధర్మం. అట్లా తీసుకుంటారా?

(శ్రీ కె అప్పలనాయుడు :—ఇది మొన్ననే నా దృష్టికి వచ్చింది. దాని పైన తగిన చర్య తప్పకుండా తీసుకుంటాను.

మిస్టర్ స్పీకర్ :—ప్రశ్నలు, సమాధానాలు ముగిసినవి.

WRITTEN ANSWERS TO QUESTIONS

ADVISORY COMMITTEE FOR MUNICIPALITIES

661—

* 1697 Q.—Sri T.V.S. Chalapathi Rao (Vijayawada) :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is not a fact that the Government directed the Director of Municipal Administration to issue instructions to the Special Officers in charge of Municipalities in G O. Ms. No, 295, M.A., dated 20th March 1965t o constitute small advisory Committees to advise the Special Officers on the carving of Municipal Electoral wards with an experienced ex-Chairman and an experienced ex-Councillor as Members;

(b) if so in how many Municipalities such Advisory Committees were constituted as per the GO.

(c) will the hon. Mintster be pleased to place a statement on the Table of the House showing:

(i) the names of the Municipalities where such Committees were constituted; and

(ii) the names of the Municipalities where such Committees were not constituted; and

(d) what are the reasons for not constituting the Committees in certain Municipalities which are in charge of Special Officers ?

A:—

(a) Yes, Sir.

(b) In 33 Municipalities.

(c) (i) and (ii) A statement is placed on the Table of the House.

(d) As the ward division proposals upto the time the Government consults the Councils under Section 10 of the Andhra Pradesh Municipalities Act, 1965 has to be treated as confidential as per rule 8 (2) of Andhra Pradesh Municipalities (Classification of records as Confidential or Secret) Rules, 1965 which were issued subsequent to the G.O.Ms.No. 295, M.A., dated 20th March, 1965 no such Committees were constituted in certain Municipalities.

Statement placed on the Table of the House for Legislative Assembly Question No. 1967. [661]

(a) List of Municipalities where Advisory Committees were constituted.

1. Amalapuram
2. Anantapur
3. Adoni
4. Anakapalli
5. Bapatla
6. Bhimunipatnam
7. Bodhan
8. Chirala
9. Chittoor
10. Cuddapah
11. Eluru
12. Guntakal
13. Gudivada
14. Gudur
15. Hindupur
16. Kurnool
17. Kakinada
18. Mandapeta
19. Machilipatnam.
20. Nandyal
21. Nellore
22. Narsaraopet
23. Ongole
24. Palacole
25. Proddatur
26. Peddapuram
27. Rajahmundry
28. Salur
29. Samalkot
30. Srikakulam
31. Tadipatri
32. Tenali
33. Vijayanagaram

(b) List of Municipalities where Advisory Committees were not constituted:

1. Chilakalurpet
2. Dharmavaram
3. Kadiri
4. Kagaznagar
5. Markapur
6. Nidadavolu
7. Ponnur
8. Rayadurg
9. Yemmiganur
10. Bhainsa
11. Kovvur
12. Kavali
13. Nizamabad
14. Vijayawada

MASTER PLAN FOR VIJAYAWADA

662—

* 1287 Q.—Sri T. V. S. Chalapathi Rao :— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is not a fact that a Master Plan for the Municipal Town of Vijayawada is under preparation;

(b) if so;

(i) when it will be completed:

(ii) when it will be enforced,

(c) what is the amount of money required for its enforcement;

(d) how does the Government propose to meent that expenditure ?

A:—

(a) A Master plan for Vijayawada has been prepared by the Director of Town Planning on behalf of the Municipality which adopted it.

(b) The Draft Master Plan as adopted by the Municipality was submitted to the Government for preliminary approval as per rule 25 of T. P. Rules. This was formally approved by Government and returned to the Municipality for publication of the Draft Scheme under rule 27 of the T.P. Rules. This also has been done and the G.T.P. Scheme (Master Plan) has been submitted to the Government for final sanction through the prescribed channel. As soon as the finally published Master Plan (G. T. P. Scheme) is received by the Government sanction will be accorded. As soon as the Scheme is sanctioned the enforcement will commence.

(c) Approximately Rs. 48.00 crores.

(d) This will be considered at the time of according sanction to the Master Plan.

LEAKAGES IN CHITTOOR RESERVOIR

663—

*707 (1377) Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that the reservoir of Chittoor Municipality is leaking and water is going waste ;

(b) if so, whether it has been brought to the notice of the Chief Minister by the Chairman, Municipal Council, Chittoor, personally during the Chief Minister's visit to Chittoor; and

(c) if so, what is the action that the Government propose to take in this matter ?

A :—

(a) and (b) Yes, Sir.

(c) A new high level service reservoir of 2.5 lakhs gallons capacity was completed and commissioned in March 1969. At present water is being supplied to the town through the old reservoir as the available quantity of water is only 50,000 gallons per day. The new reservoir will be used after the water supply position is improved. For the defective construction of the reservoir, action has been taken against the then Executive Engineer.

SALES TAX ON GUR

664—

* 1666 Q.—Sri Dhanenkula Narasimham :— Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether payment of sales tax on gur by the ryots will be abolithed and coverted into purchase tax: and

(b) if so, when ?

A :—

(a) No, Sir.

(b) Does not arise,

COMMITTEE TO STUDY THE CONDITION OF HARIJANS

665—

* 1446 Q.— Sri Dhanenkula Narasimham :— Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Government propose to appoint any Committee to study the condition of the Harijans at present; and

(b) if so, when ?

A :—

(a) No Sir.

(b) Does not arise.

FOREST OFFENCES

666—

* 1485 Q,— Sri P. O. Satyanarayana Raju :— Will the hon. Minister for Forests be pleased to state :

(a) the number of forest offences booked in the Nallamala Forests of Kurnool district during the year 1968-69;

(b) the quantity of wood confiscated during the above period; and

(c) whether the offenders have been charged ?

A :—

(a) 3,810 cases, Sir.

(b) In all 285.156 Cubic matres of timber, 74 tonnes of fire wood, 21,177 of bamboos, 16 Palmyrah logs and 2 charcoal bags were confiscated.

(c) Yes. Sir.

TOURIST HOTEL AT TIRUPATHI

669—

5187 (2469) Q.— Sri D, Venkatesham :—Will the hon. Minister for Women Welfare be pleased to state :

(a) whether it is a fact that a licence has been granted for the construction of Tourist hotel at Tirupathi, if so, to whom and conditions therefore ;

(b) whether any subsidy was given; and

(c) whether the Government called for applications from the public by giving wide publicity in the newspapers, if not, the reasons therefor ?

A ;—

(a) No, Sir.

(b) & (c) Do not arise.

POLAI TANK AT KADAVERUGU VILLAGE

670—

*532 (2630) Q.—Sri B. Abraham (Cheriyal) :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that the construction of Polai tank (or Ramasagar) near Kadaverugu village, in Cheryala block, Jangaon taluk, Warangal district has not been taken up so far, inspite of the fact that estimates for the said scheme have already been prepared and sanctioned ;

(b) whether it is a fact that the scheme has been shelved on the ground that it would affect the Senigrama Project in Karimnagar adversely; and

(c) if so, whether the construction of this Polai tank will be excluded or has been excluded from the 1969-70 plan ?

A :—

(a) No estimate for the restoration of Polai Cheroo has been sanctioned so far.

(b) The scheme has been deferred for the present.

(c) Does not arise.

BUSINESS OF THE HOUSE

(శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఒక అతి ముఖ్యమైన విషయాన్ని మీ దృష్టికి తీసుకురావలసివున్నది. మన సభ, యీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలందరికి ప్రాతినిధ్యం వహించే సర్వహక్కులు గలిగినటువంటి సభ. ఈ సమయంలో, యిక్కడ, యీ తెలంగాణా విషయమై చాలా గందరగోళం ఆందోళన, మనసుకు బాధ గలిగించే విధంగాజరిగేటప్పుడు తమరు కొంత సహాయపూర్వకంగా, చర్చించడానికిగాను కొన్ని ఆదేశాలు యిచ్చారు. ఇక్కడ సుహృద్భావపూరిత వాతావరణంలో చర్చ జరగడానికి ఒక సభ్యత్వను తయారు

జేయమని ఆదేశం యిచ్చారు. దానిని తలదన్నినట్లుగా, కాలదన్నినట్లుగాకొంత మంది ఢిల్లీ వెళ్ళి, యీ పరిస్థితిని అక్కడ లేవదీసి, తదుపరి; యీ ముఖ్య మంత్రిని, యీ హౌస్ యిచ్చే ఆదేశానికి కాలదన్నినట్లుగా అక్కడకువెళ్ళి యీ సమస్యను లేవదీయడం యీ హౌస్ నిర్వహించే కార్యక్రమాలను అగౌరవపరచడమే అవుతుందని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంలో కొండాలక్ష్మణ్ గారు, వి. వి. గురుమూర్తి గారు యీ తగువు, యిక్కడ పడినంతవడి, బయటవడి యీ హౌస్‌లో పడి తమరు ఆ విషయాన్ని హౌస్‌లో చర్చించడానికి తగిన అవకాశం యిచ్చినప్పటికి, ఢిల్లీకివెళ్లి అక్కడ దీనిని లెవదీయడం ఏమీ బాగులేదు. ఈహౌస్‌ను అగౌరవపరచడమే అవుతుంది. అందువలన, చీఫ్ మినిస్టర్ గారు యీ పరిస్థితిలో అక్కడకు వెళ్ళడానికి వీలులేదు. ఇక్కడ ఏమి ఆదేశం తీసుకుంటారో ఆ ఆదేశానుసారమే వారు చేయవలసి వుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఈ శాసనసభపై మీకు వున్న గౌరవం ఇంకా లేదని మీరు అనుకుంటున్నారన్నమాట.

(శ్రీ) సి. వి. కె. రావు :—ప్రజలు కూడ అనుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—వారి విధి ఏమిటో, వారి బాధ్యత లేమిటో బహుశా మీకంటే వారికే బాగా తెలుసునని అనుకుంటాను.

(శ్రీ) సి. వి. కె. రావు :—మీరట్లా వారికి సర్టిఫికేట్స్ యిచ్చేస్తే మేము చిక్కుల్లో పడిపోతాం.

మిస్టర్ స్పీకర్ :—వారికి యివ్వవచ్చునేమోగాని, మీకు యివ్వవలయునంటే కొంచెం సంకోచించవలసివుంటుంది.

POINTS OF INFORMATION

re: FACILITIES TO THE STUDENTS OF THE PHYSICAL TRAINING COLLEGE.

(శ్రీ) డి. వెంకటేశం :—అధ్యక్షా, ఇక్కడ ఉస్మానియా యూనివర్సిటీకి ఒక సర్క్యులర్ పంపించారు. The Principal, College of Physical Education Training, sent a circular asking the students to come and join classes by 8th without fail. క్లాసులకు పోవడానికి వీలులేక, మెస్ సౌకర్యం లేకుండా, హాస్టల్ సౌకర్యం లేకుండా, కొంతమంది దుండగులు వచ్చి వారిని బాధిస్తుంటే నా నా అవస్థలూ పడుతూ 200 మంది పిల్లలు ఎనిమిదవ తేది నుండి నా నా అవస్థలూ పడుతున్నారు.....

Mr. Speaker :- Please give notice. I do not know what has happened. If you give notice, I will consider as to what should be done.

re : Rural Electrification in Telangana.

(శ్రీ) సి. జంగారెడ్డి :—అధ్యక్షా, తెలంగాణా రీజినల్ కమిటీ ఫండ్సులో నుండి, ఎలక్ట్రిసిటీ కార్యక్రమాలకు సంబంధించి, వి లిస్టులో వున్న వాటిని, తెలంగాణాకు సంబంధించినంతవరకు నెలెక్టుచేసి, పంపించమని గవర్నమెంటు

జిల్లా పరిషత్తులను కోరినట్లుగా మాకు సెక్రటేరియట్ స్థాయిలో తెలిసినది. డిప్యూటీ షిఫ్ మినిస్టర్ గారు యిక్కడనే వున్నారు. ఆ లిస్టు ఎప్పుడు ఫైనలైజ్ అవుతుంది? ఎప్పుడు యీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు? ఆ వివరాలను తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

(శ్రీ జె. వి. నరసింగరావు :—అది మాకు సంబంధం లేదనుకుంటాను. అది రిజినల్ కమిటీ ముందుకు వంపించిన తరువాత, ఏస్కిమ్ముకు ఫీజుబులిటీ వున్నదో చూడాలి. కామన్ లిస్టులో వున్నవి మాత్రమే యిప్పుడు ఎగ్జిక్యూషన్ లోకి తీసుకోమన్నారు.

(శ్రీ సి. జంగారెడ్డి :—ప్లానింగు మినిస్టర్ వారే. వారే తెలంగాణా డెవలప్‌మెంటు అంతా చూస్తున్నారు. జిల్లా పరిషత్తులను రికమెండు చేయమన్నారు; వారు రికమెండు చేశారు. ఫీజుబులిటీ వున్నదా లేదా అనే విషయం ఎలక్ట్రిసిటీ బోర్డు వారు మీకు వ్రాశారు. కాబట్టి, మళ్లీ టి. ఆర్. సికి పోవాలనడం సైము డిలేచేసి, బడ్జెట్ లాప్స్ చేయడంతప్ప మరేమీ కాదు. దయచేసి, యీ శాసనసభ సమావేశం పూర్తి అయ్యేలోగా ఆర్డర్సు యిచ్చే ఏర్పాటు చేస్తారా? మాకు రోజూ టెలిగ్రామ్స్, ట్రంకాల్స్ వస్తున్నాయి. లేపు మేము అక్కడకు వెళ్లిన తరువాత ఏమి చెప్పుకోవాలి?

(శ్రీ జె. వి. నరసింగరావు :—ఎ లిస్టులోని విలేజెస్ అన్నీ తీసుకోమని చెప్పాము. తరువాత, కామన్ లిస్టులో ఎన్ని విలేజెస్ వున్నాయో అవి కూడా ఆరంభించవచ్చు. పని మాత్రం కుంటుపడదు. మిగతావి, సాధ్యమైనంత త్వరగా ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి పంపిస్తాము.

(శ్రీ సి. జంగారెడ్డి :—జిల్లా పరిషత్తులను రికమెండ్ చేయమన్నారు. వారు చేశారు. ఇంకా డిలే ఎందుకు?

re : GIVING EXEMPTION FROM THE RULES TO SRI N. SANJEEVA REDDY, AND SOME OTHER INFLUENCIAL PEOPLE IN REGARD TO THE CONSTRUCTION OF HOUSES IN THE CITY

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय। १८ तारिख के दकन क्रानिकल में एक समाचार छपा है

re : Facilities to the students of the physical Training College.

Strong resentment was expressed by several members of the Hyderabad Municipal Corperation over action of the State Government, in giving exemption from the rules to Mr. N. Sanjiva Reddy and some other influential people in regard to construction of houses; in the city.

इस के साथ अध्यक्ष महोदय

The Town Planner said that a building was constructed at Kavadiguda without permission. When the Corporation started demolishing it, the Government stayed it, he said. He said that in regard to the construction of house by Mr. Sanjiva Reddy, the Government had given permission.

इस के अलावा और भी कई बड़े बड़े लोगों को एक्जम्पनस दिया गया है। इस के बारे में मंत्री महोदय से दरकास्त करूंगा कि किन किन लोगों को दिया गया है किन परिस्थितियों में दिया गया है उस की तफसील बताए।

Mr. Speaker :—Please put a short-notice question. I will ask him to collect full information and inform the House.

श्री बदरि विशाल पित्ती :—अच्छी बात है, धन्यवाद।

(శ్రీ) బి. లచ్చన్న :—అధ్యక్షా, ఇవాళ సాయంకాలం మన కాబినెట్ మీటింగు జరుగుతుందని తెలుస్తున్నది. నిన్న శాసనసభలో సభ్యులు ఎంతో మంది చాలా ఆవేదనతో, అదుర్దాతో జనరల్ అమ్నెస్టి గురించి అభిప్రాయాలు ప్రకటించిన సంగతి మీకు తెలిసిన విషయమే. దానినిగురించి కాబినెట్ సమావేశంలో చర్చించనున్నారా ? చర్చించవలచుకుంటే, ఏ పద్ధతిలో చర్చించ మన్నారు? ఆ విషయాన్ని సభానాయకులు చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—రూల్ 74 క్రింద కొంతమంది నోటీసు యిచ్చారుగదా

(శ్రీ) బి. లచ్చన్న :—తమరు సోమవారం నాటికి అని నిర్ణయించారు. ఇవాళ కాబినెట్ సమావేశం జరుగుతున్నది. ఇవాళనే, ముందుగా చార్ట్ నిర్ణయం తీసుకుంటే మళ్లీ మార్చరేమోననే అభిప్రాయంతో నేను చెబుతున్నాను.

re : Facilities to the Students of the Physical Training College.

(శ్రీ) సి హెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, ఇందాక వెంకటేశంగారు చెప్పిన విషయంపైనే నేనుకూడా రెండుమాటలు చెప్పాలి. మన ఆంధ్రప్రదేశ్ కంతటికీ సంబంధించి— ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఇన్‌స్టిట్యూషన్ ఒకటి ఉన్నది. అక్కడ 280 మంది స్టూడెంట్సు వున్నారు. అంతా ఆంధ్ర ఏరియా

నుంచి వచ్చినవారే. ఇంతలో, వెంకటేశంగారు చెప్పినట్లుగా, ఎనిమిదవ తేదీన స్టూడెంట్సు అందరినీ రమ్మనమని నోటీసు యిచ్చారు. ఇందులో మేల్ స్టూడెంట్సు వున్నారు; గరల్ స్టూడెంట్సు వున్నారు. హాస్టల్ మెస్‌కు తాళం వేసుకుని వార్డెన్ వెళ్లిపోయాడు. అక్కడ మెస్ కూడా లేదు. ఇంత వరకూ క్లాసెస్ కండక్ట్ కాపడం లేదు. ఎగ్జామినేషన్స్ ఎక్కడ ఎప్పుడు పెడతారో ఆ సంగతికూడా నిర్ణయం కాకుండా వుంది. ఆడపిల్లలు ఎన్నో యిబ్బందులకు గురికావడం జరిగింది. ఆ సంగతి అట్లా వుంచండి. ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువస్తే వార్డెన్ తాళం వేసుకొనిపోయినాడు నేను ఏమి చేయను అంటాడు.

I will ask the Minister concerned to make a statement tomorrow itself. You are bringing these things to the notice of the Minister now itself.

Sri P. V. Narasimha Rao :—There is no need for a notice, Sir. This has been brought to my notice yesterday. I have already taken action, I have asked the Director of Public Instruction to see that the lock of the hostel is broken open, if necessary and accommodation given to the students. I am going to find out.

Sri D. Venkatesham :—Regarding mess, I am speaking.

(శ్రీ పి. వి. నరసింహారావు —అందులో ఒకటి జరిగింది. రెండవది యీ వేళ జరుగుతుంది.

(శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :—క్లాసెస్ కండక్ట్ చేయడంలేదు స్టూడెంట్సు ఇక్కడ వుంటున్నారు, చేతినుండి డబ్బు ఖర్చు పెట్టుకొనడం జరుగుతోంది.

Sri P. V. Narasimha Rao :—About holding classes, as you know, the position is a little fluid. But so far as accommodating students and giving them mess etc., are concerned, we are taking action. Classes also, we hope, will start very soon.

Sri G. Sivayya ;—Students have come. Hostel accommodation is there. Mess was closed a long time back and the warden who is incharge of the mess has abandoned his post and is not to be seen anywhere in the area. Now about a number of students have come and staying in the hostel, because of a notice served by the Principal requiring them to attend classess from 8th. If the hostel is opened and food is served, they will stay on; otherwise, they have to go away. The Minister has to take action immediately in regard to opening of the mess and see that food is served to the students immediately. Otherwise, students will have to go away and the Government will not be helpful to them in any way.

(శ్రీ పి. వి. నరసింహారావు :—నిన్ననే చెప్పాను. We are taking action. Today something will be done.

re: RELEASE OF CONVICTS IN THE GANDHI CENTENARY YEAR

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, మేము ఏమ్మెన్టీ గురించి కాల్ అటెన్షన్ నోటీసు యిచ్చాము. దీని మీద సమాధానం ముందుగా చెబితే బాగుంటుంది కాని కాబినెట్ డెసిషను చేసిన తరువాత చెబితే ఫలితం ఏమి ఉంటుంది? ముఖ్య మంత్రిగారు ఏమ్మెన్టీ ఎక్కువగా వచ్చేటట్లుగా సమాధానం చెప్పలేదు. దానికి జవాబు లేకుండానే వున్నది.

Sri K. Brahmananda Reddy :—We are trying to discuss it today in the Cabinet. If there are any specific things which the hon. members of the House would like to suggest, certainly they would be taken into consideration.

Mr. Speaker :—If you want hon. members of the House to suggest, I must allow them time. That means, if you want me to allow members to express views in the matter, at least half-an-hour discussion I must allow.

Sri K. Brahmananda Reddy :— You may kindly allow, Sir. Today from 1-00 to 1-30 p. m. that can be discussed.

Mr. Speaker :—Regular business in the agenda must go on till 1-30. We can sit from 1-30 to 2-00 p. m. so that Members can express their views.

re:—ALLEGED HIGHHANDEDNESS OF THE POLICE TOWARDS STUDENTS.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):-అధ్యక్షా, నిన్నగరల్ స్టూడెంట్సు పైన బాయ్ స్టూడెంట్సు పైన.....

Mr. Speaker:—Are you in a position to make a statement?

Sri J. Vengal Rao:—The charge is baseless.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— మంత్రిగారు కనుక్కొని చెబుతాను అన్నారు. ఇప్పుడు చెబుతారేమోనని అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—అది బేస్‌లేస్ ఇన్‌ఫర్‌మేషన్. అక్కడ ఏమీ జరగలేదు.

Smt. J. EshwariBai;—I am very sorry, Sir. అక్కడ పోలీసువాళ్ళు కొట్టారు అని మేము యింత గట్టిగా చెబితే బాధ్యతగల హోంమంత్రిగారు అది బేస్‌లెస్ అంటే యిక ఏమి చెప్పాలి? ఇంక ఎక్కడ న్యాయం ఉంది? ఇది అబద్ధంకాదు. అక్కడ జరిగినదే ఇక్కడకు తేవడం జరిగింది. డెప్యూటీ చీఫ్ మినిష్టరుగారి ఇంటికిపోతే కొట్టారు అని.....

శ్రీ జె. వి. నరసింగరావు:—మా యింటిముందర ఏమీ ధార్నా జరగలేదు. మా లోకాలిటీలో కూడా ఏమీ జరగలేదు. నిన్న వాళ్ళు క్ష్మన్ను లేవని 9-00 గంటలవరకు యింటిదగ్గరవేఉన్నాను. ఇది వారు కల్పించి చెబుతున్నారు. కాని అక్కడకు ఎవ్వరూ రాలేదు.

శ్రీమతి జె ఈశ్వరీబాయి:—ఈ విషయం చెప్పేది నేను ఒక్కణ్ణేకాను కదా, బాధ్యతగల మెంబర్సు ఇంతమంది యిట్లా వెళ్ళారు, వెడితే అక్కడ దెబ్బలుకొట్టి వెళ్ళగొట్టారు అని చెబుతుంటే మంత్రిగారు ఏమీ లేదంటే ఇక ప్రాణాలు పోతూపుంటేకూడా ఏమీ లేదంటారు.

మిస్టర్ స్పీకర్ :-ఇప్పుడు నాకు ఒక చిక్కు సమస్య వచ్చింది. మీ మాట నమ్మాలో, వారి మాట నమ్మాలో.....

శ్రీ జి. లచ్చన్న :-ఇప్పుడు హోంమంత్రి గారు బేస్‌లెస్ అన్నారు, డెప్యూటీ చీఫ్ మినిష్టరు గారు కల్పించి చెబుతున్నారు అన్నారు. ఈ సమాధానాలలో ఒక ఎలిగేషను గౌరవ సభ్యులమీద పడింది.

శ్రీ జె వెంగళరావు:-దానికి ఆధారం లేదని చెప్పాను, అబద్ధం ఆడుతున్నారు అనలేదు.

శ్రీ జి. లచ్చన్న:-ఒక సీరియస్ ఎలిగేషను యీ ఉభయమంత్రులు తమ సమాధానాలలో వేస్తున్నారు. ఇది తమరు నివారించాలి.

మిస్టర్ స్పీకర్ :-ఒకదానిని గురించి మీరు ఆక్షేపణ చేస్తున్నారు కాని ఈశ్వరీబాయి గారు దానిని గురించి ఏమీ చెప్పడం లేదు. It s allright. If any such incident has been brought to your notice Please give notice. I will ask the minister to enquire once again.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఎమర్జన్సీ అన్నప్పుడు, ప్రతిదానికీ నోటీసు అంటే ఎట్లా ? చూచిన పంగతి చెబితేకూడా అబద్ధం అంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—మీ దృష్టికి వచ్చిన విషయాలు ప్రాతమూలకంగా యిచ్చారంటే I will ask him once again to enquire into the matter and inform the House. Nothing is lost.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—ఒకసారి ఇది కరక్టే అయితే యీ మంత్రి గారు ఏమి చెబుతారు దానికి ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):—నిన్న యీ ఇన్సిడెంటు అసెంబ్లీ మెంబర్సు చూచినతరువాత శివయ్యగారు, ఇంకా కొంతమంది సభ్యులూ కలిసి అటువైపు వెళ్ళడం—బేసిక్ ట్రెయినింగు స్కూలుకు క్లాసులు పెడతామని రప్పించిన స్టూడెంట్సును కలవడం జరిగింది. శివయ్యగారు నిన్న సాయంత్రం నాతో కలిసినప్పుడు అది చెప్పారు. అది కరెక్టు. విద్యార్థులు మెమొరాండం సబ్మిట్ చేసుకుందామని పోయారు, లాటీ ఛార్జీ జరిగింది, దెబ్బలు కొట్టారు, శివయ్యగారు కూడా ఇది ఒప్పుకున్నారు.

మిస్టర్ స్పీకర్ :—శివయ్యగారు మంచి సమయంలో ఇక్కడ లేకుండా పోయారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నిన్న ఎల్లారెడ్డి విషయంలో నేను ఒక నోటీసు ఇచ్చాను.

Mr. Speaker:—I will certainly ask him to enquire into the matter again and if there is any truth in it, I will ask him to take action against the persons responsible.

Mr. Speaker:—Now, let us take up call-attention motions. Call-attention No. 3 will be taken up on 22nd. Mr. Ramanadham has left the place on account of some unforeseen circumstances. I will take up this motion on 22nd.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re:—Exclusion of 800 aces of land from Irrigation through localisation under Rajupalem major and Marturu minor canals.

(శ్రీ) కె. బుచ్చయ్య :—అధ్యక్షా, గుంటూరు జిల్లా నర్సారావు పేట తాలూకాలో రాజుపాలెం మేజర్ మరియు మారుటూరు మైనర్ కెనాల్స్ క్రింద సుమారు 800 ఎకరాల భూమిని కలెక్టరు లోకల్ ఎైజేషను ఆయకట్టులో చేర్చి గెజిట్ నోటిఫికేషను చేసినప్పటికీ అక్కడ ఇంజనీరులు కొంతమంది దీనిని ఎక్స్‌క్లూడ్ చేశారు. తరువాత, లాండు మార్గేజి బ్యాంకువారు యీ ఆయకట్టుకు లోను యిచ్చినందువల్ల రైతులు కష్టపడి భూమి చదును చేసుకున్నారు. ఈ భూమిని వెంటనే తిరిగి ఆయకట్టులో చేర్చించవలసినది గానూ, వెంటనే కాలవలు త్రవ్వించి,—ఆయకట్టులో చేర్చవలసిందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

Sri S. Sidda Reddy :—The Government of India, Ministry of Irrigation and power emphasized in July 1962, that in the interest of maintaining the export trade, it was essential to ensure that irrigation was not provided to the areas where tobacco was being grown as an un-irrigated crop. The tobaceo Export Promotion Council also suggested that areas producing low quality bobacco might be included within the ayacut, leaving out those lands which produc d good quality tobacco. The above rec mmendations were considered by the Development Committee of Nagarjunasagar Project and the Nagarjunasagar Control Board. Based on the recommendations of the Nagarjunasagar Control Board, orders were issued in G. O. Ms. No. 8, Public Works Department, Projects Wing, dated 6-1-1964 eliminating an extent of 3,76,752 acres in Blocks 10, 11 and 22 under Nagarjunasaga Right Canal from the scope of Irrigation. As per these orders, Marturu and Rajupalem villages in Block 11 were excluded from the scope of iraigation under Nagarjunasagar Right Canal. However, as the lands under Rajupalem Major had been localised prior to the issue of the above G. O., the Government would consider the question of inclusion of the lands of Rajupalem and Martur villages in Block 11 under the ayacut of the Nagarjunasagar Right Canal in view of the special circumstances.

Re: Forcible eviction of Harijan in Punakala, Vanaparti taluq.

(శ్రీ కె. లక్ష్మినరసింహారెడ్డి (జడచర్ల) :—వనపర్తి తాలూకాలో పొన్నకలు గ్రామంలో 1964 మార్చి 18వ తేదీన ఎస్. నెం. 656 క్రింద 2 ఎకరాల 32 కుంటలు భూమిని హరిజనుల ఇండ్ల స్థలాలకొరకు తీసుకోబడింది. ఆ విషయం గెజెట్‌లో కూడా ప్రకటించారు. 26-10-64 తేదీన ఆ భూమిని 89 ప్లాట్లు చేసి హరిజనులకు స్వాధీనం చేసి ఉన్నారు. తరువాత ఏ కారణం వల్లనో తెలియదు కాని 5-1-67 తేదీన మరల ఆ భూమిని నిత్ డ్రా చేసుకోడం జరిగింది. ఈ మధ్య కాలం సుమారు మూడు సంవత్సరాలైనది. ఈ మూడు సంవత్సరాలలో 89 మంది ఆ ప్లాట్లలో ఇండ్లు కట్టుకోడం జరిగింది. ఇండ్లు కట్టుకున్న తరువాత 1968 లో అనుకుంటాను-ఏడెనిమిది నెలల క్రితం-ఈ విషయం మా దృష్టికి వచ్చింది. అప్పుడు నేను, కుముదిని దేవి గారు కలిసి ముఖ్యమంత్రిగారి వద్దకు వెళ్లి వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. తరువాత దానిపై ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇప్పుడు నాకు తెలిసింది ఏమిటంటే—అక్కడ ఆ భూమి యజమాని కొందరిని తీసుకువెళ్ళి ఇండ్లు కూలకొట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాడట. నేను స్వంతంగా ఆ గ్రామానికి వెళ్లి చూచాను. 89 ఇండ్లలో కొన్ని గుడిసెలు, కొన్ని ఇండ్లు. అన్ని ఒక ఎకరూపాయల విలువచేస్తాయి. ఒక వైపు హరిజనులకు ఇండ్లు కట్టిస్తామని చెబుతున్నారు. ఇక్కడ స్వంతంగా కట్టుకున్న ఇండ్లను పడకొట్టించడానికి ప్రయత్నం జరుగుతుంది. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తుమీటింగులో కలెక్టరుగారి దృష్టికి తేవడం జరిగింది. ఆయన చర్య తీసుకుంటాను అన్నాడు. తరువాత కలెక్టరేటులో తెలుసుకోడం జరిగింది. అక్కడ దీనికి సంబంధించిన ఫైలును కొన్ని రోజులైన తరువాత కాల్చివేస్తారట. అందువల్ల ఆ ఫైలు అక్కడ లేదు. జిల్లా పరిషత్తు ఆఫీసులోను సోషలు వెల్ఫేరు ఆఫీసులోను కూడా చూచాము. అక్కడ ఈ ఫైలు ఉన్నది. తగిన చర్య తీసుకొనక పోతే గాంధీ శతజయంతి ఉత్సవం నాడు అక్టోబరు 2 నాటికే ఆ ఇండ్లు కూలగొట్టే పరిస్థితి ఉంది. తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ ఎమ్. మాణిక్‌రావు :—1964 లో హరిజనులకోసం అక్వయిర్ అన తరువాత 89 ఇండ్లు కట్టారు. కొన్ని రోజులైన తరువాత ఏ కారణం వల్లనో ప్రభుత్వం దానిని వెకేట్ చేసారు. భూస్వామి ఇండ్లు తీసివేసి మంచి ధర వస్తుంది కాబట్టి అమ్ముకోవాలని చూస్తున్నాడు. ముందు అక్వయిర్ చేసి తరువాత ఎందుకు వెకేట్ చేస్తారు? చాలా కష్టపడి కట్టుకున్నారు. దీనిని ఆపి మంచి కాలనీగా చేయాలని కోరుతున్నాను.

Minister for Social Welfare (Sri D. Perumal) :—Sir, an area of 2 acres 32 guntas was proposed for acquisition from the land in S.No. 654 in Ponnakal village of Wanaparthy Taluk of Mahboobnagar District for providing house-sites to Harijans. Draft Notification

under Section and Draft Declaration under Section 6 of the Land Acquisition Act were approved by the Government and published in Andhra Pradesh Gazette on 13—2—66 and 9—4—64 respectively.

After Acquisition Proceedings were started and even before possession of land was taken, the Harijans entered upon a portion of land and constructed houses on about 1 acre 20 guntas. It was subsequently reported by the Land Acquisition Officer, Gadwal that one Mr. Ayyapa Reddy, the owner of land in S. No 656 of Ponnakal Village which was proposed for acquisition filed an objection petition stating that he was a poor cultivator and that he should get a small extent of land as his holding on division of property among his family members and that notice under Section 4 bf the Land Acquisition Act was not published in a conspicuous place of the locality as contemplated under the provisions of the Land Acquisition Act and that such proceedings were null and void.

In that connection, the Collector, Mahboobnagar consulted the Board of Revenue for advice. The Board of Revenue after consulting the Assistant Government Pleader intimated the Collector that since possession of the land was not taken, the Government could denotify the land under Land Acquisition Act in this case. Thereupon, the Revenue Divisional Officer. Gadwal, after conducting joint inspection of the land along with the District Social Welfare Officer, Mahboobnagar, and the President, Panchayat Samithi, Wanaparthy, suggested that only 1 acre 20 guntas out of the extent of 2 acres 32 guntas in S. No. 656 might be acquired since there were huts existing on the spot and suggested that the land in another S. No. 656 could be acquired as it was suitable for houses. Thereupon, Government in consultation with the Board of Revenue and Government Pleader, High Court, decided on the withdrawal of notification to cover the entire extent of land in S. No. 656. Accordingly, in G. O. No. 1796 Adm. dated 14—12—66, the Government approved Draft Withdrawl Notification under Section 48 of the Land Acquisition Act. The Collector Mahboobnagar, was also instructed to send up land acquisition proposals in respect of land in S. No 656 measuring 1 acre 20 guntas in S. No 657 measuring 2 acres 20 guntas of Ponakkal village for providing alternative sites to Harijans. Subsequently, the Harijans in their petition dated 17-9-66 represented that in the meanwhile the owner of S. No 656 filed a suit in the Munsiff Court, Wanaparthy for recovery of possession which the Court had decreed. Thereupon the Harijans filed an appeal in the District Court, Mahboobnagar, and this was dismissed. The Collector had also reported that the Harijans filed a second appeal in the High Court. However, with a view to expedite matters, the Collector submitted D. N. and D. D. proposals in respect of S. No. 656 covering an extent of 1 acre 20 guntas. The Collector's proposals are under active consideration of Government.

(Smt. Ramakumari Devi in the Chair)

(శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి :—అధ్యక్షా, మొట్టమొదలు ఎందుకు అక్యుపై చేయబడినది ? తరువాత ఎందుకు విత్‌డ్రా చేయబడినది ? విత్‌డ్రా చేసుకున్నది

వాస్తవం అయితే అక్వయిరు చేసుకున్న తేదీకి వారికి ప్లాట్లు చేసి హ్యాండ్ ఓవరు చేసివాగు. దాని తరువాత దాదాపు 8 సంవత్సరాలు తరువాత ఎందుకు విత్‌డ్రా చేసుకోవలసి వచ్చింది? కోర్టుకు లాండ్ ఓవరు పోయినట్లు శలవిచ్చినారు. దీనికి బాధ్యులు ఎవరు?

మిస్టర్ చైర్మన్ :—గవర్నమెంటు కన్నిడరేషనులో ఉందని చెప్పారు కదా.

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి :— ఇంతకుముందునుంచి ఉన్నవారిని వెళ్లగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ డి. పెరుమాళ్ళు :—లాండు అక్విజిషన్ చర్యలు అవకముందు హరిజనులు యిండ్లు కట్టుకోవడం జరిగింది. ఎవిక్షను చేయాలని హైకోర్టువారు ఆర్డరు యిచ్చిన వెంటనే హరిజనులు రిట్ పిటిషన్ వేశారు. దానిని కొట్టేశారు. అక్కడ భూములను అక్వయిరు చేయడానికి పట్టాలు యిప్పించడానికి డి.డి.డి.ఎం. ప్రొపోజల్సు పంపినారు. This is under active consideration of Government.

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి :—అక్వయిరు చేయకముందు యిండ్లు కట్టినారు అని చెప్పారు. 1964 లో వారు యిండ్లు కట్టారు. 5-1-1967 లో విత్‌డ్రా చేసుకున్నారు. ఎందుకు అక్వయిరు చేస్తూ మూడు సంవత్సరాలకు విత్‌డ్రా చేసుకున్నారు. అక్వయిరు చేయకుండా యిండ్లు కట్టారని ఎందుకు శలవిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ డి. పెరుమాళ్ళు :—చెప్పారు కదా. కట్టిన యిండ్లునుండి ఎవిక్షను చేయకుండా డి డి.డి.ఎం. ప్రొపోజల్సు పంపడం జరిగింది. పట్టాలు యివ్వడానికి తప్పక ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

శ్రీ లక్ష్మీనరసింహారెడ్డి :— అధ్యక్షా, అక్వయిరు చేసిన తరువాత హరిజనులు యిండ్లు కట్టుకున్నారన్నారు. అక్వయిరు చేసినపుడు విత్‌డ్రా చేసుకోవడం ఎందుకు జరిగింది? ఎక్కడయితే ఒక ఎకరం 20 సెంట్లులో యిండ్లు కట్టినారో అక్కడ అక్వయిరు చేయడానికి మళ్లా గవర్నమెంటు ప్రయత్నం చేస్తున్నారని శలవిచ్చారు. అది చాలా బాగుంది. అక్వయిరు చేయకముందు యిండ్లు కట్టినారా?

శ్రీ డి. పెరుమాళ్ళు :— లాండ్ అక్విజిషన్ ప్రొపోజల్సు పూర్తి కాలేదు. పూర్తి కాకముందు యిండ్లు కట్టడం జరిగింది.

శ్రీ ఎం. మాణిక్‌రావు (కొండూరు) :—మంత్రిగారు ఏమి చెప్పారంటే అక్వయిర్ చేయకముందు యిండ్లు కట్టారన్నారు. 89 ప్లాట్సు అయిన తర్వాత కలెక్టరు సెక్షను అప్లయి చేసిన తరువాత యిండ్లు కట్టినారు. ఇప్పుడున్న

ప్రొసీజరు మంత్రిగారికి అర్థం అవుతుందో లేదో కాని వాళ్ళకు మాత్రం అర్థం కాలేదు. గాంధీగారి పేరు చెబుతూ హరిజనులను యిండ్లనుంచి వెళ్లగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడున్న ప్రొసీజరులో ఎంతకాలంలో వారికి ఆ స్థలం వస్తుందో తెలియదు. What are you going to do at least in the Gandhi Centenary Year you tell us. We want benefit for Harijans who are suffering there. I am much interested about it. They have constructed about 30 houses. వారు యిండ్లలో ఉండే పరిస్థితిలో లేరు. The case is in the High Court. You have got lakhs of rupees for Harijans. Why not do something about it ?

(శ్రీ) డి. పెరుమాళ్ళు :—ఇదివరకు చెప్పాను. లాండ్ అక్విజిషన్ చేయడానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. అయినప్పటికి వీరు ఆక్రమణ చేసుకున్నారు కాబట్టి యిండ్లు పగలగొట్టకుండా తీసివేయకుండా స్పెషల్ యాక్షన్ తీసుకుంటాను.

మిస్టర్ చైర్మన్ :—సింపతెటిక్ కన్సిడరేషన్ యివ్వండి.

Sri M. Manik Rao:—This case started on 13-3-1954. Now, we are in 1969. It has taken 5 years.

మిస్టర్ చైర్మన్ :—10 సంవత్సరాలు పట్టిన కేసులు కూడా ఉన్నాయి.

(శ్రీ) లక్ష్మీనరసింహారెడ్డి :—గెజిటులో వచ్చింది.

మిస్టర్ చైర్మన్ :—డి.డి.ఎం. పబ్లికేషన్సు వచ్చినవి. అబ్జెక్షన్సు పెట్టుకోవాలి. వ్యవహారం జరగాలి.

(శ్రీ) లక్ష్మీనరసింహారెడ్డి :— 28-10-1964 నాడు ప్లాట్సువేసి సోషల్ వెల్ఫేరు ఆఫీసరు యివ్వడం జరిగింది.

మిస్టర్ చైర్మన్ :—స్వాధీనం చేసుకున్న విషయం మంత్రిగారు ఒప్పుకోలేదు. అక్విజిషన్ ప్రొసీడింగ్సు జరుగుతున్నాయని మంత్రిగారు చెప్పారు కదా.

(శ్రీ) పి. నరసింగరావు :—కాగితాలను మాయం చేసినారు.

(శ్రీ) ఎం. మాణిక్‌రావు :—కలెక్టరు ఆఫీసులో కాగితాలు లేవు.

(శ్రీ) పి. నరసింగరావు :—సరియైన సమాధానం లేదు.

(శ్రీ) లక్ష్మీనరసింహారెడ్డి :— మూడు రోజుల క్రితం యిండ్లు కూల గొట్టినారు.

(శ్రీ) కె. గోవిందరావు :—ఆ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

Mr. Chairman:—I have given ample time.

(శ్రీ)మతి సుమిత్రాదేవి (మేడ్‌చల్) :—అట్లా జరుగలేదని, అక్రమముగా వారు ఖజ్జా చేసుకొన్నారని మంత్రిగారు అన్నారు. అవార్డు పాస్ కానిదే, జి. ఓ. వెళ్ళనిదే ఆఫీసరు వెళ్ళి ఖజ్జా ఎట్లా యిస్తారు? మంత్రిగారు యింతవరకు తెలుసుకోకుండా వుంటే తెలుకోవాలని మనవిచేస్తున్నాను. జి. ఓ. పాస్ అయిన తరువాత అక్వైర్ చేసుకొనే అధికారము ప్రభుత్వానికి వున్నది. ధర కోసమే ఆయన కోర్టుకు పోయారు. సరియైన ధర నిర్ణయించి యిస్తే తంటా పోతుంది.

(శ్రీ) లక్ష్మి నరసింహారెడ్డి :—కనీసము ఆ ఇళ్లు కూలకొట్టకుండా వుండేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ చైర్మన్ :—కోర్టుకు వెళ్ళారు. వ్యవహారమంతా అయినది. ఫోర్స్ ఖుల్ ఆక్యుపేషను అనే పాయింటు వచ్చినది. ఎలాగను బరిగినదా లేదా అనేది వచ్చినది. ఇప్పుడు గవర్నమెంటు ధి. యమ్. పల్లికేషను డి. డి. పల్లికేషన్ యిచ్చినది. ప్రాపో జల్సును షేక్ అవ్ చేయదలచు కొన్నారు. హరిజనులకు ఇళ్ళ స్థలాలు యివ్వాలనే ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. వెనుక యిట్లా జరిగింది అట్లా జరిగింది అనడమువల్ల ప్రయోజనమేమి?

(శ్రీ) నరసింహారెడ్డి :—ఆ ఇళ్ళు కూలగొట్టకుండా చూస్తామని ప్రభుత్వము ఒక మాట చెబితే సంతోషిస్తాము.

(శ్రీ) డి. వెరుమాళ్ళు :—ఇళ్ళు కూలగొట్టకుండా ఎవిక్షన్ చేయకుండా చూస్తామని చెప్పాను.

re : Need for giving relief to the families of fishermen whose boat disappered in the sea near Kakinada.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఆధ్యక్షా, ఫిషర్‌మెన్ బహుకష్టమైన జీవితాన్ని గడిపేవారు. సముద్రము మీదకు చేపల వేటకు పోయేటప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళవలసి వుంటుంది. తుఫాను పరిస్థితులలో ముందుగా, సకాలములో వారికి తెలియచేయడమువల్ల వారు వెళ్లకుండా ఆగిపోతారు. అది జరుగని పరిస్థితులలో చాల మంది నానా యిబ్బందులకు గురి అయిపోయి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అవస్థ పడుతున్న పరిస్థితి అందరికి తెలిసినదే. తరచు సముద్రము మీదకు పోవడము, రోజుల తరబడి వాతావరణ పరిస్థితులు బాగా లేకపోతే దారితెన్నూ లేక ఎటువంటి సహాయము లేక, తిండి లేక కొన్ని రోజులకు యింటికి రావడము జరుగుతుంది. ఈ మధ్య కాకినాడ రేవు ప్రాంతములో కొంతమంది జాలర్లు సముద్రము పైకి వెళ్ళినప్పుడు వాతావరణ పరిస్థితులు సరిగా లేక కొంతమంది ఏదో విధంగా తప్పించుకొని వచ్చారు. 8 బోట్లు తప్పిపోయి వారము రోజులవరకు అచూకి తెలియలేదు. సాధారణముగా ఫిషర్‌మెన్ నాగరిక మనుష్యుల సహాయము కోరరు. వారే నాగరికులుగా భావిస్తారు. వాతావరణ పరిస్థితులు చారుమారుగా వున్న సందర్భములో పోర్టు అథారిటీస్

వారిగురించి తగిన ఆదుకోవడం చేయవలసి వున్నది. అది చేయని పరిస్థితులలో యిత రులు పూనుకొనడమువల్ల వారు తప్పిపోయారని తెలిసినది. ఒక బోటు ఒరిస్సా రేవుకు చేరుకొన్నది. ఈ రెండు బోట్లులో వెళ్ళిన వారి కుటుంబాలకు కలెక్టరు తగిన సహాయము చేయాల్సి వున్నది. ఫిషరీస్ డిపార్టుమెంటు వారు సమాచారము యివ్వాలి. పోర్టు అథారిటీస్ వారు సైక్లోనుకు కండిషన్సు గురించి ముందుగా చెప్పవలసి వుంటుంది. రెండవబోటు వారు ఏమి అయినారో యిప్పటికి తెలియలేదు. ఫిషర్‌మెన్ అపాయకరమైన పరిస్థితులలో వున్నప్పుడు ఫిషరీస్ డిపార్టుమెంట్, కలెక్టరు, పోర్టు అథారిటీస్ తగిన సహాయము చేసే ఏర్పాట్లు ప్రభుత్వము చేయాలని, ప్రభుత్వము చిన్న చూపు చూడడానికి వీలులేదని, వారి కుటుంబానికి ఏమి సహాయము చేసినది, అది-సకాలములో అందినది లేనిదే వివరాలు మంత్రిగారు తెలియచేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ యస్. ఆర్. ఎ. యస్. అప్పలనాయుడు :—అధ్యక్షా, 28-7-69 న సాయంత్రము 4 గంటలకు కొన్ని పడవలు చేపలు పట్టడానికి కాకినాడ తీరము నుంచి బయలుదేరినవి. సముద్రములోకి వెళ్ళిన పడవలో 2 పడవలు తప్ప మిగిలినవి సురక్షితముగా చేరుకొన్నవి. తుఫానువల్ల ఈ 2 పడవలు తిరిగి రాలేదు. తప్పిపోయిన 2 పడవలు 1 కాకినాడ తాలూకాలోని పోలెకుర్రు శివారుకు చెందిన పెదగాడి మొగరు, రెండవది పుదుచ్చేరిలోని యానాం సివారుకు చెందిన ఎడంపేటకు సంబంధించినవి. సమాచారము అందిన వెంటనే తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు రేడియోవార్త ద్వారా విశాఖపట్టణములోని భారతీయ నౌకాదళాధి పతిని, మద్రాసు వ్యాపార నౌకాదళాన్ని ఆ పడవలు వెతకవలసినదిగా కోరివున్నారు. వారు అనేకసార్లు నౌకలలోను. విమానాలలోను వెతికారు. కాని సఫలీకృతము కాలేదు. విశాఖపట్టణము, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లా కలెక్టర్లను, పోలీసు సూపరింటెండంట్లను కోస్తా ప్రాంతములోని తహశీల్దార్లు అందరిని కూడ ఆ పడవలకోసము అన్వేషణ సాగించవలసినదిగాము, ఆ తప్పిపోయిన జాలర్లు తమ ప్రాంతపు రేవులలో దిగినట్లయితే తెలియచేయవలసినదిగాను కోరబడింది. తప్పిపోయిన బెస్తల గురించి వార్తా పత్రికలలోను, ఆకాశవాణిద్వారాను ప్రకటనలు చేయబడినవి. ఈ లోగా పెదగాడిమొగ బెస్త కుటుంబాలకు తాత్కాలిక సహాయము చేయడానికి ఏర్పాట్లు చేయబడినవి. శోకార్తులైన బెస్త కుటుంబాలకు ఉచితముగా క్వింటాలు బియ్యము పంపిణీ చేయడము జరిగింది. శ్రీ డాడం వెంకటరావు ఒరిస్సా రాష్ట్రములోని వరదీపు రేవునుంచి కాకినాడకు చెందిన ఏడుగురు జాలర్లు వరదీపు రేవుకు 6-8-69 న కొనివచ్చినటుగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుకు తంతి వార్త ద్వారా 8-8-69 న తెలియచేసారు. యానాం సివారు ఎడంపేటకు చెందిన ఆరుగురు జాలర్లు సురక్షితముగా వడ్డుకు చేరుకొన్నారని, పడవ మునిగిపోవడంవల్ల ఒకరు మరణించారని వరదీపు రేవు అధికారి తెలియచేశారు. పెదగాడిమొగకు చెందిన పడవ గురించి అందులోని ఏడుగురు జాలర్లు

గురించి యింతవరకు ఏ విధమైన భోగట్టా అందలేదు. వారు మరణించినది, లేనిది ధృవపరచుకొని నష్టానికి గురి అయిన పెన్ష్ను కుటుంబాలకు ఆర్థిక సహాయము చేయడానికి ప్రతిపాదనలు పంపవలసినదిగా కాకినాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరును జిల్లా కలెక్టరు కోరారు. ప్రతిపాదనలు రాగానే వెంటనే ఆర్థిక సహాయము అందచేయడానికి సత్వర చర్య తీసుకోబడుతుంది.

(శ్రీ సి. వి. కె. రావు :—సుమారు 3 నెలలు అయినది. ఒక పడవలోని వీడుగులు పెన్ష్ను వారు యింతవరకు కన్ఫించలేదు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు నుంచి ప్రతిపాదనలు వచ్చేవరకు ఒడ్డున వున్నవారు బతికి వుండాలి కదా. ఈ ఒడ్డున వున్నవారు బ్రతికి వున్నారో లేదో ప్రభుత్వమువారు తెలుసుకొంటారా అని అడుగుచున్నాను. ప్రతిపాదనలు వచ్చి, సహాయము చేసేవరకు అయినా వారిని బ్రతికి వుండాలని కోరుతారా అని అడుగుతున్నాను.

(శ్రీ యస్. ఆర్. ఎ. యస్. అప్పలనాయుడు :—మూర్పు గోదావరి జిల్లా కలెక్టరును కోరడమైనది. వారు దాన్ని గురించి తగిన చర్య తీసుకొంటారని అభిప్రాయపడుతున్నాను.

PAPERS LAID ON THE TABLE

AMENMDMENT TO THE ANDHRA PRADESH SERVICE COMMISSIONS REGULATION, 1968.

1. Sri J. V. Narasinga Rao :—(On behalf of Sri K. Brahmananda Reddy, Chief Minister) I beg to re-lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 372, General Administration (Services. A) dated 19 6-68 making an amendment to the Andhra Pradesh Public Service Commission Regulations 1963 in accordance with clause (5) of Article 320 of the constitution.

RULES MADE UNDER SECTION 69 (1) OF THE ANDHA PRADESH PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS ACT, 1959.

Sri Thota Ramaswamy :—Sir I beg to lay on the Table under subsection (2) of section 69 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act 1959 a copy of each of the following Notification with which certain Rules made under sub-section (1) of the Act have been published in the Gazette.

Sl. No.	Reference to the G. O. and date with which notifictions have been published in the Gazette.	Reference to the Gezette and date
(1)	(2)	(3)
1.	G. O. Ms. No. 148, Planning & Panchayati Raj (Samithi) Department dated 24-3-69.	Page 61 of the Rules in Party VII of the Andhra Pradesh Gazette dated 17-4 69.

2.	G. O. Ms. No. 156, Planning & Panchayati Raj (Samithi) Department dated 28-8-69.	Page 400 in Part (Main) of the Andhra Pradesh Gazette dated 17-4-69.
3.	G. O. Ms. Mo, 348, Planning & Panchayati Raj (Samithi) Department dated 28-6-69.	Page 101 in the Part VII of the Andhra Pradesh Gazette dated 17-7-69.
4.	G. O. Ms. No. 350 Planning & Panchayati Raj (Samithi) Department dated 28-6-69.	Page 101 in the Part VII of the Andhra Pradesh Gazette dated 17-7-69

NOTIFICATION ISSUED UNDER THE ANDHRA PRADESH VEHICLES TAXATION ACT, 1963.

The Minister for Transport Dr. M. N. Laksnminarasiah :-I beg to lay on the Table under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act, 5 of 1963) a copy of the Notification issued in G. O. Ms. No. 1032, Home Transport-II) Department dated 1-8-69 and published in the Andhra Pradesh Gazette dated 14-8-69 as required under sub-section (1) of section 9 of the said Act.

Mr Chairman :—Papers laid on the Table.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1969-70
VOTING OF DEMANDS FOR GRANTS

Demand No. IX—Heads of States, Ministers, and Head-quarters Staff Rs 4,03,37,400/-

Demand No. XXIV—Industries Rs. 2,10,47,700/-

(శ్రీ సి. జంగారెడ్డి :—అధ్యక్షా, నిన్న కొన్ని విషయాలు మనవి చేశాను. ఈ నాడు కొన్ని విషయాలు మనవి చేయదలచు కొన్నాను. అవినీతి నిరోధక శాఖకుసంబంధించి 3,4 జిల్లాలకు కలిపి డి. ఎస్. పి. కేడర్ లోఒక ఆఫీసరువున్నారు. ఒక్క ఆఫీసరు మూడు జిల్లాలలోనూ వ్యవహారాలు చూడడానికిచాలరు. ఒక్కొక్క కేసుకు 6, 7 మాసాలుపడుతున్నది. కనుక జిల్లాలకు ఒక ఆఫీసరును అయినా వేయాలని మనవి చేస్తున్నాను. లంచం ఇస్తున్నాడనేవార్త తెలియగానే వెంటనే ఆ ఆఫీసరు వెళ్ళవలసిన అవసరం వుండాలి. అంతేగాని లంచం ఇవ్వబోతున్నాము మీరురండి అని చెప్పగానే మీరుముందు అప్లికేషను ఇవ్వండి, వారంరోజులుఆగండి అంటే ఈ వారం రోజుల్లో ఎన్నో పరిస్థితులు మార్పడతాయి. ఈ లోగా కొందరు ఆ ఉద్యోగికి నీ మీద కేసు చాలోతున్నది, నీవు లంచం తీసికోకు అని చెప్పే అవకాశం కూడా వుంది. కనుక రిపోర్టు చేసిన వెంటనే వెళ్లే అవకాశం ఉండాలి. కేవలం D.S.P. కేడర్ ఆఫీసర్ కే గాక ఇన్స్పెక్టర్స్‌కు కూడా పట్టుకొనే అధికారం వుండాలి.

[Mr. Deputy Speaker in the Chair]

ఇక ట్రాప్ లో ఇన్ వాల్వ్ అయిన డబ్బును వెంటనే తిరిగి ఇప్పించే ఏర్పాట్లు చేయాలి. మీదగ్గర డిప్యూటీ కలెక్టరుగారి దగ్గిర 8 వేల రూపాయలు 2 సంవత్సరాల వరకు రాకపోతే చీఫ్ సెక్రటరీగార్కి మెమొరాండం ఇస్తే మూడుమాసాల క్రితం అందింది. వ్యక్తి తన జేబులోనుండి డబ్బు ఇస్తాడు కనుక ట్రాప్ అయిన వెంటనే తిరిగి ఇప్పించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నిన్న ఒకవిషయం చెప్పటం మరచిపోయాను. రీజినల్ కమిటి మాజీ చైర్మన్ హయగ్రీవాచారికి సంబంధించిన విషయం. దీనిగురించి ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి. వరంగల్లు పట్టణంలో నడిగడ్డలో గజం 10 రూపాయలు విలువచేసే 18 ఎకరాల భూమిని ఆక్రమించుకొని చైనావాల్ మాదిరి గోడకట్టుకొన్నారు. మునిసిపాలిటి డైరెక్టరుగారు, గవర్నమెంటు విచారణ జరిపినా ఇంతవరకూ వారిపై చర్య తీసుకోలేదు. వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకొనే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి. వారి భూమి దగ్గరగా లైట్లు వేసుకొన్నారు. ఎలాగైనా వెంటనే వారు ఆక్రమించుకొన్న ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనపర్చుకోవాలని మనవిచేస్తూ సెలవుతీసికొంటున్నాను.

(శ్రీ టి. సి. రాజవ్ :—అధ్యక్షా, ఈ రోజు అయిదారు డిమాండులు కలిపి పెట్టారు. నేను పౌరసంబంధశాఖ గురించి మాట్లాడదలచుకొన్నాను. ఈ పౌరసంబంధశాఖ పరి పరి విధాల పరిభ్రమణ పొందుతున్నది. లక్ష్మణ్ బాపూజీగారి హయాంలో సేరుమార్చుకొని ఇప్పుడు తిరిగి పౌరసంబంధ ప్రజానంబంధశాఖగా వచ్చింది. దీనిలో ఆశయాలు మంచివిగానే వున్నాయి. కాని ఆచరణలో మాత్రం ప్రభుత్వం ఆశించింది జరగటంలేదు. చిత్తూరు జిల్లాలో డిస్ట్రిక్టు పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు వున్నట్లే అక్కడి ప్రజలకు తెలియదు శాసనసభ్యులకే తెలియదు. ఆ ఆఫీసరుగారిని తప్పపట్టటంలేదు కాని ఆయన తన కార్యక్రమాలను కొనసాగించటానికి తగిన సదుపాయాలు ఆయనకు కల్పించలేదు. వారి చేతుల్లో లక్షల విలువచేసే ఎక్విప్ మెంట్ పెట్టినా వాటిని గ్రామాలకు తీసుకువెళ్ళి ప్రజల ముందు ప్రదర్శించటానికి తగిన వసతులు ఆయనకు లేవు. ఇతరశాఖలవారు కూడ సహాయపడటంలేదు. వారికి ఒక వెహికిల్ లేదు. వీలాంటి సదుపాయాలు లేకుండా వారు వారి కార్యక్రమం ఎలా కొనసాగిస్తారనే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవటం ఆశ్చర్యంగానూ విచారంగానూ వుంది. అంతేకాకుండా యీ శాఖలో మాల్ ఎడ్మినిస్ట్రేషను మాల్ ప్రాక్టిసెస్ ఉన్నాయి. అందుచేత ఇందులో పనిచేసేవారికి ఉత్సాహంగాని వారికి న్యాయంగాని జరుగనందువలన వారిలో నిరాశ నిస్పృహా నైరాశ్యం ప్రబలిపోతోంది. యీ యస్. సి. ఓ. లకు ప్రొమోషను ఇవ్వాలని ఉంది. ఈ శాఖలో నలుగురు యస్. సి. ఓ. లను డి. పి. ఆర్. ఓ. లుగా ప్రొమోటు చేశారు. మిగతావారిని ప్రొమోటు చేయలేదు. అంతేకాకుండా డి. పి. ఆర్. ఓ. లకు 1961 లో ఒక సీనియారిటి లిస్టు పబ్లిష్ చేశారు. 1964 లో 21 మంది సీనియారిటి లిస్టులో ఉండగా వారిని వదిలేసి 16-17-18 ని మాత్రమే సీనియర్సుగా ఎన్నుకుని ప్రొమోటు

చేశారు. ఎందుకుచేశారో అర్థంకాదు. వారు ఎందుకు డిస్క్వాలిఫై అయారో జరిగిన తతంగం ఏమిటో అర్థంకాదు. ఒక ప్రత్యేకత ఏమంటే యీ ఎన్నికలో బడిన ముగ్గురూ తెలంగాణావారే. ఇంత అన్యాయం జరిగినప్పుడు వారిలో ఉత్సాహం ఎట్లాగుంటుంది. యిం శాఖలో వీరికి తరిఫీదుకూడ ఇస్తున్నారు. అలాంటి సమయంలో ఇంటిలో కాళ్లు వచ్చినప్పుడు ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి రెవిన్యూ డిపార్టుమెంటునుంచి కో-ఆపరేటివ్ డిపార్టుమెంటునుంచి అమాంతంగా తమకు కావలసినవారిని ఎంపులో పడదోస్తున్నారు. ఇది మహా ఘోరము, అన్యాయము. ఇది విచారణ జరిపించాలి అధ్యక్షా. ఇంకొక ఇన్స్టెన్సు చెబుతాను. ఒక వేకెన్సీ ఏస్తే రేడియో ఇంజనీరింగ్ డిపార్టుమెంటు నుంచి సూపరింటెండెంటును తెచ్చారు. అలాగే సెక్రటేరియట్ నుంచి ఒక యు.డి. సి. నీ కూడ తెచ్చారు. ఇక్కడి డి. పి. ఆర్. ఓ. లు లేరా డైరెక్టు రిక్రూట్మెంటు చేయకూడదనా యస్. సి. ఓ. లలో ఎవరూ లేరా ఇతర డిపార్టుమెంటులనుంచి ఇచ్చటకు వేయవలసిన అవసరమేముందని అడుగుతున్నాను. అంతేకాకుండా యీ డిపార్టుమెంటు పి. యస్. సి. పర్వ్యూలో లేనందువలన వారిష్టంవచ్చినవారిని ఆత్మీయులకు బంధువులకు ఉద్యోగములిచ్చే అవకాశం కలుగుతోంది. అందుచేత యీ డిపార్టుమెంటు రోజురోజుకు మోరల్గా డిటిరియేట్ అవుతోంది. దానిని బాగుచేయాలంటే ఆ డిపార్టుమెంటును పి. యస్. సి. పర్వ్యూలోకి తేవాలి. ఇంకొక తమాషా ఉన్నది. 1964 లో రెండు వేకెన్సీలు వచ్చాయి. అసిస్టెంటు డైరెక్టరుగా కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో ఇన్స్పెక్టరుగా ఉన్న అతనిని యీ ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు తెచ్చారు. ఇతనికి యీ డిపార్టుమెంటులో తరిఫీదు ఉందా, ఇక్కడ యం. ఎ. చదివినవారు గెజిటెడ్ ఉండే వారందరిని ఛాన్సరుచేసి యస్. జి. ఓ. గా ఉన్న ఇతనిని తెచ్చి అసిస్టెంటు డైరెక్టరు టూరిజముగా పెట్టారు. ఈయన ఎట్లా యీ పోస్టు పొంద గలిగాడని విచారిస్తే యీయన మంత్రులకు హస్తసాముద్రము అన్ని చెప్పి హరిమెప్పు పొందాడు. హస్తసాముద్రంతో అందరిని మైమరపించి తాను ఈ పదవిని చేపట్టాడంటే డిమోరల్ ఏమున్నదో ఆలోచించాలి. యీయన హస్త సాముద్రికముపలన కొండా లక్ష్మన్గారు మంత్రిపదవి పోగొట్టుకున్నారు. ఇప్పుడు టూరిజములో ఉన్నాడుకాబట్టి నేను రోడామిస్త్రీగారికి ఆయన హస్త సాముద్రికానికి పోవద్దని చెచ్చరిస్తున్నాను. సరయిన క్వాలిఫికేషనుండాలి సరయిన ప్రొమోషను రావాలి. అర్హతకలిగినవారికే ప్రొమోషను రావాలి. తమ ఆత్మీయులకు బంధువులకు ఇవ్వరాదు. ఉద్యోగాలు ఇవ్వాలనుకుంటే గవర్నమెంటు తరపున ప్రత్యేకంగా ఒక అస్త్రాలజరుగా పెట్టుకుంటే మా అభ్యంతరంలేదు. ఇలా చేసినందువలన పౌరసంబంధాశాఖ దెబ్బతిని అక్కడివారిలో నైరాశ్యం ప్రబలిపోతోంది. అన్యాయాలు జరగడానికి అవకాశము ఎక్కడుందంటే యీ పౌరసంబంధాశాఖలోనే ఉంది. గత సంవత్సరం లక్ష్మణగారి విషయంలో ప్రభుత్వానికి కలిగిన లాభమేమంటే లెటర్ హెడ్స్ అన్నీ మార్చి కొట్టడం సైనుబోర్డులన్నీ త్రిప్పి దిద్దడం తప్ప జరిగింది ఏమీలేదు. దానికి ఎన్ని

లతులు ఖర్చు చేశారో. జరిగిన రిఫారమ్స్ ఏమంటే తమకు కావలసిన విధంగా ఉపయోగించుకొనడానికి పడిన శాపత్రయంలో ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం చేయడం జరిగింది కాని సద్వినియోగం చేయడం జరగలేదు. అంతేకాక ఒక శక్రటరీ ఉన్నారు. ఒక డిప్యూటి డైరెక్టరుగా ఉన్న ఆయన నాలుగు పోస్టులు ఆయనే నిర్వహిస్తున్నాడు. అసలు ఒక శక్రటరిగా ఉంటె అ ఒక పని చూడడమే తలమునకలుగా ఉంటుంది. కాని యీ డిప్యూటీ డైరెక్టరు ఆఫీసులో అసిస్టెంటు శక్రటరీగా ఉన్న ఆయన ఆ పగవికాకుంటా ఇంకా మూడు పదవులు చూస్తున్నారు. ఇలా ఎందుకు పెట్టారు. వేరే యోగ్యులు లేరా డైరక్టుగా రిక్రూట్ చేయడానికి వీలుకాలేదా ప్రొమోషనుకు ఎదురుచూచే యంగ్ చాప్స్ ఎంత మంచిలేరు వారిని ఎందుకు ప్రొమోటుచేయరు ఇలాంటి అవకతవకలు జరుగుతుంటే జిల్లాలలో పరిపాలన ఎట్లా జరుగుతుందో ఆలోచించాలి. జిల్లాలలో యస్.బి.ఓ. లు అటుసమితి హెండోవర్‌లో లేరు ఇటు జిల్లా కలక్టరు హెండోవర్‌లో లేరు అలాగే డి.పి.ఆర్.ఓ.లు కూడ. వారిని కలక్టరు పి.ఎ లుగా వేళా మంటున్నారు. వారి హోదా పెంచలేదు, వారికి వి. డి. ఓ. హోదా ఉంది. అటువంటప్పుడు ప్రజలకు జరిగే అన్యాయాలు కలక్టరు దృష్టికి తెచ్చి విచారించడానికి ఏ రెవిన్యు ఆఫీసరు వారిని ఖాతరు చేస్తారో ఆలోచించాలి. మన రామచంద్రారెడ్డిగారి ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీలో సీనియరు కలక్టరు రాంకుకు వారిని ప్రొమోట్ చేస్తేగాని యీ పని సక్రమంగా నిర్వహించడానికి వీలుకాదు అని రికమెండు చేశారు. కాని వారికి ఎంత మాత్రం హోదా పెంచలేదు. కలక్టరుకు చెప్పి ప్రజలకు కావలసిన పనులు చేయించకలిగే శక్తి ధీమూ యీయనకు లేనందువలన యీ డి, పి. ఆర్. ఓ. లు జీతాలు తీసుకొనడమే కాని ఎక్కడయినా మీటింగ్సు జరిగితే రిపోర్టులు రావడమే తప్ప నిర్ణీత కార్యక్రమాలు జరగడానికి వీలులేదు. ఇటువంటి పరిస్థితులలో యీ పౌరసంబంధ శాఖ ద్వారా మనకి న్యాయం జరుగుతుందని ప్రజలకు మేలు జరుగుతుందని అనుకోవడం దుర్భ్రమను. కాబట్టి యీ శాఖను రద్దు చేయాలి. లేకపోతే పి. యస్. సి. హెండోవరులో పెట్టి న్యాయంగా జరిగేటట్లు చూడాలి. ఇంకొరికి ఢిల్లీనుంచి గుమాస్తాగా తెచ్చినారు ఇతను వ్యాపారం పాలు నెయ్యి అమ్ముకుంటున్నాడు అతన్ని నాగార్జునసాగరు పబ్లిక్ రిలేషను ఆఫీసరుగా పెట్టారు. పెద్దపెద్దవారికి కాజా చేసి అక్కడకు పోయిన వారికి అది ఇది చేసి తృప్తిపరచి కాను తృప్తి చెందుతున్నాడు. కాని సామాన్యమయినా వారికి యీ పబ్లిక్ రిలేషను వలన లాభం జరగడం లేదు. వారి విధులు ఏమిటో డిఫైను చేయాలి. వారు జీతం తీసుకొనడానికి కాదు ఉండేది. ప్రజల యోగక్షేమాలు వారి సౌకర్యాలు చూడడానికున్నారు. కాబట్టి యీ పౌర సంబంధశాఖ నిర్వహించేవాడు డిపార్టుమెంటును రిఫారమ్ చేస్తేగాని న్యాయం జరుగదు. లేకపోతే ఇంత దుఖారా జరిగిందని ప్రభుత్వం లెంపలు వేసుకోవలసి వస్తుంది. కాబట్టి ఒక కమిటీవేసి అన్యాయంగా ఎవరయితే ప్రొమోషను పొందారో వారందరిని రివర్టు చేసి న్యాయంగా రావలసిన వారికి ప్రొమోషను ఇప్పించాలని కోరుతున్నాను.

తరువాత బెస్ట్ ఫిలిం కమిటి వేశారు. దానిలో ప్రభుత్వం తరఫున ఒక ప్రతినిధిని వేశారు. యీయనకు ఫిలిం మంచిని నిర్వచించి చెప్పగల శాపాతు ఏముంది దాని క్వాలిఫికేషన్ ఏమిటి ఏ అర్హతలు కావాలనేది ఆలోచించారా బంగారు నందులు వెండినందులు బహూకరిస్తున్నారే. మనం బంగారు నందులు, వెండి నందులు బహూకరిస్తామే. దీంట్లో ఒకరు మన Judge గారు ఒకాయన ఉన్నారు. తరువాత గోపాలస్వామి అయ్యంగార్ ఉన్నారు. హారిద్దరిని గురించి నేనేమీ తప్పు పట్టడం లేదు. వాళ్ళకు దాంట్లో కొంత knowledge ఉన్నది. కాని ఈ మాణిక్యరావు అనే ఆయన ఎందువల్ల అక్కడికి వచ్చినాడు అని పరిశీలన చేస్తే, కేవలం ఈయన Assistant Secretary కి అల్లుడు అన్న మిషతో ఈయన ఇంతవైకి రాగలిగాడంటే, ఇది ఎంత అన్యాయమో ఎంత ఘోరమో ఆలోచించాలి. వీరందరిని కూడా పరిశీలించడానికి ఒక Impartial Committee వేసి, ఈ అన్యాయాన్ని నివారించకపోతే, ఈ శాఖ మాత్రం నిర్వీర్యమైపోతుందని నేను హెచ్చరిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటనారాయణ:— అధ్యక్షా! ఈ demands ను ముఖ్యంగా రాష్ట్రపతులు, మంత్రులు, పరిశ్రమలకు సంబంధించినటువంటి demands ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ముఖ్యంగా ఈరోజు దినదిన ప్రవర్ధమానం అవుతున్నటువంటి నిరుద్యోగ సమస్యను మనం తక్షణం పరిష్కరించి తీరాలని ఎన్నోసార్లు మనం చెప్పుకొన్నాము. ఈనిరుద్యోగ్యాన్ని నిర్మూలించే దానికిగాను ముఖ్యంగా ఈపరిశ్రమల విషయంలో మనం ప్రత్యేకించి శ్రద్ధ చూపవలసిన అవసరం ఉన్నది. ఈ ప్రభుత్వమువారు సమర్పించినటువంటిదాంట్లో, 570 దరఖాస్తులపై 18 న్నర కోట్ల మేరకు మాత్రము రుణాలు మంజూరు చేసిందని చెప్పబడింది, ఇది చాలా తక్కువ అని నేను భావిస్తున్నాను. అది కూడా కాకుండా కుటీర పరిశ్రమల విషయములో ప్రభుత్వము తగినటువంటి శ్రద్ధ తీసుకోవడం లేదని కూడా నేను చెప్పుతున్నాను. ఈ విషయంలో ఇప్పటికంటె ఇంకా ఎన్నో రెట్లు శ్రద్ధ తీసుకోవలసిన అవసరము ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. ముఖ్యంగా మా ఏలూరులో ఉన్న Industrial Estate గురించి చెప్పాలంటే ఈ మధ్యనే Industrial Estate వారు వచ్చి అయ్యా! మాకు ముడిపదార్థాలు దొరకడం లేదు, ఒకటి దొరికితే రెండవది దొరకదు, ఇవన్నీ దొరికినట్లయితే Electricity సరఫరా సరిగ్గా అయినటువంటిది లేదు అని అన్నారు. Industrial Estates అయితే మనం స్థాపించుకొంటూ పోతున్నాము ప్రతి పట్టణములోను కాని వాళ్లకు కావలసిన ముడిపదార్థాలను మనము సరఫరా చేయడంలేదు అనేటటువంటి అపవాదు మనమీద ఉన్నది. దానికోసం Industrial Estates కు సంబంధించినటువంటి Industries శాఖామాత్యులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన బాధ్యత ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ session అయిన తరువాతనైనా సరే, ప్రత్యేకించి పారిశ్రామిక వాడలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని సందర్శించి వారికి కావలసిన ముడిపదార్థాలు ఏమేమి కావాలని విచారించాలి. మా ఊరిలో ముఖ్యంగా ఒక పారిశ్రామిక

వాడ ఉన్నది. దానిలో కావలసిన units చాలా భాగము ఉన్నాయిగాని దానికి కావలసిన హంగులన్నీ కూడా సరఫరా జరపడంలేదు అనేటటువంటి అందోళన అక్కడ పారిశ్రామిక వాడలలో ఉన్నటువంటి units owners Association వారు చెప్పారు. కనుక దయచేసి పరిశ్రమల శాఖామాత్యులు గారు ఈ Industrial Estates ను స్వయముగా చూడాలి అని నేను మనవి చేస్తున్నాను. అంతేకాకుండా భారీ Industries విషయంలో కూడా తగినటు వంటి శ్రద్ధ చూపాలని కూడా నేను మనవిచేస్తున్నాను. ఈ కుటీర పరిశ్రమలకు సంబంధించినదాంట్లో ఇంకా కావలసిన శక్తి శ్రద్ధలు చూపించాలి. సాధారణంగా కుటీర పరిశ్రమలు ఎక్కడైతే దేశంలో నేల నాలుగు చెరుగులా ఉంటాయో అక్కడ కరువు అనేటటువంటిది ఉండదు, నిరుద్యోగము ఉండదు అని మనవి చేస్తూ దానివిషయంలో కూడా దానికి సంబంధించిన శాఖామాత్యులు చిన్న వెంకన్నగారు చాలా ఉత్సాహవంతులు, యువకులు అయినటువంటివారుగనుక వారు ప్రత్యేక శ్రద్ధతో దీనిని చూడాలని మనవి చేస్తున్నాను. పోతే ఈ రాష్ట్రాధిపతులు, మంత్రులు, ప్రధాన కార్యదర్శి, సిబ్బంది అని ఒక నివేదిక ఇచ్చారు. దీంట్లో ఒక para చదువుతాను. ఈ ప్రోత్సాహబహుమతులు అనిచెప్పి ఒకటి పెట్టారు. దాంట్లో అత్యంత ఉపయోగకరమైన సూచనలు చేసినందుకు ప్రశంసనీయమైన కృషి చేసినందుకు బహుమతులు ఇవ్వడం అనేది పెట్టారు. అధ్యక్షా! నాదగ్గర ఒక దరఖాస్తు ఉన్నది, ఆ scheme క్రింద Revenue Department కు సంబంధించిన నారాయణరావు అనేటటువంటి ఆయనకు 1967 సంవత్సరంలో ప్రభుత్వానికి 40 లక్షలు రూపాయలు దాదాపుగా లాభము చేకూర్చాడని ఆయనకు award ఇవ్వడం జరిగింది కూడా. వెయ్యి రూపాయలు నగదు బహుమానము ఇవ్వాలని నిర్ణయం జరిగింది. దానికి Revenue Department అంతా అంగీకరించింది. కాని దానియొక్క శోచనీయమైన పరిస్థితి ఎలా ఉన్నదంటే 1967 లో award ఇవ్వడానికి నిర్ణయించినటువంటిది ఈరోజువరకు కూడా అతనికి ఆ award ఇవ్వలేదంటే ఈ Department ఎంత చక్కగా ఉన్నదో, ఏవిధంగా నడుస్తుందో అర్థం అవుతున్నది. కేవలము పుస్తకాలలో మన ఆశయాలు ఉన్నంతమాత్రంతో సరిపోదు. ఏదైతే మనము చెప్పుకామో, దానిని అమలుపరచి మనం చేసి చూపిస్తే తప్ప ప్రయోజనం లేదు. రెండు సంవత్సరాలనాడు Revenue Department కు సంధించిన ఉద్యోగులంతా ఏకగ్రీవంగా అతనికి award ఇవ్వాలని, వెయ్యిరూపాయలు నగదు బహుమానం ఇవ్వాలనేటువంటి దానిని ఈరోజు వరకు కార్యాచరం చేస్తూ ఉన్నదంటే, ఈ Department ఏవిధంగా ఉన్నదో ఆలోచించండి. ఈ విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఏదైనా ఒక నిర్ణయం చేశామంటే అతనికి ఒక బహుమతిని ఇచ్చి ప్రోత్సహించాలంటే అది immediate గా చేయాలి తప్ప ఎప్పుడో ఏదో అతని మనుమలకో, వారి బిడ్డలకో వచ్చేటటువంటి పద్ధతిలో అయితే మాత్రము వారికి సంతృప్తి ఉండదు. ఇటువంటి polices నిర్ణయం చేసినప్పుడు, ప్రభుత్వం చురుకుగా నిర్ణయం చేయాలని నేను మనవి చేస్తున్నాను.

తరువాత general administration గురించి గాంధీ శతజయంతి రాజకీయ ఖయిదీలను మాత్రమే కాకుండా ఇతర ఖయిదీలను కూడా విడిచి పెట్టాలని ఒక ప్రజాభిప్రాయం ఉన్నది. అది అన్ని పార్టీలకు సంబంధించినటు వంటి అభిప్రాయముగా నేను భావిస్తున్నాను. పత్రికలను బట్టి. అందుచేత గాంధీ శతజయంతి సందర్భంలో మరి రాజకీయ ఖయిదీలతోపాటు criminal ఖయిదీలను. తరువాత ఈమధ్య Adultration Act అని. దాని క్రింద అమాయకులైనవాళ్లను ఏదో standards అని చెప్పి వాళ్లకు కొన్ని శిక్షలు ఉన్నాయి. వాళ్లను కూడా release చేయాలని వాణిజ్య సంఘాలు, పారిశ్రామికవేత్తలు అంతరకూడా అందోళన చేస్తున్నారు. అది కూడా చేయాలని కోరుతున్నాను. నిన్న గౌతులచ్చన్నగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. అది ఎటువంటి స్థాయిలో నడచిందో చెప్పాలంటె 40 రోజుల నుంచి వాకేమీ దొరకలేదు. నిన్ననే ఒకరు మాట్లాడారు చాలా తక్కువ స్థాయిలో political debachery చేస్తున్నారు. Congress వాళ్లు ప్రభుత్వము అని చెప్పే దాంట్లో అది చాలా హీనస్థితి, అనమానం, అనలు political గా ప్రతిపార్టీకి కూడా అపమానం అని చెప్పుతున్నాను. Political debachry ఎవరు చేస్తున్నారో ఒకసారి గనుక మనము చూచినట్లయితే, 1967 సంవత్సరంలో General Elections వ్యవహారం మనం సింహావలోకనం చేసుకున్నట్లయితే, మరి ఈ రాజకీయ వ్యభిచారము మీరు చేశారో మేము చేశామో తెలుస్తుంది. ఎవరో ఇద్దరో ముగ్గురో మీనుంచి విడిపోయారని చెప్పి దానికోసం ఎదుటివాళ్లమీద పడి గోలపెడితే ప్రయోజనం లేదు. మన అమ్మాయి ప్రసవించలేదని అల్లుడిమీద పడి ఏడిస్తే ప్రయోజనం లేదు. అసలు అమ్మాయి సుఖంగా ప్రసవము కావాలంటె ఎవరినో ఒక డాక్టరును ఒక నర్సును తీసుకురావాలి తప్ప కేవలం అల్లుడిమీద పడి ఏడిస్తే ప్రయోజనం లేదు. మీలోనుంచి ముగ్గురు వెళ్ళిపోయారంటే అది మేము తీర్చడం కాదు. మీ దివాళాకోరు రాజకీయతనం, రోజుకొక policy ని మీరు ఎప్పుడైతే చేశారో వారు మీలోనుంచి విడిపోయారు తప్ప కేవలం మేము ఏదో వాళ్ళను చేశామని చెప్పి అనుకోవడం పొరపాటు. వాళ్ళను మేము ఏదైనా మంత్రిపదవులు ఇచ్చామా, లేక ఇంకేదైనా పదవులు ఇచ్చామా పోనీ ఆ విడిపోయినటువంటి వాళ్లేమైనా సామాన్యులా లేక అసామాన్యులా అనేటటువంటిది కూడా చూడ వలసిన బాధ్యత ఉన్నది. అదిలేకుండా మీరేమి 200 మంది ఉన్నారు అని కాంగ్రెసును ఆడిపోస్తూఉంటే మేము ఎలా ఊరుకోమంటారో చెప్పండి. ఉడుకు రక్తం ఉన్నటువంటి వాళ్ళము. 210 మంది ఉన్నా, మేము ఏమి మీ బలాన్ని గుంజుకొన్నామా అంటే లేదు. రోజుకు ఒక రకమైన నంబరు, నిన్నవరకు 87 మంది, 40 మంది ఉంటె ఈవేళ 24 గురికి వచ్చారంటే దానికి కారణం ఏమిటి? ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో మీరు తీసుకు వచ్చినటువంటి దివాళాకోరు policy నె. జనవరి 19 తారీఖున సంతకం పెట్టారు gentleman లాగా, మళ్లా జనవరి 24 కు దానికి వ్యతిరేకంగా మాట్లాడారు. ఏదైనా ఈ రాష్ట్రములో తెలంగాణా సమస్యమీద ఒక రాజకీయ దివాళాకోరు policy ఒక రాజకీయ

పార్టీ తీసుకొన్నదంటె అది స్వతంత్ర పార్టీ అన్నగారిది తప్ప ఇంకొకటికాదు అనడువల్ల మీలోనుంచి సభ్యులు పోతున్నారు తప్ప మరొకటి కాదు. మీరు సరియైనటువంటి నిర్ణయాలు చేసుకోండి మీవైపున అంతేగాని సభ్యులకు వడో పదవులు ఆశ పెట్టి లాగుకోలేదు. పాలవెల్లిగారు సామాన్యులుకాదు. చాలా తెలివి గలిగినటువంటి Advocate అనుకొంటాము. పైగా కృష్ణమూర్తినాయుడి మీద పడడం. పావము ఆయనకు ఏమి తెలుసు. ఆ వచ్చినటువంటివారికి పోసీ ఏదైనా పదవులు వచ్చాయా, వాను నిస్వార్థంగా, మీయొగ్గి దివాళాకోరు తనం policy కి వారి అసమ్మతి సూచకంగా వాళ్ళు మీలోనుంచి చీలిపోయారు తప్ప వేరేరకంగా కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, హెడ్స్ ఆఫ్ స్టేట్, మినిస్టర్స్ అండ్ హెడ్ క్వార్టర్స్ స్టాఫ్‌కు సంబంధించిన డిమాండుపై ఇవాళ మనం చర్చిస్తున్నాము. ఇవాళ మనం ఎటువంటి పరిస్థితులలో ఉన్నామో మనకందరికీ తెలుసు. ప్రభుత్వం ఎపుడు ఇక్కడ బడ్జెట్ ప్రవేశపెట్టినా డెఫిసిట్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరుగుతున్నది. ఎప్పుడు డబ్బు లేదు అంటారు. ప్రభుత్వం లాండ్ రెవిన్యూ కలెక్ట్ చేస్తున్నది గాని, ఆ రైతులకు ఏమీ సహాయం చేయటం లేదు. అది యీ ప్రభుత్వానికి చేతకాదు. ఇపుడు కొత్తగా 19 మందిని మంత్రులను ఎక్కువగా వేసుకొన్నారు. ఎటువంటి పరిస్థితులలో కొత్తగా 19 మందిని మంత్రులుగా తీసుకొన్నారు? తెలంగాణా ఉద్యమం మొదలై నెలల నుండి జరుగుతున్నది. 800 కు పైగా తెలంగాణా పిల్లలను చంపేశారు. మైసూరు పోలీసు, మహారాష్ట్ర పోలీసు, ఇతర రాష్ట్రాల నుండి పోలీసు—యీ విధంగా 75 వేల మంది పోలీసును తీసుకువచ్చి ఇక్కడ పెట్టి వారిపైన ప్రతిదినం 4న్నర లక్షల రు.లు ఖర్చు చేస్తున్నారు. ఈ సమయంలో కొత్తగా యీ మంత్రులను తీసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? ఇపుడు తీసుకున్న మంత్రులు—వారంతా పనికిరాని మంత్రులు. వీరి గద్దెకు గట్టి చేసుకొనడానికి, వీరి గ్రూపు పాలిటిక్స్ గట్టి చేసుకోడానికి వీరికి అండగా ఉండటానికి, యీ మంత్రులను తీసుకువచ్చి వేశారు. ఈ మినిస్టర్స్‌కు పనులులేవు; పాటులేవు; యీ మినిస్టర్స్‌కు ఉన్న స్టేటస్ ఏమిటి? ఒక ఆఫీసర్, ఒక క్లర్క్, ఒక ఎన్. జి. ఓ. కరప్షన్ చేస్తే, అతనిపైన ఎంక్వయిరీ చేస్తారు. అయితే యీ మంత్రులకు ఉన్న స్టేటస్ ఏమిటి? వీరు మంత్రులుగా దేరకపూర్వం వీరికి ఏమి ఉన్నది, ఎంత ఉన్నది, చేరిన తర్వాత ఏమి ఉన్నది ఎంత ఉన్నది అన్నది ఎంక్వయిరీ చేయాలి. వీరు ఇంటిగ్రేషను కొరకు సపోర్టు చేశారు కాబట్టి వీరిని మంత్రులుగా తీసుకోవాలి అనే ఉద్దేశ్యంతో వారిని మంత్రులుగా చేశారు. ఇంటిగ్రేషన్, డిసింటిగ్రేషన్ మీద ఇక్కడ వ్యవహారం నడుస్తున్నది. మంత్రిగారికి ఒక హౌస్ కావాలి; కారు కావాలి; ఫ్యూన్ కావాలి. పోలీసు కావాలి. ఫర్నిచర్ కావాలి. ఇవి కాక వారికి జీతం కావాలి. అయితే వారు చేస్తున్న కరప్షన్ ఎంత? వీరు టూర్ వేసుకొంటారు. ఆ టూర్‌లో ఎంత డబ్బు సంపాదించుకొంటారు? ఇంత మంది

మంత్రుల అవసరం ఏమి ఉన్నది? ఇక్కడ ఇంత పోలీసు తీసుకువచ్చి పెట్టే అవసరం ఏమి ఉన్నది? బ్రహ్మానందరెడ్డిగారికి బిడ్డలు లేరు కాబట్టి, ఆయనకు బిడ్డల ప్రేమ తెలియదు. రాజుగారికి బిడ్డలు లేరు కాబట్టి వారికి ఆ ప్రేమ తెలియదు. అయితే బిడ్డలు ఉన్నవారికి తెలియాలి కదా. ఒక లేడీ మెంబరుకు కూడ మంత్రి పదవి ఇచ్చారు. బ్రహ్మానందరెడ్డి రిపోర్టర్స్ అందరికీ మంత్రి పదవులు ఇచ్చారు. అయితే యీ మంత్రుల యొక్క ఎసెట్స్ ఏమి ఉన్నవి, వీరు ఏ పొజిషన్‌లో ఉన్నారు, వీరి దగ్గర ఎంత డబ్బు ఉన్నది, ఎంత సంపాదించారు, —అన్నది ఎంక్వయిరీ చేయించాలి. మనకు స్వతంత్ర్యం వచ్చి 22 సంవత్సరములు అయింది. ఈనాటివరకు పల్లెటూళ్ళలో వేసిన గొంగళి వేసిన చోటనే ఉంది. ఏడ్చినవారికి కళ్ళు తుడిచినట్లుగా ఏదో చేశామని చెప్పటమేగాని, వారికి ఇళ్ళు ఇచ్చింది లేదు, వారికి కరెంటు ఇచ్చిందిలేదు. వారి గురించి ప్రాజెక్టు కట్టింది లేదు. పెద్ద భూస్వాములు దొంగలు, వీరంతా కలిసి ఎకరం ఆరఎకరం ఉన్న పేదవాడినుండి ఆభూమి గుంజుకొన్నారు. స్వతంత్ర్యం వచ్చిన యీ 22 సంవత్సరాలలో దొంగలే బాగుపడ్డారు. వారు వీరవారిని నాశనం చేశారు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో 84 మంది డిప్యూటీ డైరెక్టర్స్ ఉన్నారు. జాయింట్ డైరెక్టర్స్ ఐదుగురు ఉన్నారు. మనకు ఉన్న జిల్లాలకు మించి యీ డిప్యూటీ డైరెక్టర్స్ ఉన్నారు. జిల్లాల సంఖ్య కంటె ఎక్కువ మంది యీ డిప్యూటీ డైరెక్టర్స్ ఉన్నారు. ఇండస్ట్రీస్ పేరిట కోట్ల కొలది రూపాయలు ఇన్‌ప్లూయన్సియల్ పర్సన్స్‌కు ఇస్తున్నారు. నిజానికి ఒక చిన్న ఇండస్ట్రీ స్థాపించబడి వీరవారికి అందులో ఎంప్లాయిమెంట్ దొరికి బ్రతుకుతున్నారన్నది లేదు. మంత్రుల అనుచరులకు, బ్రహ్మానందరెడ్డి గారికి పాట వాడేవారికి మేలు చేస్తున్నారు. ఇక్కడ ఎడ్మినిస్ట్రేషన్ ఎడ్మినిస్ట్రేషన్ ప్రకారంగా నడవటంలేదు. ఇన్‌ప్లూయన్స్ ప్రకారం నడుస్తున్నది. మంత్రి చెబితే డైరెక్టర్ వినాలి. మంత్రి చెబితే ఆఫీసర్ వినాలి. వినకపోతే అతడిని ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఎడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా నడపాలో ఆ విధంగా నడవటం లేదు. ఇపుడు డిప్యూటీ డైరెక్టర్‌గా ఆ మినిస్టర్స్ అనుచరులే ఉండి ఉంటారు. వారికే ప్రమోషన్స్ వస్తాయి. మన రాష్ట్రంలో కొన్ని చిన్న ఇండస్ట్రీస్ పెట్టి పేదవారికి సౌకర్యం కలిగిస్తే బాగుంటుంది. మన ఆంధ్రదేశంలో నార పీచు ఉంది. అది కేరళ వారు తీసుకుపోయి డోర్ మేట్స్‌ను చేస్తూ ఉంటారు అటువంటిది మనదగ్గరే ఎందుకు చేయకూడదు? అటువంటి చిన్నచిన్న ఇండస్ట్రీస్ పెట్టాలి. ఒకవేళ మనవారికి అది తెలియకపోతే మనవారిని అక్కడకు పంపించి ట్రెయినింగు ఇచ్చి ఇక్కడ ఆ ఇండస్ట్రీస్ పెడితే మనదగ్గర కొంత ఎంప్లాయిమెంట్ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుంది. మనదగ్గర యీనాడు 80 వేల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రతిదీ పేపర్ మీద ఉంటుంది కాని వాస్తవానికి ఏమీ జరగటం లేదు. మనం బనానాస్ మ్యాచ్‌కు సప్లయ్ చేస్తున్నాము. వారు దానిని ఎండబెట్టి పౌడరు చేసి, జెల్లీ చేసి ఫారెన్‌కు పంపిస్తున్నారు. దానివల్ల అక్కడ వారికి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతున్నది; ఫారెన్ ఎక్సేంజ్ వస్తున్నది, అవన్నీ మనం ఎందుకు చేయకూడదు? మనం ఇక్కడే అందుకు ఒక చిన్న

ఇండస్ట్రీ పెడితే ఇక్కడ నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కరించవచ్చును. తెలంగాణాలో గ్రేవ్స్ చాలా అధికంగా పండుతాయి. ఇక్కడ వైన్ ఫ్యాక్టరీ పెట్టాలి. అందుకు పర్మిషన్ ఇవ్వాలి. లైసెన్సు ఇవ్వాలి. దానివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. మేచ్ బాక్స్ ఇండస్ట్రీ, బూట్ పాలిష్ ఇండస్ట్రీ —ఇటువంటి చిన్న ఇండస్ట్రీస్ పెట్టి ఇంప్రూవ్ చేస్తే దానివల్ల ఎంతోమంది చదువురాని వారు బ్రతుకుతారు. ఇక్కడ సెంట్రల్ ఇండస్ట్రీస్ — హెచ్. ఎం. టి., సింతటిక్ డ్రగ్స్, భారత్ హేవీ ఎలక్ట్రికల్స్ ఉన్నవి. అందులో పంజాబీ వారిని, మైసూరువారిని పెద్ద ఆఫీసర్స్‌గా వేస్తున్నారు. వారు వారి వారి మనుష్యులకే ఉద్యోగాలు ఇస్తున్నారు. స్కిల్డ్ అన్‌స్కిల్డ్ పోస్టులు కూడ వారికే ఇస్తున్నారు. టెక్నీసియన్స్‌నుకూడ అక్కడనుండే తెస్తున్నారు. వాటి వల్ల మన ఆంధ్రప్రదేశ్‌లో మనకు ఏమీ లాభం లేకుండా పోతోంది. పీటి విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి. అపుడే మన నిరుద్యోగ సమస్య తగ్గుతుందని నేను చెబుతున్నాను ; సెలవు.

శ్రీ సి. సుబ్బరాయుడు :—అధ్యక్షా, ఈ డిమాండును సమర్థిస్తూ కొన్ని సూచనలు తమద్వారా సభకు తెలియచేయదలచుకొన్నాను. ఆంధ్రదేశంలో పరిశ్రమలు చాల తక్కువ. కేవలం వ్యవసాయంపైన ఆధారపడినారని మన అందరికి తెలిసినటువంటిదే. అంతే కాదు. ఆంధ్ర దేశంలో చాల ప్రాంతాలు కరువు కాటకాలకు నిలయమై వ్యవసాయంపైనకూడ జీవనాధారం చేసుకోడానికి అవకాశం లేకుండా ప్రతి సంవత్సరం బాధపడుతూ ఉండే సంగతికూడ రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి తెలుసు. ఈ పరిస్థితులలో యిక్కడ పని కల్పించడానికి రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించడానికి, ప్రకృతికి విరుద్ధంగా ఉండే ప్రాంతాలలో ప్రకృతి అనుకూలించేటట్లుగా చేయడం అనేది ఒక కాండం. అంతేకాకుండా యితర రంగాలలో అక్కడ జీవనోపాధి కల్పించవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపైన ఉన్నది. దురదృష్టవశాత్తు మనది వెల్ ఫేర్ స్టేటు అయినప్పటికి కోటాను కోట్ల రూపాయలు ప్లానింగ్ క్రింద ఖర్చు పెట్టినప్పటికి అటువంటి ప్రాంతాలలో జీవనోపాధి కల్పించడానికి యింతవరకు కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోలేదనేది నిర్వివాదం. మన రాష్ట్రంలోనేతీసుకుందాము. పరిశ్రమలు ఎక్కడ పెడుతున్నారు? ఇక్కడ హైదరాబాదులోను తప్పితే విశాఖపట్టణంలోను. ఈ రెండు కేంద్రాలలో తప్ప మిగతా ప్రాంతాలలో ఏ విధమైన పరిశ్రమలు పెట్టడం లేదు. పెట్టడానికి తగినటువంటి కావిటల్ ఇన్‌వెస్ట్‌మెంటును ఆకర్షించడానికి, పరిశ్రమలు పెలకొల్పడానికి తగిన సౌకర్యాలన్నీ చేసి ప్రభుత్వం ఆ కాండం నెరవేర్చలేదు. వ్యవసాయం సంగతి అటుప్రక్కన పెట్టండి. ఇతర దేశాలలో చూసుకొన్నట్లయితే నూటికి 40, 20 వర్సంటు లోపుగా వ్యవసాయంపైనవే ఆధారపడి మిగతా జనాభా అంతా యితర వృత్తులపై జీవిస్తున్నారు. మన దేశంలో దురదృష్టవశాత్తు నూటికి 70, 90 వంతులు వ్యవసాయంపైననే ఆధారపడవలసినటువంటి గతి మనకు పట్టింది. జనాభానంతా యితర రంగాలలోకి మరలించకపోయినట్లయితే టెక్నికల్ ఎడ్యు

కేషన్ చదువుకొన్న యువకులలో ఎక్కువ నిరుత్సాహం కలిగింది. దీని నుంచి పెద్ద విప్లవం ఎన్నడో ఒకనాడు రాకతప్పదు. కేంద్రప్రభుత్వం విషయం తీసుకుందాము. మద్రాసులో కోచ్ ఫాక్టరీ పెట్టారు. ముడి పదార్థాలు అక్కడ లేవు. ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి చేస్తున్నారు మన ప్రభుత్వం నాలుగు ప్రాంతాలలో ప్రాంతీయ అసమానత్వాలు పోగొట్టడానికి, కరువు పరిస్థితులకు గురి అయిన రాయలసీమ ప్రాంతంలో చెప్పుకోదగిన పరిశ్రమ పెట్టారా? పరిశ్రమలు స్థాపన చేయడానికి యిన్నికోట్ల రూపాయలు స్టేటుగవర్నమెంటు ఖర్చు పెట్టినా, 20 కోట్ల రూపాయలతో వైజాగ్‌లో పెట్టడం జరిగింది. ఎక్కువ మొత్తం హైదరాబాద్‌లో పెట్టడం జరిగింది. రాయలసీమ జిల్లాలలో ఒక పరిశ్రమకూడ పెట్టిన పాపాన పోలేదని చెప్పకతప్పదు. అటువంటి ప్రాంతాలలో అభివృద్ధి తీసుకురావాలంటే అక్కడ స్థానికంగా దొరికే ముడిపదార్థాలతోనే కాకుండా, యితర ప్రాంతాల నుంచి ముడి పదార్థాలు తెచ్చుకొనియినా అక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి అవకాశాలు కల్పించాలి. ఇప్పుడు కోచ్ ఫ్యాక్టరీ తీసుకోండి. ఎక్కడనుంచో ముడిపదార్థాలు తెస్తారు. మద్రాసులో అంతా డెవలప్ చేస్తున్నారు. వేలాదివేల మందికి పని కల్పిస్తున్నారు. మన ప్రభుత్వం దానికి ఎందుకు పూనుకోలేదు? కొన్ని కుటీర పరిశ్రమలు పెట్టారు. ఖాండేడ్ క్లాత్ పరిశ్రమ అనేది కాడిపత్రిలో పెట్టారు. అక్కడ 20 మంది పనిచేస్తున్నారు. ప్రభుత్వం పెట్టినటువంటి పరిశ్రమలో యింతో అంతో లాభం చూపెడుతున్న చిన్నకుటీర పరిశ్రమ అయితే వారికి నెలసరి కూలీ, జీతం యివ్వడం లేదు. కేంద్రప్రభుత్వం యిస్తున్నడబ్బు మానివేశారని వాటిని నిలువుదల చేయడానికి ప్రభుత్వం పూనుకొన్నది. పైలట్ ప్లాంటులో పెట్టిన పరిశ్రమలను ఆపుదల చేయడానికి వారిని రిక్రూటు చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినది. ఈ మధ్యనే మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. మనకు పెద్ద పరిశ్రమలే కాకుండా, గాంధిగారు చెప్పినట్లు గ్రామంలో ఉండేవారికి వ్యవసాయంపైన ఆధారపడినటువంటి కూలీలకు అధికంగా పని కల్పించాలంటే గృహపరిశ్రమలు. చిన్నపరిశ్రమలు పెట్టకతప్పదు. వాటిని పెట్టడానికి ప్రభుత్వం ఏమి చేస్తుంది, ఏమిచేస్తున్నది అనేది అర్థం కాకుండా యున్నది. తగిన శ్రద్ధ అటువంటి ప్రాంతాలకు తీసుకోవడంలేదని చెప్పకతప్పదు. కేవలం సెంట్రల్ గవర్నమెంటుమీద కంప్లయింట్ చేయవలసిన అవసరం ఉన్నది. చేయకతప్పనటువంటి పరిస్థితి. చీఫ్ మినిస్టరుగాని, స్మాల్ స్కేల్ యిండస్ట్రీస్ మినిస్టరుగాని యివన్నీ ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ మధ్య మంత్రిగారు మా జిల్లాకు వచ్చినప్పుడు వెనుకబడిన ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు పరిశ్రమల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపెడతామని చెప్పడం జరిగింది. ఏ విధమైనటువంటి ఇన్‌సెంటివ్ యిస్తారు. ఇంతకముందు సైజామ్ గవర్నమెంటు ఉన్నప్పుడు ఆల్విన్ ఫ్యాక్టరీ, షుగర్ ఫ్యాక్టరీ యివన్నీ ప్రభుత్వరంగంలో స్థాపనచేశారు. డ్రౌట్ అఫెక్టెడ్ ఏరియాస్‌లో, బాక్‌వర్డ్ ఏరియాస్‌లో ప్రభుత్వం పూనుకొని ప్రభుత్వం పైలట్ ప్లాంట్స్‌గా అక్కడ పెట్టి అది సక్సస్‌ఫుల్‌గా రన్‌చేసి నడపడలచుకోక పోయినప్పుడు ప్రైవేటు పరిశ్రమ

దారులకు, యితరులకు అప్పజెప్పండి. ఆ రకంగా అయితేనే వెనుకబడిన ప్రాంతాలలో కరువు కాటకాలకు నిలయమైన ప్రాంతాలలో పరిశ్రమలు స్థాపించడానికి వీలు అవుతుంది. గాని మేము బొంబాయినుంచి కలకత్తానుంచి పరిశ్రమపేత్తలను రమ్మంటున్నాము. డబ్బు పెట్టమంటున్నాము. వాళ్లే పెట్టడం లేదు. ఇంకా సౌకర్యాలు కావాలి అంటారు అని కుంటిసాకులు చెప్పడంలో అర్థంలేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయడం లేదని అనకతప్పదు. ప్రభుత్వం ఎందుకు పెట్టరు? పెట్టి నడపండి. లాభదాయకంగా చూపెట్టండి, దానికి అవకాశాలు చూపెట్టండి. అప్పుడు ప్రైవేట్ పరిశ్రమ దారులు ముందుకు రావడానికి సిద్ధపడతారు. ఆ కాండమునకంతా మీరు పూనుకోకుండా ఎవరో రావడంలేదు, ఎవరో చేయడంలేదు అని ఎవరిపైనో నింద లు వేయడం యిది చాల దుర్మార్గం అని చెప్పకతప్పదు. నడుపుతున్నటువంటి చిన్న పరిశ్రమలు, అతి, అతి 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నడిపేటటువంటి పరిశ్రమలలో వాటికి నెలసరి జీతాలు యిచ్చేదానికి మన స్టేట్ గవర్నమెంటు సిద్ధపడకపోయినట్లయితే, సెంట్రల్ గవర్నమెంటు యివ్వడంలేదు మేము మానివేస్తాము అనే దీనావస్థతో చెప్పుకొనే గతి స్టేట్ గవర్నమెంటుకు పట్టింది అంటే ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి చేస్తుంది అటువంటి ప్రాంతాలలో, న్యాయం కలుగజేస్తుందనే విశ్వాసం మాబోటి వారికి లేకుండా పోతున్నది. కనుక ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకొని ఆ రకంగా ప్రోత్సాహం కలుగజేసి స్థానికంగా కాపిటల్ రావడానికి వీలు ఉంటే మంచిది లేనప్పుడు ప్రభుత్వం పూనుకోవాలి. కొన్ని సంవత్సరాలు నడపాలి. లాభదాయకంగా యున్నది అని నిరూపణ చేసిన తరువాత యితర ప్రైవేటు రంగంలో అంతా నడపడానికి పూనుకుంటారు. మా ప్రాంతంలో కరువు కాటకాలు వచ్చినప్పుడు ఖాదీ పరిశ్రమ ఒక్కటే మమ్మల్ని కరువు నుంచి రక్షిస్తూ వచ్చినది. ఖద్దరు పరిశ్రమలో నేను చాల సంవత్సరములు పనిచేశాను. రోజుకు పావలా, అర్థ, ముప్పావలా మారు మూల కుగ్రామంలో ఉండే ముసలమ్మ సంపాదించుకొనే అవకాశం ఉండేది. ఈవాడు దౌర్భాగ్య స్థితి ఏమంటే ఖాదీ పరిశ్రమ కేంద్రాలన్నిటిని నడపడం మానివేయడం జరిగింది. ప్రభుత్వం నడిపే పరిశ్రమలలో లాభంలేదు అనే కారణంచేత వాటన్నిటిని మూసివేసినట్లయితే వ్యవసాయం నుంచి జీవనోపాధి చేసుకోడానికి వీలులేకపోయింది. పోటీ పరిశ్రమలలో పని కల్పించే నాధుడు లేకపోయారు. వాళ్ల దీనావస్థ ఏ రకంగా ఉంటుందో మీరు ఆలోచన చేయండి. నేను ఒకటే మంత్రిగారికి చెపుతున్నాను, అనంతపురం మీటింగ్‌లో కోటా ఎవరైనా దుర్వినియోగం చేసినట్లయితే వారిమీద చాల గట్టిచర్య తీసుకుంటామని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మంత్రిగారు చెప్పారు. అనంతపురం జిల్లాకు సంబంధించినంతవరకు రూరల్ ఇండస్ట్రీస్ క్రింద లోన్స్ తీసుకొన్న పెద్దమనుష్యులు ఎవరు స్టార్టు చేశారు. ఎవరు యింతవరకు ఎందుకు స్టార్టు చేయలేదు, డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు అని వారిమీద ఏమి చర్య తీసుకోబోతున్నారని మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. కనుక వాస్తవంగా చేద్దామనుకునే వారికి అవకాశం ఉండదు, ఇంతో

అంతో తీసుకొన్నవారు ఉపయోగించుకోకుండా, పరిశ్రమలు నెలకొల్పకుండా ఆ డబ్బును దుర్వినియోగం చేస్తున్న సంగతి యింతకుముందు మంత్రిగారికి తెలుసు. ఇప్పుడు ఈ మంత్రిగారి దృష్టికి నేను తీసుకువస్తున్నాను. ఈ సందర్భంలో ఒకవిషయం మాత్రం చెప్పకతప్పదు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పబ్లిక్‌ప్లాట్‌ఫారమ్స్‌పై కావలసినన్ని చల్లని కబుర్లు చెబుతూ వుంటారు. ఆశలు బ్రహ్మాండంగా కల్పిస్తారు. గతపని, పదిహేనేళ్ళఅనుభవంతో నేనీ విషయాన్ని చెబుతున్నాను. క్రియారూపంకి వచ్చినప్పుడుమాత్రం కనీసం 50% వారుచెప్పిన దానిలో చేసినట్లయితే ప్రజాభిమానం చూరగొనడానికి అవకాశం కలుగుతుంది. ఆవిధంగామాత్రం మంత్రులుచెయ్యడంలేదు. అంతే కాదు, ఇంకొక విషయంకూడా వున్నది. శాసనసభ్యులు మంత్రులు కాగానే, శాసనసభ్యులు వారిదృష్టికి ఏవిషయాలు తీసుకొన్నప్పటికీ ఆలోచిస్తాం, చూస్తాం అనేమాటతప్ప తగినశ్రద్ధ మాత్రం చూపడంలేదు. వారేదో సుపీరియరు ఆఫీసర్సుగా వ్యవహరిస్తూ వుంటారు. ప్రజానికానికి సంబంధించినంతవరకూ ఈధోరణి చాలా ప్రమాదకరమైనదని మనవిచేస్తున్నాను. కాబట్టి, మంత్రులు శాసనసభ్యులుకూడా ప్రజాప్రతినిధులే అనే దృష్టితో వారు తీసుకుపోయే సమస్యలగూర్చి సానుభూతితో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. లేకపోతే ఏసమస్యనుగూర్చి అయినా వారికి వివరించవలయునని వెడితే పనిచేస్తారో లేదో అనే భిప్రాయంలో శాసనసభ్యులు పడేస్థితి ఏర్పడింది. ఇదినేను అనుభవంతో చెబుతున్నాను, దానిపై వేరేవిధంగా భావించవద్దని చెబుతున్నాను. కాబట్టి మంత్రులు ఆదృష్టిని మానుకోవాలి. రాజకీయాలు వుండవచ్చు, గ్రూపులు వుండవచ్చు. ఆ సమస్యలను దృష్టిలోకి తీసుకొని సానుభూతితో ఆలోచించాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ) సి. హెచ్. వెంగయ్య:—అధ్యక్షా, కర్నూలు జిల్లాలోని మార్కాపురం పట్టణంలో పలకలపరిశ్రమవుంది. ఇదిమొత్తం భారతదేశంలోనే ప్రసిద్ధిచెందిన పరిశ్రమ. దానికి ప్రభుత్వం ఎలాంటి ఆదరణ చూపడంలేదు. ఇక్కడి ఫ్యాక్టరీ యజమానులు అప్పులు ఇవ్వమని కొన్నిసంవత్సరాలనుండే దరఖాస్తులుపెట్టుకుంటున్నప్పటికీ వాటిని విచారించడంగాని, లేక అక్కడవనిచేసే ఫ్యాక్టరీ కూలీలకొరకు వసతులు కల్పించమని చెప్పినప్పటి ఆవిషయంకూడా పట్టించుకొనడంలేదు. దానిపై ప్రత్యేకశ్రద్ధవహించమని ముఖ్యంగా రాయలసీమకు చెందిన పరిశ్రమలమంత్రిగారికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను. అక్కడ క్వారీస్ అన్నీకూడా private industrialists కు లీజుకు యిస్తున్నారు. దానివలన ప్రభుత్వానికి చాలనష్టమవుతున్నది. కాబట్టి ప్రభుత్వం ఆక్వారీస్‌ను స్వాధీనపరచుకుని వ్యాపారంచేస్తే చాలా బాగుంటుంది. దీనివలన యిటు ప్రభుత్వానికి, అటు పరిశ్రమలోని పనివారికి ఆర్థికంగా కూడా చాలా వుపయోగపడుతుందని నేనిసూచన చేస్తున్నాను.

పోతే, చాలా మంది సభ్యులు చెప్పారు, ముఖ్యంగా (శ్రీ) వెంకటరెడ్డి గారు చెప్పారు—మంత్రులు ఎం ఎల్. ఎస్ అందరూ కూడా వారి అసెట్స్‌ను

అతి త్వరలో బయటపెట్టడానికి ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోవాలని. నేను వారిని సమర్థిస్తూ, యిప్పటి మంత్రులు, శాసన సభ్యులేగాకుండా, స్వరాజ్యం వచ్చిన తరువాత, 1947 నుంచి శాసనసభ్యులుగా, మంత్రులుగావున్న ప్రతి ఒక్కరూ కూడా తమ అసెట్స్‌పై ఒక ప్రకటన చేయడానికి ముఖ్యమంత్రిగారు చర్యతీసుకోవాలని కోరుతున్నాను. ఇది యిట్లూ మేము చెబుతూ వుండడం, వారు పట్టించుకోక పోవడం ఎంతమాత్రం ధర్మం కాదు. వారి కోరే—మేలు మంత్రులుగా చేసిన, చేస్తున్న వారి శ్రేయస్సు కోరే యీ సలహా చెబుతున్నాను. ఇది అతిత్వరలో చేయాలని నేను ప్రత్యేకంగా విజ్ఞప్తిచేస్తున్నాను.

పోతే, యింక, మంత్రుల సంఖ్య పెంచుకున్నారు. అది ముఖ్య మంత్రిగారికి సంబంధించిన విషయం. దానిని నేను ప్రశ్నించదలచుకోలేదు. కాని, మా యిబ్బందులను కూడా యీ సందర్భంలో కొంత చెప్పాలి. ఈ హైదరాబాద్ మహా పట్టణంలో ఎక్కడ అల్‌వాల్ వంటి మారు మూల ప్రదేశాలలో మంత్రులు వుండిపోయారు. వారిలో ఒక్కరిని చూడాలంటే కూకు పది రూపాయిలు అవుతుంది. ఒక మంత్రి దర్శనం చేసుకుని రావాలంటే మాకు టాక్సీ ఖర్చు పది రూపాయిలకు తక్కువ కావడం లేదు. కాబట్టి యీ ఇరవై మొమ్మిది మంది మంత్రులకు కొత్త ఎం. ఎల్. ఏస్ హాస్టల్‌లో రెసిడెన్స్ ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా వుంటుందని నేను మనస్ఫూర్తిగా అభిప్రాయపడుతున్నాను. అది మొదటి సూచన, పోతే, రెండవది. 28,29 మంది మంత్రులు వున్నప్పుడు, వారిలో పది మంది అయినా రెగ్యులర్‌గా రోజూ సెక్రెటేరియెట్‌కు పోజరు కావాలా, వద్దా? వారి యిళ్లలో వారు కూర్చుని వ్యాపారం సాగిస్తూ వుంటే, మేము మారు మూలలో వున్న వారి యిళ్ళకు వెళ్ళి వారి దర్శనం చేసుకోవాలంటే ఎన్ని యిబ్బందులకు గురికావలసివస్తున్నదో ఒక్కసారి ఆలోచించమని చెబుతున్నాను. ఒకరికి టెలిఫోన్ చేసి, యింటికి వెళ్ళేటప్పటికి ఏదో మీటింగు వుంది వెళ్ళిపోయారు అంటారు. అందువలన, మంత్రులు పదిగంటల నుండి, అయిదు గంటలవరకు సెక్రెటేరియెట్‌లో వుండేట్లు ఏర్పాటు చేయమని ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. చాలా మంది శాసనసభ్యులు యీ విషయంలో బాధపడుతున్నారు. ఏదో నేను విమర్శిస్తున్నాననే దృష్టితో గాకుండా, నిజంగా మేము పడుతున్న బాధను అర్థం చేసుకోవలసినదిగా కోరుతున్నాను. హెడ్ క్వార్టర్స్‌లో వుండి కూడా మంత్రులు సెక్రెటేరియెట్‌కు పోజరుకావలసిన అవసరం లేదా అని నేను అడుగుతున్నాను.

(శ్రీ జి. సి. వెంకన్న:—మంత్రులంతా సెక్రెటేరియట్‌కు వస్తున్నారు.

(శ్రీ సి. హెచ్. వెంగయ్య:—అదేగాక, యింకొక ముఖ్యమైన సూచన కూడా వున్నది. ఈ మంత్రులు టూర్స్ రద్దుచేసుకుంటే చాలా మంచిదని నేను అనుకుంటున్నాను. వారి టూర్స్‌వలన బత్తాలు ఎక్కువఅవుతున్నదనే ఉద్దేశ్యంతో నేనే విషయం చెప్పడంలేదు. దీనివలన పరిపాలన ఏవిధంగా స్తంభించిపోతున్నదో గమనించమని, ఆ దృష్టితో ఆలోచించమని చెబుతున్నాను. ఎక్కడకు వెళ్లాలన్నా

కర్నూలు ఒక గేట్ వే అయిపోయింది. తిరుపతి వెళ్లాలన్నా, శ్రీశైలం వెళ్ళాలన్నా, ఇరవై తొమ్మిది మంది మంత్రులలో రోజుకు ఒకరైనా అక్కడ దిగుతూ ఉంటారు. అందువలన అక్కడ కలెక్టరు, డిప్యూటీ కలెక్టరు, యితర అఫిషియల్స్ ఎవరూ కూడా తమ నార్మల్ డూటీస్‌కు ఎటెండ్ కావడానికి వీలులేకపోతున్నది. మంత్రులు వెళ్ళినప్పుడు విధిగా యీ ఆఫీసర్సు వారిని ఎటెండ్ చేయాలంటారు. జిల్లాకలెక్టరు వారి టూర్స్‌ను కాన్సిల్ చేసుకుని మంత్రుల దర్శనం చేసుకోవలసి వస్తున్నది. ఈవిధమైన పరుగు పెట్టడంతో జిల్లా పరిపాలన ఎంతగా స్తంభించిపోతున్నదో ఆలోచించండి. అందువలన, మంత్రులు టూర్స్ మానుకొని, వారు చేయదలచుకున్న మహాకార్యాలేవో హైదరాబాదులోనుండే చేయవచ్చును. అట్లాగే మంత్రులంతా సక్రమంగా సెక్రటేరియట్‌కు వారము కావాలి. మీ ఆఫీసర్సును పిలిచి, మీ సబ్జెక్టును క్షుణంగా తెలుసుకని, ప్రజలకు యిక్కడనుండే మీరు చేయదలచుకున్న పదుపాయాయి చేయడానికి అవకాశమున్నది. మంత్రులందరికీ నేనివిజ్ఞప్తి చేస్తున్నాను. ఈ టూర్స్‌వలన చాలా ప్రమాదమున్నది. అట్లాగే, యీ టూర్సేగాకుండా, మంత్రులు యీ విందులు, ఊరేగింపులు ఫౌండేషన్ స్టోన్స్ వేయడాలు యివన్నీ విరమించుకుంటే బాగుంటుందేమో. మంత్రులను తీసుకువస్తున్నామని అక్కడ ప్రచారం చేయడం, వచ్చిన తరువాత వారి కారుచుట్టూ తిరగడానికే వారికి సమయమంతా అయిపోవడం, జరుగుతుంది. చివరకు ప్రజలనెత్తిపై చేతులు పెట్టడం జరుగుతున్నది. అందువలన యీ విషయాలను తీవ్రంగా ఆలోచించమని చెబుతున్నాను. ఇది మీ చేతిలో పని. మన ఆర్థికపరిస్థితి బాగుండనప్పుడు యివన్నీ పెట్టుకోవడం మంచిది కాదు. మంత్రుల పర్యటనలవల్ల దుష్పలితాలు కలుగుతున్నాయి. గ్రామాలలో విందులు, వినోదాలూ అంగీకరించకోకండని నేను మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎ. సి. బి. గురించి ఇందులో ఫిగర్స్ యిచ్చారు. సంవత్సరానికి 18 20 కేసులు పట్టుకున్నట్లు చెబుతున్నారు. కాని ఇది వేలసంఖ్యలో వుంటే చాలా బాగుంటుంది. ఎ. సి. బి. వారు కష్టపడి పట్టుకుంటున్నారు కాని వారు మాత్రం సులభంగా తప్పించుకోవడం జరుగుతోంది. ఎ. బి. సి. లో కరప్టు ఆఫీసర్సు ఉన్నారని నేను అనను కాని వారు ఒకసారి ఒక ఆఫీసరును పట్టుకున్న తరువాత వారు చాలా బాధపడుతున్నారు, ప్రతి కేసులోకూడా పైనుంచి ఇంటర్ ఫియరెన్సు వుంటోంది అంటున్నారు. అట్లా ఇంటర్ ఫియరెన్సు లేకుండా, ఇప్పుడున్న కంబర్సం ప్రొసీజరును సింప్లిఫై చేయాలని కోరుతున్నాను. ఎవరైనా ఒకసారి దొరికిన తరువాత యిక తప్పించుకోకుండా వుండేటట్లు రూల్సు మోడిఫై చేయాలని విజ్ఞప్తి చేస్తూ, మీకు నమస్కారాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు :—ఆధ్యక్షా, ఈ హెడ్స్ ఆఫ్ స్టేట్ గురించి మొట్ట మొదట కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. అన్నింటికంటె మొదటి దియిటివల జరిగిన కాబినెట్ ఎక్స్‌పాన్షన్. దీనివల్ల ప్రజలు ఏమి అనుకుంటున్నారో జాగ్రతగా చూడాలి. మన బడ్జటులో కేవలం యీ మంత్రులపైన పెట్టుతున్న ఖర్చు 18 లక్షలకు పెరిగింది. ఏ కారణాలవల్ల కాబినెట్ ఎక్స్‌పాన్షన్ చేయ

వలసివచ్చిందో అందరికీ తెలిసినదే. ఇప్పుడు నేను దానిని గురించి చెప్పదలచుకోలేదు. ఈవేళ మన రాష్ట్రంలో కొన్ని కొన్ని డిపార్టుమెంటులలో సరైన జీతాలు యివ్వలేనప్పుడు, పైగా మరి పొల్టు సెంటర్సుకు ఎండులు యివ్వలేనప్పుడు అత్యవసరమైన ఖర్చులకు డబ్బు లేదని అనుకుంటున్న సందర్భంలో యీ విధమైన ఎక్స్‌పాన్షన్ చేసి ప్రజలపైన అదనపుభారం చేయడం సమంజసమేనా అని నా మొదటి ప్రశ్న. ఇంతటి అంతు పెద్ద బిజినసుమేంటంటే ఈ స్టేటు అడ్మినిస్ట్రేషను వున్నది. మంత్రులు వస్తుంటారు, పోతుంటారు. మంత్రిపర్గాలు వస్తూవుంటాయి. పోతూవుంటాయి పొలిటికల్ కాంప్లెక్షన్స్ కూడా మారుతూవుంటాయి. కాని స్టేట్ అడ్మినిస్ట్రేషనుమాత్రం శాశ్వతంగా నడిచే ఒక వ్యవస్థ. ఈ వ్యవస్థ యీనాడు ఏ పద్ధతిలోవున్నది అనేది జాగ్రత్తగా చూడవలసిన అవసరం వున్నది. ఏదేశంలో అయినా ప్రభుత్వం చేసిన సూత్రీకరణలు, పాలసీ డెసిషనులు అమలు జరిగేది సరైన పరిపాలనాయంత్రాంగం వున్నప్పుడే అమలు జరుగుతాయి కాని లేకపోతే జరగవు. ఈ 20 ఏండ్లలో మన దేశ పరిస్థితులకు అనుగుణ్యమైన పాలసీలను అమలు చేయడానికి కావలసిన యంత్రాంగం మనం ఏర్పాటు చేయగలిగామా లేదా అనేది ఒకసారి జాగ్రత్తగా యోచన చేసుకుంటే ప్రజాస్వామిక వర్పస్ ఇంత వరకూసాధించలేకపోయామనేది నిర్వివాదమైనవిషయం. Are we able to make atleast a dent in the armoury of Bureaucracy, Sir? జాగ్రత్తగా యోచన చేస్తే ప్రోగ్రెస్‌కు ఎవ్వరైతే వ్యతిరేకంగా వుంటారో, సంస్కరణలకు ఎవరైతే వ్యతిరేకంగా వుంటారో, ఎవరైతే ఆ సంస్కరణలు ఎంత చిన్నవైనప్పటికీ కూడా అమలు జరపరో అటువంటివారినే పరిపాలనలో ఇంతవరకూ కంటిన్యూ చేస్తూ వుంటే, వారినే కీలక స్థానాలలో వుంచుకూ వుంటే ఇంక ఏవిధంగా మనం మార్చ తేగలమని అడుగుతున్నాను. పేయి ఎరాలున్న భూస్వామిని యీనాడు అత్యున్నతమైన స్థానంలో కూర్చోపెట్టి సీలింగు యాక్టు అమలు చేయవయ్యా అంటే అమలు జరుగుతుందా? ఏమాత్రం కామన్ సెన్స్‌తో ఆలోచించినప్పటికీ, పరిస్థితులకు అనుగుణ్యమైన యీ సంస్కరణలను అమలుజరపగలరన్న కాన్ఫిడెన్సు వున్నవారినే అక్కడ వేస్తే తప్ప మనీస విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చలేకపోతాము అనేది నిర్వివాదం. మనం అటువంటి బేసిక్ మార్పు తీసుకురాలేకపోయాము. ఇంక, కరప్షను విషయం వుంది. దీనిని గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? ఇది పెచ్చుతున్నదా. తగ్గుతున్నదా అని చూచి ప్రజలంతా దీనిని గురించి ఒక వర్డిక్టు యిస్తున్నారు. క్రిందివారినుంచి పైవారివరకూ కూడా మొత్తం ప్రజలంతా కూడా భావిస్తున్నది ఏమంటే రోజురోజుకూయీ కరప్షను పెరిగిపోతున్నది అని రిజిస్టారు ఆఫీసు దగ్గరనుంచి పైవరకూ కూడా ఒకే పద్ధతిలో రోజురోజుకూ పెరగడం జరుగుతున్నది కాని తగ్గడం జరగడంలేదు. నేను ఇలా అంటున్నానని మొత్తం మనరాష్ట్రంలో, మన దేశంలోవున్న ఉద్యోగస్థులంతా చెడిపోయారనికాని, వీరందరూ కరప్టు అనికాని కాదు. చాలామంది చాలా మంచివారు. జాగ్రత్తగా పని చేసేవారు; ఉత్సాహవంతులు, సమర్థులు కూడా వున్నారు. ఇందులో ఏవిధమైన ఆక్షేపణ కూడా లేదు. కాని, టోటల్‌గా తీసుకున్నప్పుడు ప్రజలలో వున్న అభిప్రాయం ఏమిటి? పైరవీకారు వెడితే

తండా చేస్తే ఏ పని అయినా జరుపుకో వచ్చుననే భావం [illegible] వున్నదో లేదో తమరు ఒకసారి యోచించండి. ఇందులో కొంత ఎగ్జాగరేషను వుంటే వుండ వచ్చు. కాని ఇటువంటివి వుంటున్నాయని అనుభవంలో తెలుస్తున్నది. మొన్న నే స్టేటులో పోలీసు డిపార్టుమెంటులో అత్యున్నతమైన అధికారి ఐ. జి. పి. మీద వచ్చిన ఉపంతం మనం చూసాము. ఎంతకాలంనుంచో ఇది జరుగుతున్నదని వింటున్నాము. సి. బి ఐ. ప్రోబుకు వెళ్ళింది. ఆ తరువాత ఏ మవుతుందో చెప్పలేము. ఉన్నతమైన స్థానంలో ఒక కరప్టు ఆఫీసరు వుంటే జరిగే ప్రమాదం రాష్ట్రమంతటికీ జరుగుతుంది. ఒక తాలూకా ఆఫీసులో ఒక గుమాస్తా ఇటువంటి పనిచేస్తే దాని ప్రభావం వానికి లిమిటెడ్ స్కోపే వుంటుంది. అందువల్ల ఉన్నత మైన స్థానంలో వున్నవారిమీద కంప్లయింట్సు వచ్చినప్పుడు సత్వరమే తగిన చర్య తీసుకోకపోతే లాభం ఏమిటి? ఎ. సి. బి. పెట్టాము. 9 మంది ఎన్. జి. ఓ.లను డిస్మిస్ చేశాము అని చెప్పారు. వాస్తవమే. ఇందులో ఒక కేసు విషయం స్వయంగా నేను ఎరుగుదును. ఒక డిపార్టుమెంటులో ఒక ఉద్యోగస్థుడు మూడవ క్లాసుతో ప్రయాణం చేసి ఫస్ట్ క్లాస్ టి. ఎ. పుచ్చుకున్నాడనే కారణం పైన డిస్మిస్ చేశారు. నాకు సంతోషమే. చర్య తీసుకున్నందుకు, కాని, ఇదే స్టాండర్డ్సు పై ఆఫీసరులపై కంప్లయింట్సు వస్తున్నప్పుడు, అసెంబ్లీలోగాని, బయట గాని తీవ్రమైన ఆరోపణలు వస్తున్నప్పుడు వారిమీద అ మలు జరుపుతున్నారా అని అడుగుతున్నాను. కొందరు పెద్ద ఆఫీసరుగురించి ఒక విషయం చెబుతాను. మన రాష్ట్రంలో ఒక అత్యున్నతమైన ఉద్యోగస్థునిపైన గత పదేండ్లుగా ప్రజలు పిటిషనులు పెట్టుతూనే భాతరు చేయడంలేదు. ఎన్ని పిటిషనులు పెట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వం గాని నిద్రపోయి కూర్చుని, ఎంక్వయిరీ కూడా చేయకుండా వుండడానికి కారణం ఏమిటి? నేను చెప్పిన ఉద్యోగస్థుని దృష్టిలో పెట్టుకొని పరైన విచారణచేసి, ఇది తప్పా, రైటా అనేది ఎం దుకు తేల్చరు? C. B. I. Probe చేయవచ్చుకదా! ఒక్కరు కాదు, పదిమంది శాసనసభ్యులు అనేకసార్లు యీ శాసనసభలో ప్రమాదకరమైన అ రో ప ణ లు చేస్తుంటే ఏమి లేదని బుకాయించి కూర్చుంటే ఏమి అనుకోవాలి? అటువంటి పెద్ద ఆఫీసరులపైన ఏమైనా వస్తే ప్రభుత్వం ఎంక్వయిరీ చేయకపోవడమే కాదు, వారికి ప్రమోషనులుకూడా యిస్తున్నారు. దీనిపైన ప్రజలలో వచ్చే అభి ప్రాయం ఏమిటి? రెవన్యూబోర్డులోవున్న ఒక ఉన్నతాధికారి ఎస్టేటు బంజరు లన్నీ కాజేశాడని అనేకమైన దళులతో, రుజువులతో పిటిషనులు పెట్టుతూవుంటే వారినే తీసుకువచ్చి చీఫ్ సెక్రటరీగా ప్రమోషను యిస్తే యీ ప్రభుత్వ స్టాండర్డ్సు గురించి ప్రజలు ఏమను కోవాలి?

మన చీఫ్ సెక్రటరీ గారికి సంబంధించి నా పద్ద ఫాక్ట్సు ఫిగర్సు ఉన్నాయి. వారికి నాకు వ్యక్తిగతమైన లావాదేవీలు కాని ద్వేషం కాని లేదు. వారిపై పది సంవ త్సరాలుగా అనేకమైన కాగితాలు వస్తున్నాయి. మాకు కూడా వస్తున్నాయి. వాటిని వెరిఫై చేశాము. ప్రైమా ఫేసీ కేసు ఉందని మాకు సంతృప్తి కలిగింది. మేము స్పీకరు గారితో కూడా సలహా చేశాము ఇటువంటి ముఖ్యమైన విషయా లుంటే నా ఛాంబరులో ఇవ్వండి, నేను తప్పనిసరిగా పోర్బ్ చేయించడానికి—

శ్రీ ఎమ్.వి.ఎస్. సుబ్బరాజు (కొత్తపేట) :-శాసన సభలో శాసన సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులపై ఆరోపణలు చేయడం సమంజసం కాదనుకుంటాను. స్పెసిఫిక్‌గా ఏమైనా ఆరోపణలుంటే ప్రభుత్వానికి మెమొరాండం ఇవ్వవచ్చును. పరిశీలన చేయవచ్చును అధికారం దుర్వినియోగం చేసాడనే అభిప్రాయం వస్తే శిక్ష విధించవచ్చును. మనం చేసే ఆరోపణలకు సమాధానం చెప్పుకోడానికి వారు ఇక్కడ ఉండరు. ఇదివరలో గోవిందరావుగారు ఇటువంటి ఆరోపణలు చేయడం. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడం జరిగింది.

Mr. Deputy Speaker :-It is his observation. Let the Minister say.

శ్రీ ఎమ్ వి. ఎస్. సుబ్బరాజు :—గవర్నమెంట్ ఉద్యోగిపై ఆరోపణలు వేరుపెట్టి చేస్తుంటే సగ్వీనెన్స్‌లో డిమోరలైజేషను వస్తుందనే విషయం ఆలోచించకపోతే ఎట్లా ? మనం ఇక్కడ ఏమి అన్నా వారికి సమాధానం చెప్పుకునే అవకాశం ఉండదు కదా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—గవర్నమెంటు ఉంది కదా.

శ్రీ కె. గోవిందరావు :—వారు చెప్పింది నిజమే. కాని ఆఫీసర్లు ఇక్కడ ఎట్లా ఉంటారు ? ఉండరు ఏదైనా కరప్షను విషయం వచ్చినప్పుడు పది సంవత్సరాలుగా గోల చెడుతుంటే ఏ రకమైన ఇన్‌క్వయిరీ చేయకపోతే మార్గం ఏమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—స్పీకరు గారు ఏదో చెప్పారని చెబుతున్నారు కదా. అది చెప్పండి.

శ్రీ కె. గోవిందరావు :—చెబుతాను. ఇంతకుముందు యూ సమస్య రైజ్ చేస్తే నేను లేనప్పుడు ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు—ఎవరో అమ్ముకుంటే ఎవరో కొనుక్కున్నారు, పట్టా ఇచ్చాము అన్నారు. నా వద్ద ఈ రోజున డాక్యుమెంట్సు వున్నాయి. ఎదో స్పీవలస్‌గా ఎవరినో టార్నిష్ చేయాలని చెబుతున్నది కాదు. ఇక్కడ 78 ఎకరాలు ఆయన సిస్టర్ ఇన్ లాకు అమ్మితే రిజెన్యూ బోర్డు పట్టా ఇచ్చింది. I have got documents here, Sir. ఇది ఏదో బాధ్యత లేకుండా చెబుతున్న విషయం కాదు. ఇదంతా స్పీకరు గారితో మాట్లాడితే వారిచ్చిన సలహా ఏమిటంటే ఛాంబరులో తమకు ఇచ్చినట్లయితే ప్రోబ్ చేయిస్తామని చెప్పారు. ఆయన సూచన మేరకు చేస్తున్నాము. కాని అదే పదవిలో ఆయన కొనసాగుతుంటే సాక్ష్యం ఇవ్వడానికి కూడా ఎవరూ ముందుకు రారు. ఆయన ఈ రాష్ట్రంలో ఉండగా సాధ్యం కాదు కాబట్టి ఆయనను మరొక రాష్ట్రానికైనా పంపించి ఇన్‌క్వయిరీ చేయిస్తే తప్ప ఎవరూ సాక్ష్యానికి కూడా రారు. దీనికే మాకు ఎంతో కష్టమైపోయింది. సంతకం పెట్టడానికి కూడా ముందుకు రారు. ఈ విషయాన్ని పూర్తిగా సి. బి. ఐ. పోలీసుకు రిఫర్ చేస్తే ఆయనకు న్యాయం జరుగుతుంది. దేశానికి న్యాయం చేసినట్లు అవుతుంది. పరిశ్రమల గురించి కూడా కొంచెం చెప్పి ముగిస్తాను, విశాఖపట్నం స్టీలు ప్లాంటు

గురించి ఊరికే చెప్పడం కాకుండా సీరియస్‌గా ఆలోచించాలి. ఐరన ఉక్కు కర్మాగారం భారతదేశంలో ఎక్కడైనా నెలకొల్పితే విశాఖపట్నంలోనే ఉంటుందని మఖ్యమంత్రిగారు చెప్పారు. రా మెటీరియల్ ఉన్నా లేకపోయినా ఫీడ్ లాడ్ వున్నా లేకపోయినా, నీరున్నా లేకపోయినా, మద్రాసు వారు సేలంలో కట్టుకుంటామని ధైర్యం చెబుతున్నారు మనం వస్తే మనకే వస్తుందని ఆత్మసంతృప్తి చెందుతున్నాము. దీనివల్ల ప్రయోజనం ఏమిటి? పబ్లిక్ సెక్టరు అండర్ టేకింగ్స్ గురించి ఒక మాట చెప్పాలి. అవి సరిగా నడవడం లేదని నష్టం వస్తున్నదని ఉంచకుండా కొన్ని యూనిట్లు అప్పగిస్తున్నాము. ఇప్పుడు కూడా నష్టాలు వస్తున్నాయి. అందుకు అనేక కారణాలుండవచ్చును. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే ప్రజలలో పబ్లిక్ సెక్టరువల్ల ప్రయోజనంలేదనే అభిప్రాయం రాకపోదు. కాక వాటిని ప్రవేటు వారికి అప్పగించాలని ఇటువైపు కూర్చున్న వారు చెప్పడానికి దోహదం ఇచ్చిన వారం అవుతాము. మంచి ఆఫీసర్లను జనరల్ మానేజర్లుగా వేయాలి. పబ్లిక్ సెక్టరు అండర్ టేకింగ్సుకు ఒక స్టాట్యూటరీ కమిటీ వేసి వారి ఇబ్బందులు చూసి వివరంగా పరిశీలన చేయిస్తే తప్ప బాగుపడడం కష్టం అని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య :—అధ్యక్షా! పరిశ్రమలకు సంబంధించినంతవరకు ఆంధ్రదేశం చాలా వెనుకబడి ఉందనీ ఉన్న పరిశ్రమలు కూడా వివిధ జిల్లాలలో ఉండకుండా ఎక్కడో ఒకటి రెండుచోట్ల కేంద్రీకరింపబడి ఉన్నాయని అందరు చెబుతున్న విషయమే. భారతదేశం మొత్తంమీద బెంగాలు, మద్రాసు, గుజరాతు, మహారాష్ట్రలలో మాత్రమే పరిశ్రమలకు కేంద్రప్రభుత్వం బాగా కేంద్రీకరణ చేసినది. ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు బిస్కట్టు ముక్కలు ఇచ్చినట్లు ఏవో కొంచెం ఇచ్చి పైకి అభివృద్ధి చేస్తున్నామని చెప్పడం జరుగుతోంది. ఈ డిమాండ్సకు సంబంధించి రమారమి 8 రకాలైన పరిశ్రమలు వస్తాయని చెప్పారు. క్రింద చదివితే పచ్చినట్లు కనపడడంలేదు. సెక్రటరీలు కన్‌ఫ్యూజ్ చేయడానికి ప్రయత్నిస్తారో, మంత్రిగారు వాటికి ఎట్లా సంతకం పెట్టారో తెలియదు. ఈ సభను గందరగోళం చేసే పరిస్థితి అని చెబుతున్నాను. రెండు మూడు చదివి వినిపిస్తాను. టెలికమ్యూనికేషను కేబుల్ ఫాక్టరీ గురించి చెబుతూ ఈ విషయంలో అంతిమ నిర్ణయం తీసుకోడానికి ముందుగా ప్రస్తుత ఆర్థిక పరిస్థితి మున్నగువాటిని పరిశీలించవలసి ఉంటుందని కేంద్రప్రభుత్వం ఇటీవల తెలియచేసింది అని ఉంది. నిన్న మంత్రిగారు చెబుతూ వచ్చేస్తుందని చెబుతున్నారు. భారత ఎలక్ట్రానిక్ యూనిట్ గురించి చెబుతూ భారతప్రభుత్వం యొక్క అంతిమ నిర్ణయం కోసం ఎదురుచూడబడుతుంది అన్నారు. దీనిని బట్టి ఇవన్నీ వచ్చేస్తాయని తెలేక్కయడం సరిగా లేదు. మొన్న జరిగిన చర్చలో విశాఖపట్నంలో ఉక్కుకర్మాగారం తప్పకుండా వస్తుంది అన్నట్లు చూపించారు. ఈ డిమాండులో అది చాలా చిన్నదైపోయిందంటే ఏమీలేకుండా పోయిందన్నమాట. పార్టు 8లో ఐటెం 8గా ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై మెలగుతున్నట్లు ఉంది తప్ప ఆంధ్రరాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేకంగా చేస్తున్నది

లేదు. మొదట విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం గురించి అమెరికన్ కన్సోర్షియంవారు ఇప్పటము తరువాత బ్రహ్మానందరెడ్డిగారు విశాఖ రావడము జరిగింది. ఒకప్రక్క 12 పీనుగులు శ్మశానంలో తగలబడుతూంటే ముఖ్యమంత్రి గారు అమృతరావు నారింజరసం తెచ్చి వెయ్యి ఎల్లుండి ప్రధానమంత్రి ఉక్కు ఫాక్టరీ గురించి ప్రకటన చేస్తారని పబ్లిక్‌గా ప్రకటించారు. అటువంటప్పుడు ఇప్పుడు ఏమి చెప్పినా వస్తుందనే నమ్మకం కలుగదు. అందుచేత స్టీలుగవ ప్లానులో ఎన్ని పరిశ్రమలు ఏస్తారో తెలియదు. ఇంకు పరిశ్రమ విశాఖపట్టణం దగ్గర వస్తుందన్నారు. మొన్న చెప్పిన సమాధానంగాని యిందులో వ్రాసిన సమాచారంగాని చూస్తే ఇంకు ఫ్యాక్టరీ పోలీస్ గవర్నమెంటు తరపున వచ్చి చూసి ఆలోచించి చెబుతుందని ఉంది. గట్టిగా చెప్పే స్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. కేంద్రప్రభుత్వానికి మనమీద దయతక్కువ. ప్రధానంగా ఆంధ్రరాష్ట్రాన్ని వ్యవసాయంగా ఉంచడానికి కేంద్రప్రభుత్వం తలపెట్టింది. ఆంధ్రరాష్ట్రంలో ఖనిజసంపద ఉన్నప్పుడు అది సమాజానికి ఉపయోగపడడానికి ఆంధ్రరాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిచేయడానికి కేంద్రానికి ప్రత్యేక శ్రద్ధ లేదని ప్రత్యేకంగా కనిపిస్తున్నది. ఉన్న పరిశ్రమలనైనా కనీసం జాగుచేసుకోవాలి. మన రాష్ట్రంలో పబ్లిక్ సెక్టారులో ఉన్న పరిశ్రమలను బిర్లాలాంటివారికి అమ్ముతున్నారు. రెండవ ప్రక్క శాసనసభలో చూస్తే బ్యాంక్స్ జాతీయకరణ, సోషలిజం అని మాటలు చెబుతున్నారు. బిర్లాకు జాకట్టు పెడుతున్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వానికి సోషలిజం మీద నమ్మకం లేదు. రెండవ ప్రక్క బ్యాంకుల జాతీయకరణ మీద నమ్మకం లేదు. పరిస్థితులను బట్టి ఆనవలసివస్తున్నది తప్ప అంతకుమించి లేదు ఏ దేశమైనా అభివృద్ధి కావాలంటే పరిశ్రమలు కొంతమంది చేతులలో గుత్తాధికారం ఉన్నంతకాలం దేశఖపివ్యత్తు వారిమీద ఆధారపడి ఉంటుంది అని మనకు తెలుసును. అందుచేత యిప్పటికైనా సరే జాతీయం చేసిన పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి పెద్ద పెద్ద ఆఫీసర్లను వేస్తున్నారు. పెద్దపెద్ద ఆలోచనా విధానం చవిచూసిన వారినే పెట్టారు. వారు బ్రిటిషువారి హయాం నుంచి ఉన్నవారు. వారిపలన పబ్లిక్ సెక్టారుకి పెద్ద సున్నాలు పెట్టే అవకాశం ఉంది. అనుభవం ఉన్నవారు ఉన్నప్పుడు వారిని వేసి ముందుకు తీసుకునివెళ్ళే కృషి ప్రభుత్వానికి లేదు. ఆర్.టి.సి పరిస్థితి చూడండి. మంచి ఆఫీసరు పబ్లిక్ సెక్టారులో అభివృద్ధి చేద్దామనుకుంటే వారిని బయటకు పెట్టి వేస్తున్నారు. ఆర్.టి.సి. పరిస్థితి అదేవిధముగా కనిపిస్తున్నది. మనదేశం అభివృద్ధి కావాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. చిన్న పరిశ్రమలు ఉన్నాయి. చాలా స్థాపిస్తున్నారు అని మంత్రిగారు యిందులో లిస్టు యిచ్చారు. చిన్న పరిశ్రమలు తయారుచేసిన సరుకుకి గ్యారంటీ లేదు. కొన్ని పరిశ్రమలు మూతపడుతున్నాయి. దీని విషయంలో ప్రభుత్వం యిప్పటికయినా సరే వాటికి కావలసిన మార్కెటింగు సౌకర్యం కలిగించడానికి ప్రభుత్వం పూనుకోవడం చాలా అవసరం అని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. విశాఖపట్టణంలో భారత పెట్రో ప్లేట్స్ ఉంది. అక్కడ ఉద్యోగాలనీ రాష్ట్రేతరులకే యిస్తున్నారు అక్కడ ఎంతోమంది చదువుకున్నవారు మన రాష్ట్రంవారు

ఉన్నారు. వారికి పనులు దొరకడంలేదు అని ఎన్నోసార్లు చెప్పాము. మన రాష్ట్రంలో చదువరులకు పని కల్పించడానికి యిక్కడ వీర్పరచిన పరిశ్రమలలో అవకాశం యివ్వకపోతే పరిశ్రమలు వచ్చినందువల్ల లాభం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇప్పటికైనా సరే ఆ విధానం మార్చి యిక్కడ ఉన్న కనీసము 90% మందికి అయినా పని కల్పించాలని పరిశ్రమలను స్థాపించేవారికి చెప్పడం అవసరం అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు మనవిచేయదలచుకున్నాను. మంత్రులు ఎక్కువయినారు, పనిపాట్లు లేనివారిని మంత్రులు చేసినారు, బజారులలో తిరిగేవారిని మంత్రులను వేసినారు అని అన్నారు. మంచిది, అంటూంటారు. కాని మాటకు కూడా హద్దు ఉండాలి. మరి కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి చాలా అభివృద్ధి జరిగింది. స్కూల్సు అయినాయి, చెరువులు, కుంటలు అవుతున్నాయి, రోడ్సు అవుతున్నాయి. కాదనడానికి కూడా వీలులేదు. దానితోపాటు చెడ్డకూడా అభివృద్ధి అయినది. అది మరి మానవ సమాజంలో వస్తున్న పరిస్థితి. ఒక మంత్రులలోనే కాదు. అందరిలోను కూడా పొరపాట్లు ఉన్నాయి. ఈ పొరపాట్లను సర్దుకోవలసిన బాధ్యత మనుష్యులందరి పైన ఉంది. ఒకరినొకరు నిందించుకోవడంలో ఉండే తెలివితేటలు, ఒకరి తప్పును బయటపెట్టే శక్తి సామర్థ్యాలున్నప్పుడు ఆ తప్పు జరుగకుండా చూసుకోవలసిన బాధ్యతకూడా ఆ మనిషిపైన ఉంటుంది. అది మానవ సిద్ధాంతం. మీరు అది మరచిపోకూడదు. ఒక చిన్న విషయం మనవిచేయదలచుకున్నాను. మా దగ్గర పవరుహౌసుకోసం 4,000 ఎకరాలు 400-500 కుటుంబాల వద్దనుండి తీసుకుని 2,000 ఎకరాలలో పవరుహౌసు కట్టినారు. తక్కిన 2,000 ఎకరాలు 10 వందల పుట్లు గింజలు పండే భూమిని స్వీకరించారు. అక్కడ ఎరువుల ఫ్యాక్టరీ కడతామంటున్నారు. 10 వందల పుట్లు పండించుకోనడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. 5-6 సంవత్సరాలయినది. బాధ్యత ఎవరిమీద ఉన్నది ఎవరు దీనిగురించి ఆలోచించాలి? ప్రజలను వ్యవసాయం చేసుకోనీయకుండా తీసుకున్నారు. ఎరువుల ఫ్యాక్టరీ కట్టరు. ఎందుకు ఎంక్వయిరీ చేయవలసి వచ్చింది. దీనికి ఎవరు శాశించాలి? ఎవరు ఈ నిర్ణయం చేయాలి దూరాలోచన చేయవలసి ఉంది. వేరేచోట ఆ 5 కుటుంబాలకు 5 ఎకరాలచొప్పున యిస్తామన్నారు. అప్పుడు తీసుకున్నప్పుడున్నటువంటి మంత్రులు లేరు. అప్పటి అధికారులు లేరు. అటూ యిటూ మారిపోతున్నారు. దీని బాధ్యత ఎవరిది? ఎవరు నిర్ణయం చేయాల్నో బాగా ఆలోచించవలసి ఉన్నది. మానవమాత్రులయినవారు సుక్షేత్రమయిన భూమిని వీడుగా ఉంచరు. మాకు ప్రాణం విసిగిపోయింది. బాధ్యతతో వారికి భూమి యివ్వకపోతే వ్యవసాయం చేసుకోవలసినదని నేనే ప్రభుత్వం ఉత్తరువులు లేకుండా నేద్యం చేసుకోవలసినది అని పర్యాటు చేయవలసి వస్తుందని మనవిచేస్తున్నాను. 4, 5 వందల కుటుంబాలకు ఎక్కడైన భూములు చూపించవలసిన అవసరము వున్నది. రెవెన్యూ అధికారు

లకు దరఖాస్తులు యిచ్చివున్నారు. రైతులు చాల బాధపడుతున్నారు. భూములు చూపించారు. కాని 5, 6 సంవత్సరాల తరువాత వాటిని రిజర్వుడ్ గా డిక్లేర్ చేశారు. అందువల్ల రెవెన్యూ అధికారులకు ఆర్డర్సు పంపించి తొందరగా చర్య తీసుకొనే ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. అసలు మానవ సిద్ధాంతమును చదువుకొన్న పెద్దలు మరచిపోతున్నారని బోధ వేస్తున్నది స్వలాభాలకు అలవాలమై సిద్ధాంతాలను మరచిపోతున్నారు. వయస్సుమళ్ళిన వారుకూడ అందాలకు పోతున్నారు. మునలివారుకూడ పెదాలకు, జుట్టుకు రంగువేసుకొంటున్నారు. మగవారు మీసాలకు రంగువేసుకొంటున్నారు. నేను మునలివాణ్ణి కాబట్టి నాకు సిగ్గు అయి మనవిచేస్తున్నాను. మా ప్రాంతములో అనేక చెరువులు, కుంటలు బాగుకావలసి వున్నది. అనేక ప్రాజెక్టులు శాంక్షను అయినవి వున్నవి. వాటి విషయము కనుక్కొనే పద్ధతి ఏమీలేదు. స్కీనాదిరాయి వేసినా వాటిదిక్కు చూసే దిక్కులేకుండా వున్నది. గానుగపాడు ప్రాజక్టు మొదలైన ప్రాజక్టులకు ఫౌండేషను వేస్తూ చెప్పిన మాటలు అబద్ధాలు అయిపోయినవి. అబద్ధానికి చాల ప్రఖ్యాత వచ్చినది. నిజము ఎవరు చెబుతున్నారని ఆలోచన చేయవలసి వుంటున్నది కాంగ్రెసువారేకాదు, మిగిలిన పార్టీలవారు కూడ అట్లాగే వుంటున్నారు. నూటికి 10 వంతులు అయినా నిజము చెబుతున్నామా అని అనిపిస్తున్నది. ప్రపంచము ఎట్లా బాగుపడుతుందో అర్థము కావడములేదు.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఇవి రెండు ముఖ్యమైన డిమాండ్సు. ప్రభుత్వాన్ని స్పష్టముగా బహిరంగపరచే విషయాలు. ఈ డిమాండ్సు చర్చలలో వస్తాయని నేను భావిస్తున్నాను. ఈ ప్రభుత్వము ధనవంతుల, దోపిడీ వర్గాల ప్రభుత్వమని, దీని పాలసీ ప్రోగ్రామ్ అంతాకూడ ఆ వర్గాలకు అనుగుణ్యమైన విధానాలలో వుంటున్నదని హెచ్చరిస్తున్నాము. మన జీవితములో పాశ్చాత్య దోపిడీ వర్గాలు ఈ దేశాన్ని పీల్చి పిప్పిచేసి వేవరిశాన్ని చేయడాన్ని చూశాము అది పోయినది. దానిస్థానే మనదేశములోని దోపిడీవర్గాలు ఆధిపత్యములోకి వచ్చి ఈ ప్రజాస్వామిక విధానాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటూ వున్నారు. ఏమి చర్యలు తీసుకోదలచినది వివరించారు. ఉద్యోగాలలో పెట్టడము. అయితే

Item (1) The Andhra Pradesh Public Service Commission
" (2) The Andhra Pradesh Vigilence Commission
" (3) The Tribunal for Disciplinary Proceedings
" (4) The Ani-corruption Bereau
" (5) The Government House Department
" (6) The Special Commissioner to the Govt. of Andhra Pradesh at New Delhi.

ఉద్యోగాలలో పెట్టడము, ఉద్యోగాలలో లంచగొండితనము, తరువాత చర్య తీసుకొనడము, తరువాత గవర్నమెంటు ఫాలో లో స్థిరముగా చేయడము.

తరువాత యితర దేశాలకు పంపించి ప్రచారము చేయడము అన్నమాట. ప్రభుత్వ ధోరణి ఈ విధానాలలో వున్నదని చెప్పవలసివుంటుంది. ఈ నాడు పెట్టుబడిదారీ వర్గాలయొక్క లక్ష్యాలతో అధిపత్యాన్ని సంపాదించుకొని ధనవంతులైన మనుష్యులు ఎవరో వారి ఆస్థిపాస్తులు లెక్కలు తీయాలని సూచన చేస్తున్నాను. ఈ శాసన సభ సామాన్య మానవుడు ఎవ్వరూ ఎన్నిక కాలేదు. అధికారులు, కోటీశ్వరులు, పెట్టుబడిదారులు, భూస్వాములు మాత్రమే ఈ శాసన సభకు వచ్చే అవకాశము వున్నది. సామాన్యుని పోటీ చేసినట్లయితే వారి డిపాజిట్ కూడ పోగొట్టుకొనే పరిస్థితి ఏర్పడుతున్నది. అధిపత్యము, ఈ పదవులు, హోదాలు అన్నీ కూడ ఏ వర్గము అయితే సరుకు ఎక్కువ లాభాలు తెలుగిస్తున్నదో ఆ వర్గమువైపే చేరిపోయే విధానముగా వున్నది. మిత్రుడు గోవిందరాజులుగారు మన చీఫ్ సెక్రటరీ ప్రతినిధ్యము అన్నమాట. దేశములో వున్న ఆస్థులను కొల్ల గొట్టుకొని పెంచుకోవడానికి ప్రాతినిధ్యము అన్నమాట. ఒక ఆదర్శము అన్నమాట, ఈ పద్ధతులలో వున్నారని ఆయన చెప్పినప్పుడు ఎవ్వరము కూడ బాధపడవలసిన అవసరము లేదు. ఈ రాష్ట్రములోనే ఉన్నత పోలీసు అధికారి ఏ పద్ధతిలో దేశాన్ని కొల్లగొట్టారో, అధికారము దుర్వినియోగము చేశారో, ఏ పద్ధతిలో చట్టముముందు నిలబడి సంజాయిషీ చెప్పుకొనే అవకాశము వచ్చినదో అందరికీ తెలుసు. యిటువంటి పరిస్థితులలో మంత్రివర్గములో కూడ వెర్రి బాగుల మంత్రులు కొందరు వుండవచ్చును. మంత్రులు అయ్యారు అంటే ఆ హోదాతో సరిపోవడము లేదు. ఆస్థిపాస్తులు సంపాదించుకోవాలి. వంశాన్ని అభివృద్ధి చేసుకోవాలి. లక్షలు సంపాదించుకోవాలి. స్థిరంగా అధికారము వుండాలి. అనే పద్ధతిలో రాజ్యము నడుస్తున్నది. మనవూరి ప్రజాప్రతినిధి అయినట్లయితే వేద వారి యింటిలో నివశించు. వేదవారి దగ్గర భుజించు అని గాంధీజీ చెప్పారు. గాంధీజీని చంపి వేశారు. ఈ నాడు గాంధీ శత జయంతి ఉత్సవాలు జరుపుకొంటున్నాము అంటే అది వేళాకోళమని చెప్పవలసి వుంటుంది. ఈ దేశములో కోటీశ్వరులు, వారి ఏజెంట్లు అధికారములో వున్నప్పుడు ఈ విధంగా బతకాలనీ నివశించాలని చెప్పడానికి ఎన్ని సుంకెలు? ఏ పాలక వర్గము అయితే గాంధీజీ పేరును ఉపయోగించుకున్నదో ఆ పాలక వర్గమే అయనను హతమార్చి వేసినది. ప్రజాస్వామికము అంతా ధనవంతుల ప్రజాస్వామికము. ఈ నాడు మన ఆంధ్ర దేశము చిన్నాభిన్నము కావాలని కోరే రెండు వర్గాలు. తెలంగాణాలో వున్న ధనిక వర్గాలు తెలంగాణాను దోపిడీచేసి వేద ప్రజలను మాయచేసి ఆణగద్రొక్కాలని వూహించే రాజకీయ కుట్ర. అదే రీతిగా సెపరేషను కావాలని కోరే ఆంధ్ర నాయకులుకూడ ఆంధ్ర దేశములో వున్న వేద ప్రజలను దోపిడీ చేయాలని పన్నిన కుట్ర. 22 సంవత్సరాల తరువాత కూడ ఈ దేశములో అన్నమో రామచంద్రా అని కార్మికుడు, కర్షకుడు కన్నీరు కార్చేటప్పుడు ఈ నాడు వున్న దోపిడీ వర్గాల ఐండాగ్రిగేషను చిన్నాభిన్నము చేయనిదే ప్రయోజనము లేదని సూచన చేస్తున్నాను. అందుచేత దురదృష్టవశాత్తు రాజకీయ నాయకులు ఈ దోపిడిదారుల చేతుల్లో పని ముట్లుగా అవుతున్నారు.

ఇక, పరిశ్రమలను ముగ్గురుమంత్రులు పంచుకొన్నారు, పెద్దవి, మధ్యవి, చిన్నవి అని. ఈ ముగ్గురు మంత్రుల చరిత్రమనకు తెలుసు. ఈ పరిశ్రమలను పంచుకొన్న ముగ్గురు మంత్రులు పట్టణాలలో, ఇతరప్రాంతాలలో తమయొక్క బేదార్లద్వారా డబ్బు సంపాదిస్తున్నారు. పాత కమ్యూనిస్టులుకాని, కొత్త కమ్యూనిస్టులుకాని, కాంగ్రెసువారుకాని, ఏ రాజకీయవాది అయినా ప్రజల మధ్య పలుకుబడిలేని దొంగల నూదిరి దోచుకునే యంత్రాంగంతప్ప మరొకటిగా లేదు.

అధ్యక్షా, ఈ విషయాలన్నీ చెప్పాలంటే 10 నిమిషాలు చాలవు, రోజుల తరబడి చెప్పవచ్చు.

Smt. B. Jayaprada (Vinnukonda):—Mr. Speaker, Sir. In our State, I think, Industrial Demand occupies an equally important place along with Agriculture next to Education and Health. To vioce that tone only, Government had circulated a rosy picture of this Demand showing that they are porsuading the Central Government to start as many as 8 major key industries in our State. But, when we go deep into it, we face a sorry picture of state of affairs. They say on their own admission, the facts reveal that between 1966-68, 19 large and medium industrial units were set up with an investment of Rs. 119 crores for creating employment for 5500 people. I think this is a very disheartening situation in the country where most of the labour is an agricultural labour who face under-employment and seasonal unemployment. If we invest this Rs. 119 crores on rural industries, we can create employment for 50,000 people, with more number of industries and less investment even. Next, we can think of the fate of the Government managed companies which is rather bewildering to many students of industrial economics and their functioning suggests of a luxury item of an expenditure on this imprished State.

The Singareni Collieries Co., Ltd., having the benefit of improved coal price, increased sales turn over shows an explosive figures of losses just because the prize of explosive materisl increased and they had to implement Wage Board award. Further they say insufficient wagon supply is impeding their sales turn over, though South Central Railway was carved out especially to eliminate such state of affairs,

Next, the Azam Zahi Mills Ltd., Warangal presents another staggering tale. If the Government advances Rs. 27 lakhs cash loan to prevent slackness in working results, this amount seems to have gone down the drain and this advance is converted into an equal amount of loss.

In page 9 of the Demand, it is stated the Kumar Chemicals Private Ltd., is making an import substitution to the State to an extent of Rs. 80 lakhs. Such a laudable performance details are not made clear to the House.

Referring to page 13, the training fecilities given to the Tribal population in various arts and crafts should be extended to all areas the tribals inhabit and the existing fecilities are quite inadequate.

Raferring to page 9, the 'Rural Industries Projects' which are obviously financed cent per cent by the Central Government, are a cent per cent failure. Their performance is too discouraging, for, an anticipated expenditure of Rs 24 lakhs, a return of Rs. 6.95 lakhs is expected which shows a clear loss of Rs. 17.05 lakhs. Why not the Government think of handing over these projects back to the Planning Commission and ask them to run so that they can be run more efficiently.

No mention of starting any ancillary industry near the Agnigundala Copper projects is made. Even the fate of this Agnigundala Copper Project is not made known. There appears to be no end for the step-motherly treatment meted out to our State by Centre. I believe and I understand that we are importing Rs. 80 crores worth of copper annually. When such being the state, the Central Government Budget speaks of only 10 lakhs token allotment for this project. Why not this State Government persuade the Central Government to take more active steps. If not that, at least why not this Government constitute a Mineral Resources Development Board and initiate steps to exploit the various mineral resources in the Godavari and Cuddapah belts.

Moreover, the District Officers of Industries should be qualified engineers or technologists and there should be more liason between the various chambers of Commerce and Industry and this Department.

All the Government commercial and industrial undertakings that are regularly running on loss including those in the co-operative sector should be listed out and methods to improve their performance must be examined. A work study, cost account study and productivity assessment must be systematically conducted. An expert committee should be formed to implement this study. If necessary taking the example of the State Trading Corporation, which is at present headed by a seasoned executive from the private enterprise and is sharing improved working results, our Government without any inhibition, seek the co-operation of personnel from private enterprise to improve the working results of State managed companies.

The reported study made by the National Council of Applied Economic Research on the industrial programmes for Andhra Pradesh during the Fourth Plan speaks for itself. It clearly suggests of the incompetence and inefficiency executed by the State Industries Department between 1956 to 1966, in profitably exploiting the natural resources of your state

Finally I request this Government through you, Sir, and this House should seriously consider of suggesting to the Central Government to draft a separate Industrial Development Plan for the cronically backward states, spread over at least 15 years. This plan should help remove the regional and intraregional imbalances to the maximum extent possible. This plan should be outside the purview of the regular Five-year Plans. I think such an approach will stall for ever all evil consequences that arise out of the economic ills that have arisen in this country due to 22 years of faulty planning. Thank you.

(శ్రీ) కె. అంజనరెడ్డి(హిందూపూర్) :—అధ్యక్షా, ఇప్పటికి రెండుసార్లు లిస్టులో చేర్చటం, తొలగించటం అనేది జరిగింది. ఇది అన్యాయం. మేమిక్కడ మాట్లాడటానికి అవకాశం లేకపోతే మేమిక్కడ వుండటంకూడా అనవసరం కనుక దీనికి అనమ్మతిగా నేను సభనుండి వెళ్ళిపోతున్నాను.

(శ్రీ) డి. వెంకటేశం :—అధ్యక్షా, హెడ్స్ ఆఫ్ స్టేట్స్‌కు సంబంధించి ప్రవేశపెట్టిన డిమాండ్స్ చూస్తే కనీసం యీ ప్రభుత్వం ప్రక్కనున్న మద్రాసు ప్రభుత్వం యొక్క ఆశయాలను ఎందుకు అనుసరించలేదో కూడా అర్థం కావటం లేదు. మద్రాసులో అన్నాదురై గారు ఒక ఇన్స్‌పెక్షన్ ఇచ్చారు. The politicians are the root cause for the loose administration. అలాంటప్పుడు యీ పొలిటీషియన్స్ యొక్క ఇంటరిఫెరెన్సెస్ వల్లనే ఈ ఎడ్మినిస్ట్రేషన్ యొక్క ఎఫిషియన్సీ దెబ్బ తింటుందని ప్రత్యేకంగా మీద్వారా తెలియచేస్తున్నాను. ఇక రెడ్ టేపిజమ్ విలేజి లెవెల్ నుండి స్టేట్ లెవెల్‌కు పెరిగింది. కాని దానిని అరికట్టటానికి ఏమాత్రం చర్య తీసుకోవడం లేదు. ఇక సివిల్ సెక్రటేరియట్ డిపార్టుమెంటులో లింగ్విస్టిక్ మైనారిటీస్ ప్రొటెక్షన్ విషయం వుంది. మైనారిటీస్ గురించి ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నట్లు కన్పించడం లేదు. ఇంకో విషయం రిటయిర్‌మెంటు ఆఫ్ ఇనెఫిషియంట్ గవర్నమెంటు ఎంప్లాయీస్ వుంది. I do not know who are those people to certify that they are inefficient. On the other hand, we are making people to retire and at the same time we are giving retired people jobs by extending their time. This is another bottle-neck which the Government should not atleast in future extend the time of the retirement. Another thing is the prescription of assessment of roll forms అన్నారు. కాని యీ కాన్ఫిడెన్షియల్ రిపోర్టుల వల్ల క్రింద వున్న ఉద్యోగులు తమ స్వతంత్రని పోగొట్టుకొని పై వారి చెప్పుచేతుల్లో మెలగవలసి వస్తున్నదికనుక దీనిని ప్రత్యేకంగా గమనించాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) డి. వెంకటేశం :— అధ్యక్షా, అఫిషియల్ లాంగ్వేజి తెలుగు అన్నారు. యీ తెలుగు గ్రంథాలు ఎలాగున్నాయి. Let it be gradually developed. But making this Telugu language as official language immediately causes much uproar. Especially for people who come from a bilingul area, it is very difficult. Specially for me, I cannot follow any of these languages, either Kannada or Telugu or any thing. So, let it be gradually developed. Immediate introduction causes uproar. యాంటి కరప్షన్ అన్నారు. యీ ఏంటి కరప్షను డ్యూటీ ఏమిటి? To improve moral standards and check the corruption. The moral standards will develop only when the Ministers are thorough with the administration as well as morals....In this connection, I express my opinion that the Ministers should publish their assets. పైగా మినిస్టర్స్ తరో విత్ ది సబ్జక్టు అన్నారు. సంతోషం. మినిస్టర్స్ ఎపుడు తరోగా ఉంటారు. మన ముఖ్యమంత్రి గారు కాంతికాలు వేస్తారు. ఈ రోజు దుర్యోధనుడు లేపు భీముడు అనే లెక్కలో, కనీసం ఆ సబ్జక్టు స్టడీ చేయడానికి పైమిస్తే మినిస్టర్స్ చదువుకుంటారు. నెలనెలకి ఒక పోర్టుఫోలియో

ఉంటే వారెక్కడ తరోగా ఉంటారు. So, they are not capable of understanding their subjects. In this connection, I say that the Ministers must be thorough with administration and their subjects. రీజినల్ ఇంబాలన్స్ పోవాలన్నారు. అధ్యక్షా, 80 మందికి పెంచారు కాని మా రాయలసీమకు రెండున్నర మంత్రి, మంత్రులల్లో కూడ రిజినల్ ఇంబాలెన్స్.

శ్రీమతి అనసూయాదేవి :—కాదండి ఇన్నాళ్లు రాయలసీమ నత్తనడకగా నడుస్తోంది. ఇప్పుడు గుర్రం వెంట్న వచ్చినారా కదం తొక్కుతూ గుర్రం దాటులో పడుతుందిలెండి.

శ్రీ సి. వి కె. రావు :—ఇంకా మాది మెజిస్టిక్‌గా నడుస్తుంది.

శ్రీ డి వెంకటేశం :—ఇంక ఇండస్ట్రీస్ చెప్పాలంటే రాయలసీమ విషయం how much you love me అన్నట్లుంది. ఎందుకంటే సెంట్రల్ సెక్టారులో 119 కోటు పెట్టినా కాని రాయలసీమలో దానినిగురించి ప్రస్తావన కనపడలేదు. ఇంక సెంట్రల్ సెక్టారులో ప్రాజెక్టుస్ పెట్టారు. అగ్రిమెంట్సు మనం చేసుకున్నాం. సెంట్రల్ సొసాన్సారుతో చేసుకున్న ఫాక్టరీస్‌లో 80 శాతం 80 per cent should be recruited from the State Governments. But it does not apply to the service personnel. దానిని గురించి ప్రభుత్వం గమనించాలి. ఆంధ్రప్రదేశ్ మైనింగు కార్పొరేషన్ ప్రత్యేకంగా చిత్తూరు జిల్లాలో గాని అనంతపురం జిల్లాలో గాని ఏ పరిశ్రం చేపట్టలేదు Gold is available in plenty. But no investigation has been conducted in this regard. సెరి కల్చర్ గురించి చెబుతున్నారు. కాని దానికి ప్రోపర్ మార్కెట్ ప్రొవైడ్ చేయలేదు. పైగా అగ్రికల్చరిస్టులకు ఇన్ సెంటివ్స్ ఇస్తామన్నారు. మార్కెట్ ఫెసిలిటీస్ గాని సప్లయి ఆఫ్ కమోన్స్ గాని వారికి సకాలంలో అందడం లేదు. ఇది ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. ఇక ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్—అధ్యక్షా తమకు తెలియనిది కాదు. ఖాది అండ్ విలేజ్ ఇండస్ట్రీస్‌లో నిదవారి కెవరికి అందలేదు. తిన్నవారు అంతా నాయకులే. They are encouraging it. Why should we adopt that procedure? దానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యూ డ్రాట్ ఎఫెక్టెడ్ పరియాస్‌కు 100 స్కీమ్స్ని పెడతామన్నారు. 88 తాలూకాలలో. 1—4—70 ప్లాన్స్ తయారవుతాయి. ఎగ్జిక్యూషను కి ఇయర్సు. కాబట్టి మేము చూస్తుండాలి స్కీమ్సు ఇంకా తయారవలేదు. పైగా ఇన్‌సెంటివ్స్ కొత్తగా పెట్టిన వారికిస్తున్నారట. పాతవారికిస్తే పనయింది. పబ్లిక్ సెక్టారు ఫెయిల్యూర్ కాబట్టి ప్రయివేటు సెక్టారు ఎంక రేజి చేయాలి. వారికి కూడ ఇన్ సెంటివ్స్ ఇవ్వండి. Why should not the old get the incentives? I request the Government to kindly see that these incentives are given to them. In my place, we are preparing textiles and quilts. We are exporting granite stone to foreign countries. We are getting much forein exchange. But no incentive from the Department side. I request you to kindly consider these aspects and see that justice is done.

In the Information Department, the S. E. Os. are made as D A.P R.Os. కాని వారిని ఎవరూ అడిగేవారు లేరు. యీ పరిస్థితులలో వారిని ముందులాగ బ్లాక్సులో పెట్టాలని కోరుతున్నాను. అధ్యక్షా యీ ఇన్ఫర్మేషను వ్యవహారం మీకు తెలియంది కాదు.

In regard to promotion list, a G. O. was issued when Mr. Gurumurthy was the Information Minister in 1961. It has been completely ignored by the department. Another thing is that so many appeal petitions were filed by the department people. They were rejected without any remarks. This Government has no sympathy at all at least to pass any remarks, stating under what circumstances the applications were rejected. In this connection, I request the Information Minister to kindly look into the bottlenecks and the injustices done to the officials who are working in the Department by recruiting the people from the outside the Dept. and render justice the employees of Information Department.

Thank you, Sir.

(Mr. Speaker in the Chair.)

శ్రీ ఎ. వి. యస్. చలపతిరావు :— స్పీకర్ సర్, మన దేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని అందరూ ఒప్పుకున్నారు. అయితే ఈ నిరుద్యోగ సమస్య పరిష్కరించడం ఎలాగ ఎకనిమిస్ట్స్ అందరూ ఏమంటున్నారు వారు చెప్పేది చెవిటి వానిదగ్గర శంఖం ఊదినట్లుగా ఉంది. ప్రభుత్వంవారు మంచి ఉద్దేశంతో 1959 లో ఒక సర్వే చేయించారు. ఆ సర్వేప్రకారం ఒక్కొక్కరికి స్మాల్ స్కేలులో వృత్తి కల్పించాలంటే 5000 వేల రూ. లు ఖర్చవుతుందన్నారు. కాటేజి ఇండస్ట్రీస్‌కు 250 అవుతుందన్నారు. హెవి అండ్ మీడియం ఇండస్ట్రీస్‌కు అన్ని ఇచ్చారు ఇచ్చి యీ సర్వేప్రకారం వచ్చిన ఫలితాలను బట్టి ఎక్కడెక్కడ ఏయే పరిశ్రమలు నెలకొల్పాలో వారు ప్రకటించారు. మొన్న జగ్గయ్యపేటలో పిగ్ ఐరన్ సంగతి ఏమయిందంటే అక్కడ ఐరన్ అంతా వెళ్ళిపోయిందన్నారు. ఎక్కడకు వెళ్ళిపోయింది ఇతర దేశాలకు. మన నెహ్రూగారు జాతీయ ఉద్యమం నడిపేటప్పుడు ఏమి చెప్పారు డిస్కవరి ఆఫ్ ఇండియా అనే గ్రంథంలో "Any country that exports its raw materials is destined for ruin" అన్నారు కనుక ఇక్కడున్న ముడి పదార్థాలను ప్రాసెస్ చేసి చెకండరి గూడ్సుగా చేసే చర్యలు చేస్తామని చెప్పినా అమలుజరగడంలేదు. కడపలో ఆస్బెస్టాస్ ఉంది. ఆస్బెస్టాస్ మైనింగ్సు నుంచి తీసేది పల్వరైజింగుది. అంటే కాని అస్బెస్టాస్ షీట్స్ చేయడానికి ఏమయినా ఉన్నదా అంటే లేదు. ఆ విధంగా 59 అయింది. తరువాత లోకనాధంగారి రెండ్ల ఎకనిమిక్ సర్వే వచ్చింది, వారు ఏమి చెప్పారు 51 నుంచి 71 వరకు 250 కోట్ల రూ. లు ఇన్వెస్టు చేసి మనకున్న ముడిపదార్థాలు ఫారెస్సు వేస్టు ఫిష్ వేస్ట్ ఇవన్నీకూడ పెట్టమన్నారు. దానివలన మొన్న పిలవ తేదిన ప్రశ్న పంపిస్తే ముఖ్యమంత్రిగారు ఇప్పటికి 180 కోట్లు పెట్టుబడిపెట్టారని ఇంకా 888 కోట్లు పెట్టుబడిపెట్టాలన్నారు. దీనినిబట్టి చూస్తే లోకనాధంగారి సర్వే అయినా పొరపాటయి ఉండాలి లేక ముఖ్యమంత్రి

గారి అంకెలయినా పొరపాటయి ఉండాలి. నాకు ఇద్దరు కరక్టనే అనుమాన ముంది. ఎందుకంటె వారు చెక్కా ఎకనిమిక్ సర్వే చేసింది 1959 లో అప్పటికి ఇప్పటికి రూపాయి విలువ మారిపోయింది అందుచేత ఇదంతా ఎస్టిమేటు స్టేజిలో ఉంది. సర్వేలు జరుగుతున్నాయి ప్లానులు తయారు చేస్తున్నాం అమలు మాత్రంలేదు. పది ఏళ్లలో 1770 కోట్లు పెట్టుబడి పెట్టామన్నారు. అంటె సంవత్సరానికి 170 కోట్లు అన్నమాట. మన ప్లాన్స్‌యొక్క పెట్టుబడిచూస్తే వారన్నట్లుగా యీ నత్తనడక గుర్రంనడక అవుతుందేమోనని ఆశిస్తున్నాను. ఎందుకంటె వారింటిపేరు గుర్రమేకాదు అయన శ్రీ వెంకటేశ్వరుడు. యీ వెంకటేశ్వరుడు గమ్యస్థానాన్ని చేర్చుతాడో లేదో చూడాలి. కాని చేర్చాలని అఖిలపించడానికి within our means, we must cut the coat according to the cloth. ఇప్పుడు ఒకటి అర్థమవుతోంది. పెట్టుబడికి డబ్బులేదు అందువలన పరిశ్రమలు పెట్టడం లేదన్నారు. ఇపుడు వారిచ్చిన పుస్తకంలో ఇన్‌సెంటివ్స్ క్రియేట్ చేయడానికి ఎన్నో ఆఫర్స్ ఇస్తున్నారన్నారు. ఇపుడు వారు ఇచ్చినటు వంటి పుస్తకంలో incentives create చేయడానికోసం ఎన్నో offers ఇస్తున్నామని అన్నారు. మరి ఈ offers యొక్క ఫలితం ఏమిటో ఒక page లో చెప్పి ఉన్నట్లయితే. ఈ సంవత్సరం మేము ఇదిగో incentives కు within the State outside the State enterpureneurs కు మేము ఈ offers ఇచ్చాము, దీనివల్ల ఇంతమంది వచ్చారు, వారు ఇవి స్థాపించారు, ఇది ఎన్నో సంవత్సరంలో production కు వెళ్లుతుంది అంటె, ఆ బక్కచిక్కినవారికి ఒక ఆశాజ్యోతిగా ఉంటుంది. దానిని చూపించడానికికూడా అవకాశం లేకుండా వారు ఇందులో ఇవ్వలేదు, మరి investments, incentives ఇచ్చినప్పటికినికూడా రావడంలేదు అంటె దానికి కారణాలుకూడా మనం అన్వేషించి అవికూడా తొలగిస్తే ఆటు లోకనాధంగారు ఇచ్చిన advice గాని లేక అంతకుపూర్వం 59 లో ప్రభుత్వము చేసిన survey గాని మూ.చా : అమలు జరగడానికి అవకాశం ఉంటుంది. ఇక్కడ ఉన్నటువంటి ముడి పదార్థాలన్ని ఎగుమతి చేసినట్లయితే ఈ దేశం భవిష్యత్తులో ఏమి అవుతుందో నేను వేరుగా మీకు మనవిచేయవలసిన పనిలేదు. ఉదాహరణకు England తీసుకోండి అది ఒక చిన్న country, forest wealth తప్పితే దానికి ఇంకేమీలేదు. ఒక్క forest wealth తోనే how they are managing their economy, how many industries they have set up. England తీసుకోండి. నిన్నమొన్నటివరకు వారు తిండి ఆహారాలన్ని దిగుమతి చేసుకోవలసిన పరిస్థితే కదా! ఒక లొగ్గు పెట్టుకొని వారు ఏ విధంగా market అంతా control చేస్తున్నారు, మిగతా వాటిని దిగుమతి చేస్తున్నారు కూడా, మన ఆంధ్ర ప్రదేశ్ తీసుకోండి ఇండియాలో groundnut ఉత్పత్తి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నంత ఎక్కడ కూడా లేదంటున్నారు. అట్లాగే బొగ్గు విషయంలో ఆస్ట్రేలియాకు first mark మనకు ఉన్నది. కాని అనుభవములో వచ్చేటప్పటికి, last markలో కూడా మనం ఉండడం లేదు. దానికి కారణం ఏమిటి. ఇటీవలనే మద్రాసువాళ్ళు ఒక Industrial Survey అని publish

చేశారు 'Hindu'లో. అందులో చూస్తే 20 ఏళ్ళ క్రిందట 20వ స్థానం ఆక్రమించుకొనినటువంటి మద్రాసు industries fieldలో యీ రోజు మూడవ స్థానానికి వచ్చింది. కాని మనము ఎక్కడ ఉన్నామో అక్కడే ఉన్నాము. ఇప్పుడు మీరు ఇచ్చిన listలో చూస్తే, proposals చాలా ఉన్నాయి, 193 కోట్లకు proposed ఉన్నాయి, 180 కోట్లకు established ఉన్నాయి. పోని పెట్టలేని వాటిని అటు ఉంచి, ఉన్నవాటి పరిస్థితి చూస్తే, ఐయ్యప్పదగారు చెప్పారు గనుక దాన్ని గురించి చెప్పనక్కరలేదు. ఇదివరకు పరిస్థితులనుబట్టి చూస్తే ఒక్క సింగరేణి కాలరీస్ తప్ప మిగతావి అన్నీ నష్టచాయకమే Rajahmundry Paper Mills అమ్మివేశాము. గూడూరులో cyramic factory close చేశాము. అన్ని ఇట్లాగే. తిరుపతిలో పెట్టినటువంటి Straw Board ఎవరికో అమ్మివేశాము; నెహ్రూగారి మూల సిద్ధాంతము ఏమిటి, public sector must progress and prosper, ahead of the private sector అని ఇప్పుడు తలక్రిందులు అయింది. Private sector progress అవుతున్నది. అందువల్ల ఇప్పుడు practicalగా, within the means ఉన్నటువంటి సమస్య పరిష్కారానికి నేను ఏమని అభిప్రాయపడుతున్నానంటే గాంధీగారు 89లో మొత్తము అప్పుడు Cottage Industriesకు ఒక port folio ఉంటూ ఉండేది. ఇప్పుడు Cottage Industriesకు port folio లేదు. అసలు cottage industries ఖాదీ బోర్డుకు అప్పచెప్పమన్నారు. ఖాదీబోర్డు పరిపాలన ఏమైందంటే, ఇప్పుడు కావాలంటే చిగిపోయిన ఖద్దరు చొక్కాలు తొడుక్కుంటున్నాడు గాని నాబోటి వాడు, దానికి కావలసిన ఖద్దరు గుడ్డలు ఎక్కడ కూడా దొరకటం లేదు. ఎక్కడ చూచినా retrenchment అయిపోయింది. ఉన్నవారుకూడా మాకేమీ పనిలేదు అంటున్నారు. రోజు అంతటికి ఒక వంద రూపాయలుకు అమ్మితే చాల గొప్ప అని వాళ్లు చెప్పుతున్నారు. అందువల్ల నేను మనవిచేసేది ఏమిటంటే, ఇప్పుడు ఉన్నటువంటి lethargy ని పోగొట్టి Chief Minister గారు ముఖ్యంగా ఒక dynamic drive ఇచ్చి, గ్రామ సీమలలో land మీద ఉన్నటువంటి surpluses వాళ్ళందరికి కూడా employment through cottage industries మనము immediateగా చేయగలిగితే, ఏ మంచి నీళ్లు క్రాగేదానికికూడా గతిలేని వాడికి ఒక పూట గంజి క్రాగడానికి అయినా అవకాశం ఉంటుంది. మీరు బాగా డబ్బు సంపాదించి self solving economy వచ్చి, మంచి మంచి industries, smal scale industries పెట్టిన తరువాత ఈ కుటీర పరిశ్రమలన్నీ overnight destroy చేయండి. అప్పుడు మాకేమీ అభ్యంతరం లేదు. అప్పుడు వారికి మంచి technical and scientific advance మీద base అయినటువంటి పరిశ్రమలన్నీ కూడా వేయండి. ఏమీ లేనిచోట something is better than nothing, అన్నట్లుగా వారికి వెంటనే కుటీర పరిశ్రమలు provide చేస్తే, ఈ సమస్య కొంతవరకైనా పరిష్కారం అవుతుందని నేను అభిప్రాయపడుతూ ముఖ్యమంత్రి గారికి 1st January 1969న ఒక సుదీర్ఘమైన letter క్రాశాను. దానిని C.S.కు పంపించారు. C.S.గారు Industries Secretary గారికి పంపించారు. వారు మామూలు stereotyped గా జవాబు క్రాసి పంపారు. ఎందుకు నేను మనవి

చేస్తున్నానంటే, సమస్యను practical point of viewతో, ఆచరణీయమైనటువంటి దృక్పథంతో పరిశీలించి అసలు జరుపుతున్నటువంటి కృషి ఎక్కడ కూడా జరుగుతున్నట్లు లేదు. అందుకని అనసూయమ్మగారు చెప్పినట్లుగా గుర్రము ఎక్కినటువంటి వెంకన్నగారు ఈ సమస్యను చేపట్టి వారు రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేయాలని అనుకుంటున్నారో అన్ని ప్రాంతాలలో వెనుకబడి ఉన్నవాటిని కూడా ఆ విధంగా చేయమని, ఏది చేసినా చేయకపోయినా, Hyderabad నగరం తరువాత ప్రధానమైన నగరము విజయవాడ అని చెప్పుతాము. చెన్నారెడ్డిగారు పరిశ్రమల మంత్రిగా ఉండగా వారికి విజ్ఞప్తి చేస్తూ, హైదరాబాదు సిటీలో పెట్టినట్లుగానే unemployment centres కొన్ని అక్కడ పెట్టమని అన్నాను. ఇక్కడ 33 centres పెట్టినాము, 900 మందికి employment చేసినాము అని చెప్పారు, చాల సంతోషము. అందువల్ల, విజయవాడ నగరానికి కూడా, వెంకన్నగారి హయాములోనైనా, ఆడవాళ్ళకు ముఖ్యంగా relief ఇవ్వడానికి ఈ unemployment centres విజయవాడలో ఒక కేంద్రము-రాయలసీమలో బాగా ఇవ్వండి, నూటికి 90 రూపాయలు ఇవ్వండి, మాకేమీ అభ్యంతరం లేదు. విజయవాడకు 10 రూపాయలైనా కేటాయించమని విజ్ఞప్తి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, తమకు తెలుసు, ఈనాడు ఏ పరిస్థితులలో మనము ఈ చర్చలను జరుపుకొంటున్నామో. ముఖ్యంగా ఆదరాబాదరగా, కక్కుర్తిగా ఏదో యీ హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్స్, స్టేట్స్ గాని, మరొకటి గాని, ఈ డిమాండ్సు అన్నీ పాస్ చేయించుకొని మళ్ళీ ఒకసారి యీ రాజసమైన ప్రభుత్వాన్ని నమ్ముకొనేటటువంటి పరిస్థితి మీకు ముఖ్యంగా తెలిసినటువంటిదే. అయితే ఇప్పుడే మీరు చూశారు, ఒక శాసన సభ్యుడు కనీసమైన సమయము దొరకనటువంటి పరిస్థితిలో శాసనసభనుంచి బయటికి పోయే పరిస్థితులు మనము చూస్తున్నాము. అధ్యక్షా, ఇటువంటి పరిస్థితులలో ఈనాడు ముఖ్యంగా తెలంగాణాలో తీవ్రమైనటువంటి కల్లోలితమైన పరిస్థితులలో, ఆరాచకమైన పరిస్థితులలో ఏ నిముషమ్మలో ఈ బ్రహ్మరాక్షసి ప్రభుత్వము తనయొక్క పోలీసు బలగముచేత గాని, సైన్యము పిలిపించి గాని ఏవిధంగా ఎప్పుడెప్పుడు ఏమి చేస్తారో అనేటటువంటి పరిస్థితులలో, అయోమయ పరిస్థితులలో యీనాడు ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. అధ్యక్షా, ఈనాడుఇంతటి తీవ్రమైనపరిస్థితులలో ప్రభుత్వయి ఏవిధంగా నమస్తున్నటువంటిది తమకు తెలిసినదే. ఈనాడు సుమారుగా 15, 16 మంది శాసన సభ్యులు, ఇంకా ఇతరులు, 900 మందివరకు ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్టు క్రింద, మరి వేలమంది సత్యాగ్రహముచేసి గాని లేదా 151 క్రింద గాని, మరేదైనా గాని, జైలులో వున్న సందర్భంలో మంత్రిమండలి విస్తరణ జరిపినాడు, హాస్యాస్పదము. ఇంకా మాకు ప్రజాస్వామ్యము పైన విశ్వాసము ఉన్నదని చెప్పుకొంటున్నారు. ఏవిధమైన పరిస్థితులలో మంత్రిమండలి విస్తరణ జరిగిందో చెప్పండి. ముఖ్యముగా వాడవాడల పోలీసుల బలు

ముగా కొడుతూ లాఠీచార్జీలలో చచ్చిపోయినటువంటి సంఘటనలు కనిపిస్తూ ఉంటే, ఈనాడు వేలమంది దెబ్బలతో ఎన్నో విధాల బాధపడుతూ, సాధారణ పరిపాలన జరగనటువంటి పరిస్థితులలో మంత్రిమండలి విస్తరణ అట. సిగ్గుచేటు. ఏమిటి ఇది? చెప్పడానికైనా సిగ్గు ఉండాలా? పరిస్థితులను వాస్తవంగా గమనించడానికి ధైర్యము ఉండాలా? మరి ఆయన, హోం మంత్రిగారు ఇప్పుడు ఇక్కడ లేదు. ఆయనను చాలెంజి చేస్తున్నాము. డెమోక్రెసిని సేవ్ చేయడానికి మంత్రి అయినాడట? సిగ్గుచేటు. ఏవిధంగా చెప్పుకోగలుగుతున్నారు. ఈనాడు ఏవిధంగా సైనా మునిగిపోతున్న ఆ పడవను రక్షించుకోడానికి చిల్లులుపడిపోయి, పూర్తిగా కుళ్ళిపోయి కృశించిపోతున్నటువంటి యీ యంత్రాంగాన్ని రక్షించుకోడానికి ఆశలు పెడుతూ, భ్రమలు పెడుతూ ఏవిధంగా ఈ మంత్రి మండలి విస్తరణ జరిపించి మీరు ఈ ప్రభుత్వాన్ని ఎన్ని రోజులు కొనసాగించగలరు అని అడుగుతున్నాను. అయితే యీ సందర్భంలో చెప్పవచ్చు, ముఖ్యమంత్రి, ఆయన లీడర్ ఆఫ్ ది హౌస్, ఆయన ఎంచుకొనే అవకాశము ఉన్నదని, తప్పకుండా సామాన్యమైన పరిస్థితులలో ఆయన పరిపాలనా యంత్రాంగాన్ని ఒకవేళ కొంత జాగ్రత్తగా నడుపుకోడానికి విస్తరణ జరుపుకొంటే ఎవరు ఏమీ అనరు. కాని ఈనాడు మంత్రిమండలి గురించి వస్తున్నటువంటి అభిప్రాయాలు ఏమిటి, ప్రజలు ఏవిధంగా అనుకొంటున్నారు, అధికారులు ఏవిధంగా అనుకొంటున్నారు, విద్యార్థులు ఏవిధంగా అనుకొంటున్నారు, ఎన్. జి. ఓలు ఏవిధంగా అనుకొంటున్నారు, చివరకు అత్యుత్తమమైన హైకోర్టు కూడా ఏవిధంగా చెప్పింది? ఇన్ని విధాలుగా ఈ పరిస్థితిని గురించి నైతికంగా ఈ మంత్రి మండలి ఉండవలసిన పరిస్థితిలో లేదు అని చెప్పేటప్పుడు ఏవిధంగా వీరికి మారల్ రైటు అన్నదని అడుగుతున్నాను. తమకు తెలుసును, ఈ మధ్యనే ఒక సూపరెంటెండింగు ఇంజనీర్ ప్రమోషన్ విషయంలో హైకోర్టులో ఇచ్చినటువంటి జడ్జిమెంట్ విషయము తెలుసు. జస్టిస్ మాధవరెడ్డి గారు ఇచ్చిన జడ్జిమెంటులో ఒక ముఖ్యమైన అంశము మాత్రము చెప్పుతున్నాను. దాంట్లో చెప్పిన తరువాత కూడా ఈ ముఖ్యమంత్రిగారు లేక ఈ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు గాని ఏవిధంగా ఇంకా న్యాయంగా మంత్రిమండలిలో ప్రజల ముందు నిలబడగలుగుతాను, ఉండగలుగుతారు అని చెప్పగలుగుతున్నారని నేను అడుగుతున్నాను. ఆ జడ్జిమెంటులో చెప్పినటువంటి ముఖ్యమైన 1, 2 విషయాలు మాత్రము చెప్పుతాను. ఈ విధంగా హైకోర్టు జస్టిస్ చిన్నపరెడ్డిగారు హనుమాన్ కో ఆపరేటివ్ సొసైటీ సందర్భంగా చెప్పిన జడ్జిమెంటు ఉన్నది. ఈ విధంగా స్పెసిఫిక్ జడ్జిమెంట్సు ఇచ్చి, వాటిమీద మాలఫైడ్ ఎట్రిబ్యూట్ చేస్తూ యీ విధంగా వారియొక్క ఇంటిగ్రిటీనికూడా డౌట్ చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రిగా గాని, మంత్రిగా గాని యీ మంత్రిమండలిలో కొనసాగే హక్కు ఉన్నదా? ఆ జడ్జిమెంటు ముఖ్యమంత్రిగారికి వ్యతిరేకంగా వచ్చిందని గవర్నమెంట్ ప్లీడర్‌ను తీసివేశారు. ఎందుకు తీసివేశారంటే—ఆయన యీ సైట్‌ను చూపించటంవల్ల తీసివేశారట. ఇదెక్కడి న్యాయమో, ఎక్కడి చట్టమో, ఎక్కడి అర్థమో తెలియటంలేదు. ఈ పరిపాలన ఇంతటి దురహంకారపూరితంగా పడిస్తే—ఏవిధంగా నడుస్తుంది?

అర్థంకాకుండా ఉంది. ఆ గవర్నమెంట్ ప్లీడర్—తెలంగాణా ప్లీడర్ ఒక్కడే ఉన్నాడు. అతను బాక్‌వర్డ్ కమ్యూనిటీనుండి వచ్చిన అతను. ఆఖరుకు ఏ పరిస్థితికి వచ్చింది? హైకోర్టు చీఫ్ జస్టిస్‌గారు యీ గవర్నమెంటు ప్లీడర్ గురించి—ఇంకొకరిని ప్రపోజల్స్ ఇవ్వమంటే—"ఆయ్యా, మీరు చేసిన చరిత్ర చాలు; నేను ప్రపోజల్ ఇవ్వను; మీ ఇష్టంవచ్చినట్లు చేసుకోమని" చెప్పవలసిన పరిస్థితిలో—యీ విధంగా హైకోర్టు చెప్పవలసిన పరిస్థితిలో యీ నాడు ప్రభుత్వం నడుస్తుంటే ఎట్లా? ఇంతకుముందు ఒక్కొక్క మంత్రినిగురించి చరిత్ర చాలామంది చెప్పారు. మిత్రులు రత్నసభాపతిగారు, నాగిరెడ్డిగారు (ఇపుడు ఆయన శాసనసభ్యుడుగా లేరు అనుకోండి) ఒక్కొక్క మంత్రిని గురించి—వీరు యీ విధంగా చేశారు అని స్పెసిఫిక్ అలిగేషన్స్ చేసినటువంటి సంఘటనలు ఎన్ని జరిగినప్పటికి కూడ యీ విధంగా మంత్రులను పెంచుతూ పోతున్నారు. ఎన్నోవిధాల—వారి యొక్క కేరక్టర్ విషయంలోగాని, సీనియారిటీ విషయంలోగాని, ఎడ్మినిస్ట్రేషన్ విషయంలోగాని—వీరు అక్కరకురారు అని అన్నాగాని—మంత్రిమండలిలో వేశారు. ఆ తీసుకువచ్చిన కొత్తమంత్రులైనా ఏమైనా కనీసం న్యాయంగా పరిపాలనచేసే విధంగా ఉన్నారా అంటే—అటువంటివారిని తీసుకోలేదు. ఈ పరిస్థితులు తీవ్రమైన పరిస్థితులు. చరిత్ర ఇది ఉంది. ఈ విధంగా మంత్రిమండలి పెంచటం నిజంగా ఇది సిగ్గుచేటైన పనిగాక మరొకటి కాదని చెబుతున్నాను ఈ మంత్రిమండలి విస్తరణలో నిన్నగాక మొన్న స్టేటు మినిస్టర్‌గా జాయిన్ అయిన కొత్తమంత్రి—వారు యీ మంత్రిమండలిలోకి రాకముందే వారి చరిత్ర ఏవిధంగా ఉన్నది, వారు ఏవిధంగా చేస్తున్నారు అన్నది కొన్ని సంఘటనలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ఒక అప్లికేషన్. జిల్లా కలెక్టర్‌గారికి సుమారు 188 మంది సంతకం చేసినటువంటి అప్లికేషన్ ఇది. అందులో హరిజనులు, మాలలు, ఎరుకలవారు, వడ్డరివాండ్లు చాలా వెనుకబడి నానావస్థల్లో వీద పరిస్థితిలో ఉన్నటువంటివారు ఇచ్చినటువంటి అప్లికేషన్. ఆ అప్లికేషన్‌యొక్క సారాంశం—వారు వారి స్వగ్రామం అయిన అడ్డగూడూరులో 174 సర్వే నెంబరు కలిగిన 500 ఎకరాలు భూమి అక్కడ ఉన్న హరిజనులు, ఇపుడు పైన నేనుచెప్పిన వారందరు సాగుచేసుకొంటూ బ్రతుకుతున్న వారిని చాలా రోజులుగా ఆ భూమిమీదకు పోనివ్వకుండా ప్రయత్నంచేసి—యీ మధ్య వారు సాగుచేసుకొంటున్నప్పటికీ—వారిని అక్కడ తొలగించి యీ భూమిని బలవంతంగా ఇక్కడ ఉన్నటువంటి మంత్రిగారియొక్క అనుయాయులు వారియొక్క స్వంతభూమికూడ ఇంచులోనుంచి ఆ భూమికి ఎక్స్‌చేంజ్‌గా—అక్కరకురాని ఖరకావు, పడావు పూర్తిగా రాళ్ళతులు ఉన్నటువంటి ఆ భూమిని మార్పిడిచేస్తున్న సంఘటనలు జరుగుతున్నవి.

(శ్రీ వి. పురుషోత్తమరెడ్డి :—ఐదు సంవత్సరాలనుండి ఇపుడు ఉన్నవారు చేస్తున్నారు. మీరు తెలుసుకొని చెప్పండి.

ఒక గౌరవసభ్యుడు :—అధ్యక్షా, ఇది ఇంతకుముందుకూడ వచ్చింది. ఐదు సంవత్సరాలనుండి ఇతర రైతులు వీదప్రజలు చేస్తూవచ్చినపుడు—ఇపుడు

మీరు ఏదైతే చెబుతున్నారో, ఆ చెబుతున్నటువంటి ఆ ధరఖాస్తు ఇచ్చిన ప్రజా నాయకులుగాని, ప్రజలుగాని అక్కడకుపోయి ఇవాళ్టివరకు చూశారా? ఆ విధంగా వెళ్ళి విచారించిన స్థోనుత ఎవరికైనా ఉండెనా? న్యాయంగా కమ్యూనిస్టులు పోయారు. రెండుసార్లుపోయి చూసి దానిని ఎట్లా పంచాలి అనే దానిమీద పంచినపుడు,— ఇవన్నీకూడ ఉన్నవి. అంతేగాని, ఊరికే పేద ప్రజలకు ఇవ్వలేదు అంటే ఎట్లా? మీదప్రజలు ఎంతమంది దున్నుకొన్నారు? ఏదైతే ధరఖాస్తు తెచ్చారో ఆ తెచ్చినవారిదగ్గర ఎంతభూమి ఇవాళ పికము, ఇవాళ ఏదైతే తేరావాలో ఉన్నదో, నద్దిమింజ్యాలలో ఎన్ని కబ్జాలు పెట్టుకొని కూర్చున్నారు? అక్కడ ఉండిన రైతులను అంత హింసిస్తుంటే అక్కడ స్థానం ఉన్నదా? ఇవాళ మీరు చెబుతున్నారు. వాస్తవంగా ఊరికిపోయి తేలుసుకొని గౌరవసభ్యులు మాట్లాడితే బాగుంటుంది.

(శ్రీ) టి. పురుషోత్తమరావు:—అధ్యక్షా, మంత్రిగారు వారంతటవారుగా యీ విషయం అడగటం చాలా అభినందిస్తున్నాను. ఈ అప్లికేషన్ తమ దగ్గరకు పంపిస్తాను. కలెక్టర్ గారికి వచ్చింది. ఈ విషయంలో ఇంపార్షియల్ ఆఫీసర్ను—ఒక కలెక్టర్ రేంక్ ఆఫీసరును ఎంక్వయిరీ వేయడానికి మీరు ప్రభుత్వాన్ని ఒప్పిస్తే నేను తప్పకుండా యీ ఎంక్వయిరీలో నిరూపిస్తానని మనవి చేస్తున్నాను. వివరాలలోకి పోవాలంటే సమయంలేదు. ఈ 500 ఎకరాలలో 80 ఎకరాలు వారి కుటుంబానికి సంబంధించినటువంటి దగ్గర సంబంధం ఉన్న వ్యక్తులు ఆ భూమిని కబ్జా చేసుకొన్నారు. నేను ముఖ్యమంత్రిగారికి యీ విషయంలో ఉన్న వివరాలన్నింటితో ఉత్తరం వ్రాస్తాను. దానిమీద మీరు ఎంక్వయిరీ చేస్తే నేను నిరూపించటానికి సిద్ధంగా ఉన్నాను. అదేవిధంగా యీనాడు జరుగుతున్నటువంటి పరిస్థితులలో—మంత్రులు ఎడ్మినిస్ట్రేషన్లో అడుగడుగున ఇంటర్ఫియర్ అయిన పరిస్థితులలో యీనాడు మన రాష్ట్రంలో ఉన్న ప్రజలే కాదు; అధికారులేకాదు; దేశం మొత్తంగా మన రాష్ట్రమంత్రివర్గాన్ని గురించి అనుకొంటున్నారు. నిన్నగాకమొన్న బద్రీవిశాల్ పిట్టిగారు సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఆ విషయంలో కన్క్లూడింగ్ సెంటెన్స్ చెబుతాను. ఈనాడు యావత్ దేశానికి సంబంధించిన యావత్ ప్రెస్ యొక్క కౌన్సిల్ ఎంతటి ప్రాధాన్యత ప్రాముఖ్యత యీనాడు దేశంమీద మన మంత్రిమండలి గురించి వారియొక్క అభిప్రాయం ఏవిధంగా ప్రతిబింబిస్తున్నదో మీరు ఆలోచించండి. దాంట్లో ఏమి చెప్పారు? "This Session is firmly of opinion that in the interests of national integration which is the preoccupation of all and specially in the interests of Harijans, Sri Thimma Reddy is unworthy of the position he holds..."

ఇది నేను, అనేమాట కాదు. యావత్ దేశంలో ఉన్నటువంటి చాలా బాధ్యత కలిగినవారికి యీ అభిప్రాయం ఉంది. మన మంత్రిమండలి గురించి దేశములో ఉన్నటువంటి అన్ని ప్రాంతాల నుండి, అన్ని రంగాల నుండి అన్నిమూలల నుండి యీనాడు యీ అభిప్రాయం కొనసాగుతుంటే "ఇంక మేము ఏదో చేస్తాము; ఇదంతా ఏదో పడనివారు గిట్టనివారు అంటున్నారు" అని అనుకోవటం చాలా

పోరపాటు అని మనవి చేస్తున్నాను. ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులు ఇప్పటి కైనా గుర్తించలేదు. నేలపైన మనం ఇక్కడ కూర్చున్నాము. ఏ విధమైన వాతావరణంలో ఉన్నాము? ఈ సభలో విజిటర్స్ గేలరీలో ఒక విజిటర్ ఆయినా వచ్చే పరిస్థితి లేదు. నెలరోజులుగా యీ శాసన సభలో ఏ విధంగా చర్చలు జరుగుతున్నవి అనేది చూసే భాగ్యం కూడ యీనాడు మన ప్రజలకు లేదు. ఆ పరిస్థితిలో మనం యీనాడు ఈ శాసనసభలో చర్చలు జరుపుకొంటున్నాము. అయితే మనం యీ వాస్తవాలన్నింటిని మర్చిపోయి కేవలం కొంతమంది స్వార్థపరులు అటువంటి పరిస్థితిలో ఉన్నారు కాబట్టి మేము తలుపులు వెట్టుకొని యీ శాసనసభలో మేము చర్చలు జరుపుకొంటున్నాము అని అంటే మాత్రం ఇది హాస్యాస్పదమని మనవిచేస్తున్నాను. ఈనాడు విద్యార్థుల పరిస్థితులు మీకు తెలుసు. శిమాసాలుగా విద్యార్థులు పడుతున్న బాధలు కష్టాలను- పిటన్నింటిని- కేవలం వీదో అర్చిన్స్ అని ఇంకేదో రెండు బూడి మాటలతో - పోలీసు బలగంతో కాపలాతో ఉన్న మంత్రులు మాట్లాడటం చాలా సిగ్గుచేటు అని మనవిచేస్తున్నాను. బూన్ శివ కమీషన్ జరిపిన పరీక్షలు చూడండి. ఈనాడు ప్రపంచ చరిత్రలోనే ఎక్కడా పరీక్షలు జరపటానికి సైన్యాన్ని తీసుకువచ్చి నిలబెట్టి పరీక్షలు జరపలేని పరిస్థితి మాకు కనిపించలేదు. ఏ జార్ చరిత్రలోనో జరిగిందని చెబుతారో ఏమో మాకు తెలియదు. తెలంగాణాలో యీ విధంగా భయానకమైన పరిస్థితులు ఉండి, తీవ్రంగా అన్యాయాలు జరుగుతుంటే ఇక్కడ రాజకీయంగా పూర్తిగా పొలిటిసైజ్ డిజాచరీ చేస్తున్నటువంటి యీ ముఖ్యమంత్రి గారు తెలంగాణాలో ఉన్నటువంటి వాయకత్వాన్ని రాజకీయ పరిస్థితులను ఏ విధంగా కలుషితము, కుళ్లు చేస్తున్నారో ఆలోచించండి. ముఖ్యంగా నామినేషన్స్‌లో డిస్క్రిమినరీ పవర్స్ ఉన్నప్పుడు---యీనాడు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక్కనాడైనా వీవైనా బోర్డుగాని, ఒక సంస్థ యొక్క అధ్యక్షుడిని— డిస్క్రిమినరీ పవర్ ఏదైనా సద్భావంగా వినియోగించిందా? ఏదైనా కనీసం ఒకటి అయినా ఉన్నదిఅని మీరుఅనగలరా? ఈనాడు కేవలం పొలిటికల్ పర్పసెస్ కోసం వెస్టెడ్ ఇంటరెస్టు కోసం ఎప్పుడైనా రాజకీయంగా కుర్చీకడులుతుందని అన్నప్పుడు ఎవరినో ఒకరిని తీసుకువచ్చి నీవు ఆర్.టి.సి. చైర్మన్‌వు, నీవు ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్‌వు, నీవు ఖాదీబోర్డు చైర్మన్‌వు ఎక్కడా స్థానం లేకపోయినా మీకు స్థానం చూపిస్తున్నాము, మీకు చేతనైనది మీరు చేసుకోమనడం తప్పితే ఏదైనా న్యాయంగా డిస్క్రిషన్ పవర్‌లో చేస్తున్నారా? ఇప్పుడే అనుకొంటున్నారు. ఈ ఎక్స్‌పాన్షన్ చేసినటువంటి మంత్రిమండలే కాక యింకొక ఆయనను ఆర్.టి.సి. చైర్మన్‌ను చేస్తారట ఇంకొక ఆయనను ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మన్ చేస్తారట. యింకొక ఆయనను ఆగ్రో ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ చేస్తారట. ఇదంతా తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజలు సంతోషపడతారని కాదు. ఇక్కడ ఉన్నటువంటి శాసన సభ్యులు ఊళ్ళలోకి పోలేకపోయినా తెలంగాణ ప్రజల అభిప్రాయానికి పిరు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నా ఏదో కొంతమందిని రక్షించుకోడానికి చేస్తున్నటువంటి కుతంత్రం మాత్రమే. ఇది ప్రజాస్వామ్యానికి భంగం అని మనవిచేస్తున్నాము. ఈనాడు

కొంతమంది తెలంగాణవారికి యిచ్చినప్పుడు అక్కడ ఆంధ్రవారు ఏమి అనుకుంటారోనని ఆంధ్ర ప్రాంతానికి యివ్వాలి. ఈ విధంగా తెలంగాణ ఆంధ్ర, ఆంధ్ర తెలంగాణ, వీళ్ళను ఎట్లాగైనా సంతోషపెట్టాలి. ఈ సభలో ఉన్న మనం యిటువంటి హాస్యాస్పదమైన పరిస్థితులలో ఈనాడు చర్చలు జరుగుతూ ఉంటే ఏమని చెప్పాలి. అదే విధంగా నామినేషన్స్. స్టేట్ లెవల్‌లోనే కాదు. జిల్లా లెవల్‌లో జరుగుతున్నటువంటి ఉదంతాలు కూడ మీకు తెలుసు ఈమధ్యనే మార్కెటింగ్ కమిటి మెంబర్స్ నామినేషన్ వచ్చినది. ఆఫీసు ఫైల్ వ్యతిరేకంగా వచ్చినా చట్టాన్ని కూడ దృష్టిలో పెట్టుకోక, మేన్ డెటరీ ప్రొవిజన్స్‌ను వయిలేట్ చేస్తూ నామినేషన్ చేసినటువంటి పరిస్థితి మీకు తెలుసు. చట్టానికి రూల్స్ అడాప్ట్ కాలేదు. మెంబర్స్‌ను నామినేట్ చేసినారు. ఎలక్షన్ చేసే పరిస్థితిలేదు. కాబట్టి తిరిగి ఏమి చేయాలనే కక్కుర్తిలో పడుతున్నారు. ఈ విధంగా ఎన్నెన్ని చెప్పాలి. ఒక్కటి మాత్రం శాసన సభ్యులు గుర్తించవలసిన అవసరం ఉన్నది. ప్రజలలో ఈ శాసన సభ్యులపైగాని ఈనాడు నడుస్తున్నటువంటి పొలిటికల్ పార్టీలపైగాని పూర్తిగా అసంతృప్తి ప్రబలిపోయింది. ఈ పార్టీలన్నీ శాసన సభలోనో మరెక్కడనో ప్రజల యొక్క అవసరాలను గుర్తించకుండా ప్రజా పోరాటానికి వ్యతిరేకంగా చేస్తే మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో ఈ విధంగా రాజకీయ పార్టీలను పూర్తిగా పతనం చేస్తే మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈ నాడు ఉన్న తీవ్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా అడుగడుగునా అన్యాయాలు చేస్తూ, పొలిటికల్ ఇంటర్ ఫియరెన్స్ చేస్తూ, ఏ ఒక్క మనిషి రాజకీయంగా నాపై వ్యతిరేకం చేస్తూ ఉంటే అతనిని ఏ విధంగా కించపరచాలి, ఏ విధంగా భంగపరచాలి అని ప్రయత్నం చేస్తూ ఉన్నారు. ఒక ప్రక్కన ప్రజలను నిరంకుశంగా కొట్టిస్తూ జైలులో పెడుతున్నారు. ఆంధ్రరాష్ట్ర చరిత్రలో యిక్కడ జైలులో యింత మంది నిండిన సంఖ్య ఎన్నడైనా ఉన్నదా? వెయ్యిమంది ఉండే జైలులో 4 వేలు 5 వేలమందికి కుక్కిపెట్టారు. వరంగల్లు జైలులో నాఅనుభవం చెబుతాను. డా.టి.ఎస్. మూర్తి గారుకూడ వరంగల్ జైలులో ఉన్నారు. 600 మంది ఉండే దానిలో మూడువేలు నాలుగువేలవరకు పెట్టారు. సమయానికి తిండి లేదు, అక్కడ జైలులోకి వచ్చినవారందరు ఏ విధంగా గగ్గోలు పడి చచ్చినారో చూచినటువంటి నాకు టి. ఎస్. మూర్తిగారికి అ బాధ తెలుసు. ఈ విధంగా 9 మాసాలుగా జరుగుతున్న పరిస్థితులలో, పూర్తిగా ప్రజా జీవితము స్థంభించిపోయిన పరిస్థితులలో వారానికి వారానికి 144 సెషన్ పెంచుతూ యింకా ఇక్కడ మేము ప్రజాసామ్యం నడుపుతున్నాము, ఇక్కడ సాధారణ పరిస్థితులు ఉన్నవి, మాకు అసెంబ్లీలో మెజారిటి ఉన్నది, మమ్మల్ని ఎవరు ఆడగడానికి వీలు లేదంటే న్యాయమా? తమరు చూస్తున్నారు. పరిస్థితులు చాల తీవ్రంగా ఉన్నవి. తెలంగాణా పరిస్థితిని తప్పకుండా చర్చించాలి ఇట్లాంటి తీవ్రపరిస్థితులలో దీనినిగురించి శాసనసభలో చర్చించకపోతే అన్యాయం చేసినవారం అవుతామని తమరు తెలిపిన విషయం నేను జ్ఞాపకం చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు నన్ను పెక్కిరించవచ్చు, నవ్వవచ్చు, పేకోస్పీయర్ గారి కొటేషన్ నాకు జ్ఞాపకం

వస్తున్నది. He laughs and laughs,yet he is a villain ఇటువంటి తీవ్రమైన పరిస్థితులలో ఈ ప్రభుత్వం మూడు నెలలు నడవవచ్చు, 6 నెలలు నడవవచ్చు, ఈ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రభుత్వంలో ఉండవచ్చు, మరెవరైనా ఉండవచ్చు దీనికి మీరు యింకా ఎదురిదితే, వాస్తవపరిస్థితులు గుర్తుంచుకోక యింకొకరిని మంత్రిని చేస్తాను, యింకొకరిని డిప్యూటి చీఫ్ మినిష్టరునుచేస్తాను. లేక నా మనిషి ఎవరైనా చీఫ్ మినిష్టరును చేసుకుంటాను అని పొలిటికల్ ఆడ్జస్ట్ మెంట్ తో అయ్యేపని కాదు అని మనవిచేస్తున్నాను. ఇది చాల తీవ్రమైన సమస్య. ఈనాడు ఈ తీవ్రత,యావత్తు సమాజం మీద పడ్డది. యావత్తు సమాజం అడుగడుగున యిటువంటి తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోడానికి సిద్ధంగా ఉన్న ఈ సందర్భంలో యింక ఏసూత్రం జాప్యం చేసినా ప్రమాదమని మనవి చేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

వావిలాల గోపాలకృష్ణయ్య :—గోవిందరావుగారు డిప్యూటి స్పీకరుగారు ఉండగా ఎమ్. టి. రాజుగారిమీద ఒక పిటిషన్ వున్నదని చెపితే అది శమ ఛాంబర్ లో యివ్వమన్నారు. అది మీకు వచ్చినదా? వస్తే ఏమి చేస్తారు?

Mr. Speaker :—It was presented to me by Sri K. Govinda Rao at 12.05 p. m. in my chambers. I am going to send it to the Chief Minister for ordering an enquiry into it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రిపోర్టు తెప్పించి మళ్ళీ మాకు యిప్పిస్తారా?

Mr. Speaker :—A petition was given to me in my chambers at 12.05 p.m. It was presented to me by Sri K. Govinda Rao. I am sending it to the Chief Minister for ordering an enquiry.

Sri K. Brahmanda Reddy :—They could have given it to me. What is the effect of giving it to the Speaker?

Mr. Speaker :—It does not make much difference whether it is given to me or to the Chief Minister outside. It is only a request that it may be given to the Chief Minister. I am sending it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—తమరు మళ్ళీ రిపోర్టు తెప్పిస్తేనే మాకు ఉపయోగం వున్నది.

Mr. Speaker :—After the enquiry is over.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు పైంపెట్టి ఈలోగా తెప్పించమని అన్నప్పుడే దానికి ఉపయోగం ఉన్నదిగాని, లేకపోతే పోస్టులో వేసినా ఒకటే.

Mr. Speaker :—After the enquiry is over, then members can ask....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇమాట తమరు అడిగితే సరిపోతుంది. ఈలోగా రిపోర్టు తెప్పించమని చెప్పండి.

Mr. Speaker :—After the enquiry is over, I expect the Chief Minister to inform the House the result of the enquiry. He has agreed.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంత టైమ్‌లో రావాలని మీరు టైమ్ ఫిక్స్ చేయండి.

Sri Vavilala Gopalakrishnayya :—Within what time should the enquiry be over ?

Mr. Speaker :—I do not know. It all depends upon—I have myself not gone through it. It seems to be a fairly big petition running into 20 or 30 pages. It contains a number of allegations. It may require 2 to 3 months.

(శ్రీ) కె. గోవిందరావు :—ఈ రాష్ట్రంలో ఎవరో ఒక అధికారికి యిచ్చి అది చేయమంటే యిప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో అది సాధ్యమయ్యే పని కాదు, ఉపయోగంకూడ ఉండదు. In all fairness and also to him and also to all of us, it is quite proper that it is referred to C. B. I. for a thorough investigation.

Mr Speaker;—The Chief Minister will get it examined by an officer whose integrity we cannot question.

(శ్రీ) బి. రత్నసభాపతి :—అధ్యక్షా, మనం ఇండస్ట్రీస్ గురించి మాట్లాడేటప్పుడు 48 వ సంవత్సరంలో ప్రధానంగా భారత ప్రభుత్వం పరిశ్రమలు పెంచడానికి యిదమిద్ధమైన పద్ధతిపైన చేయాలనే ఉద్దేశ్యంతో ఒక రిజల్యూషన్ తీసుకునవచ్చారు. అది నాకు యిప్పుడు జ్ఞాపకం వస్తున్నది. స్వతంత్రం వచ్చిన కొద్దిరోజులలోనే మనం చాల ఉత్సాహంతో పరిశ్రమలను పెంచుకోవాలని ప్రయత్నాలు చేశాము. అపుడు అందులో ఉన్న సారాంశం చదువుచున్నాను. The High lights of the 48 Industrial resolution is to secure a continuous increase in production and its equitable distribution and that the State must play progressively active role in development of the Industry. ఇది ప్రధానంగా ఆ రోజు రిజల్యూషన్‌లో పెట్టి ప్రభుత్వం పైన ఒక బాధ్యత పెట్టారు. అప్పటి పరిస్థితులలో అది బాగుందని అనుకున్నారు. 56 వ సంవత్సరంలో అది అమెండ్ చేయవలసి వచ్చింది. 48–56 వరకు పరిశ్రమలు పెంచడంలో కొన్ని లోపాలు గుర్తించాము. అది ప్రధానంగా అన్ని రాష్ట్రాలు సమానమైన ప్రతిపత్తితో పెరగటంలేదు, ఆర్థికంగాను, అందులో బ్రిటిష్ వారు ఉండగానే కొన్ని రాష్ట్రాలలో అభివృద్ధి జరిగింది కొన్ని రాష్ట్రాలలో అభివృద్ధి జరగలేదని అన్ని రాష్ట్రాలలో సమానంగా ఆర్థికాభివృద్ధికి దోహదం కలిగించడానికి 56 లో ఒక రిజల్యూషన్ (శ్రీ) నెహ్రూగారు తెచ్చారు. అపుడు కూడా వారు తెలియజేసింది రాష్ట్రాలన్నీ ఒకే లెవెల్‌లో డెవలప్ అవడంలేదు కనుక వెనుకబడ్డ రాష్ట్రాలకు ప్రోద్బలం యివ్వాలనే ఉద్దేశ్యంతో చేశారు. ఆదేవిధంగా పెర్ కేపిటా ఇన్‌కమ్ తీసుకున్నప్పటికీ ఒక రాష్ట్రంలో ఉన్నట్లు యింకొక రాష్ట్రంలో లేకుండా మొత్తం దేశంమీద సమగ్రమైన ఆర్థికాభివృద్ధి కాలేదనే ఉద్దేశ్యంతో చేశారు. ఇప్పటికి 21 సంవత్సరాలు అయింది. మన ముఖ్యమంత్రి

గారు ఇండస్ట్రీస్ డెవలప్ చేయాలని శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. కాని స్టేట్ మెంట్స్‌ద్వారా పత్రికా ప్రకటనద్వారా మనకు అర్థం అవుతుంది, ఈ రోజు డెవలప్‌మెంట్ చూస్తే ఒకటి అర్థం అవుతుంది. మన రాష్ట్రం వెనుకబడి ఉంది. మిగతా రాష్ట్రాలు ముందుకు పోతున్నాయి. ముఖ్యంగా కారణం మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వానికి ఈ రెంటికి ఉన్న సంబంధాలుపైన అభివృద్ధి మనకు అర్థం అవుతుంది 66 లో చేసిన తీర్మానం యిూరోజున అమలు కాకపోవడం శోచనీయం లోపం ఎక్కడ ఉందో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. 51 నుంచి యింతవరకు మనకి లెక్కల ప్రకారం డెవలప్‌మెంట్ అయినవి ఉన్నాయి. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇండియా అని ఉంది. వారు ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ ప్రాజక్టు మనకిచ్చివి కాకుండా లోను కూడా యిస్తున్నారు. గ్యారంటీ యిస్తున్నారు. ఇవన్నీ చూస్తే యీనాడు గుజరాత్, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్ వారికి ఆర్థిక సహాయం 70 శాతం తీసుకుంటున్నారు. మిగతా రాష్ట్రాలన్నీకూడా 66-68 కి 25 శాతం వచ్చింది. 17 సంవత్సరాలుగా కృషిచేసి ఆర్థిక సంస్థలన్నిటికీ కూడా మనం తీసుకున్న సహాయం లెక్క పెడితే 75 శాతం ఈ 8, 4 రాష్ట్రాలకు పోయింది మనరాష్ట్రం వెనుకబడ్డరాష్ట్రంగాఉంది. తరువాత ఇండియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. అందులోంచి ఎంతశాతం మనరాష్ట్రానికి వచ్చిందనిచూస్తే మహారాష్ట్ర 19 శాతం, మద్రాసు 14 శాతం వెస్టుబెంగాలు 11 శాతం ఆంధ్ర, గుజరాతు చాలాఉన్నాయి. అయితే మనరాష్ట్రానికి చేరబడింది 7 శాతం మాత్రమే. ఈవిధంగా లెక్కపెడితే దేనివల్ల ఆర్థికంగా ఇండస్ట్రియలుగా డెవలపు అవడానికి అవకాశంఉందో అవిమట్టుకు మనకి కలుగలేదు. తరువాత సెంట్రల్ ప్రాజెక్టు 51–66 వరకు ఎట్లా ఏపద్ధతిపైన యేరాష్ట్రానికి యెంత వచ్చిందో నెబుతున్నాను. మధ్యప్రదేశ్ మొత్తం 2,450 కోట్ల రూపాయలు, భారతదేశంమొత్తంపైన అన్నిరాష్ట్రాలలో సెంట్రల్ గవర్నమెంటు ప్రాజక్టు యేర్పర్చారు. అందులో మధ్యప్రదేశ్ 450 కోట్లు తీసుకుంది. వెస్ట్ బెంగాల్ 608 కోట్లు తీసుకుంది. బిహార్ 860 కోట్లు, మద్రాసు 345 కోట్లు, అయితే ఆంధ్ర 126 కోట్లు లోపుగా ఉన్నట్లుఉంది. కనుక 51 నుంచి 68 వరకు ఒకసారి మనం సమీక్షిస్తే సెంట్రల్‌గవర్నమెంటువారు మనకిచ్చినట్లయితే ఇండస్ట్రియల్ డెవలపుమెంటు అవడానికి ఎంతవరకు చూపించారో అర్థం అవుతుంది. దానికి లోపం ఎక్కడఉంది. మనకి పరపతి తక్కువా, పలుకుబడి తక్కువా, మనంచెప్పవలసిన విషయాలు చెప్పలేదా, మనకి పాపులేషన్ బేసిస్ పైన కాని ఫారిన్ ఎక్ఛేంజి ఎరన్ చేసిన దానిపైనగాని ఏవిధంగాచూసినా మనకి రావలసిన కోటా రాలేదని అర్థంఅవుతోంది. దానిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో యేమిచేయబోతున్నారో సెంట్రల్‌గవర్నమెంటు మనకి యేమి ఇన్వెస్టు చేస్తారో దానివల్ల మనకి ఆర్థికంగా ఇండస్ట్రియలుగా జరగవలసిన అభివృద్ధిఅంతా దానిమీద ఆధారపడిఉంది, కనుక మేము ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాము. ఇప్పటికే మనం వెనుకబడివున్నాం. చాలాఅన్యాయాలు జరిగాయి. అన్యాయాన్ని యేవిధంగా సర్దుకురాగలం. కేవలంమనరాష్ట్రంలో

వున్న ఆర్థిక వనరులు దెవలపుచేసుకుని మన పైన మనం ఆధారపడగలమా? మొన్న ఫైనాన్స్ కమిషన్ యిచ్చినడబ్బు సరిపోతుందా. ప్రొహిబిషన్ తీసే స్తే సరిపోతుందా? ఏదైనా ఇండస్ట్రీశాని, దెవలపు కావాలంటే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీశాని, యేదైనా అన్నిఇండస్ట్రీస్ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎంత వరకు సృష్టించగలుగుతారో దానిపై ఆధారపడిఉంది. ఈ ఇనుఫ్రాస్ట్రక్చర్ చేయాలంటే రోడ్సుకావాలి పైవేస్ కావాలి. ఈరోజు 21 సంవత్సరాలుగా మన ఆంధ్రదేశంలో రైల్వేస్ కొత్తవి ఎన్నివేశారు? నేషనల్ పైవేస్ కొత్తగా ఎన్నిక్ట్టారు. ట్రాన్స్‌పోర్టు అభివృద్ధి ఎంతవరకుచేశారు అనేవి చూడాలి, ఇండస్ట్రీస్ పెరగాలంటే బిలిస్ట్‌లో వున్న 58 లో పాస్‌చేసిన రిజిల్యూషన్‌లో 2, 8 భాగాలున్నాయి. ఆ రెండు, మూడు భాగాలు మన వనరులపైన అభివృద్ధిచేసుకోవాలి ఈ రెండు మూడు భాగాలు అభివృద్ధికావాలంటే ఈ ఎ లిస్ట్‌లోవున్న సెంట్రల్ గవర్నమెంట్ వారు చేసే కార్యక్రమంపై ఆధారపడి వుంటుంది. ఈరోజుబడ్జెటులో ఎంతకేటాయిస్తున్నారో తెలియదు. 19 కోటు అన్నారు, మొన్నయిచ్చిన ప్లాన్‌లో ఇదిమేమిచాలుతుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చేశామంటున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఇండస్ట్రీస్ పెరగడానికి పెద్దఇండస్ట్రీస్ మనకి రావడానికి వారిపైన మనం ఎంతవత్తిడి తెచ్చామో ఏది సాధించుతున్నాము అనేది పర్యవేక్షణ చేయించాలని కోరుతున్నాను. మనకిచ్చిన ఇన్‌ఫర్మేషన్‌బట్టి మనకి ఘోరమైన అన్యాయం జరిగింది. కేంద్రం 58 లో రిజల్యూషన్ ప్రకారం ఏరాష్ట్రం వెనుకబడిఉందో ఏరాష్ట్రంలో ఇండస్ట్రీస్‌లేవో ఆ వెనుకబడ్డతనాన్ని రద్దుచేసి అభివృద్ధికి దోహదంయిచ్చింది. ఇండస్ట్రీస్ ఎందుకుపెట్టలేదో అనేది మనం వారిమీద ఇంపైస్ చేయలేక పోయామా, దెబ్బలాడ లేకపోయామా, ఏకారణంవల్ల అని ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. దానిని పరీక్షించవలసిఉంది. చాలా స్రాఫీగా వున్నది. ఇంకా, కొంచెం డిటెయిల్డుగా ఎంక్వయిరీ చేసి—నేను చెప్పినట్లు పైవవర్ కమిటీని వేసి క్షుణ్ణంగా కావలసిన డిటెయిల్సు అన్నీ యిస్తే దానివల్ల అభివృద్ధికి దోహదం చేయగలుగుతామని నేను అనుకుంటున్నాను. ఇంక, మన రాష్ట్రంలో జరిగే వ్యవహారం వున్నది కోద్దో. గొప్పో మన ప్రభుత్వంగాని కేంద్ర ప్రభుత్వం గాని ప్రభుత్వరంగంలోగాని, ప్రయివేటు రంగంలోకాని 120 కోట్లరూపాయలతోపాటు ఇండస్ట్రీస్ పెట్టిన వ్యవహారం చూస్తే ఇవంతా కేవలం ఒక ప్రాంతంలోనే కాన్ సెంట్రేట్ చేశారు. ఇవ్వుడు చల్లా సుబ్బారాయుడు గారు కూడా చెప్పారు. ఒక ప్రాంతంలోనే కాన్ సెంట్రేట్ చేస్తే—దాని వల్ల ప్రాంతం అభివృద్ధి కావచ్చు కాని. అభివృద్ధి కాని ప్రాంతాలు ఇతర రాష్ట్రాలలోకంటె ఆంధ్ర ప్రదేశలో ఎక్కువగా వున్నాయి. ఇప్పుడు అట్లా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావడానికి వీలులేని పరిస్థితి వచ్చింది. రాయలసీమ విషయం తీసుకుంటే రాయలసీమ మహోరభలో మనం అనుకున్నాము—21 సంవత్సరం తరువాత మనకు జ్ఞాపకం వచ్చింది మనకూ ఒక ప్రాంతం వున్నది, మన ప్రాంతం అభివృద్ధి కాకుండా వెనుకపడివున్నది. అని తమరుకూడా ఆనాడు మీటింగులో చెప్పారు. 120 కోట్ల రూపాయలు ఖర్చుచేసే సెంట్రలు గవర్నమెంటు, స్టేటు

గవర్నమెంటూ కలిసి పరిశ్రమలు పెట్టితే ఒక్క పరిశ్రమ అయినా కాని ప్రభుత్వ రంగంలో రాయలసీమలో పెట్టిన పాపాన పోలేదు. మరి, ఆ ప్రాంతం అభివృద్ధి కావాలంటే ఎట్లా అవుతుంది ? అక్కడ వనరులు లేవా ? మినరల్ గా ఇండస్ట్రీస్ పెట్టి అభివృద్ధి చేయడానికి వీలు లేదా ? ప్రభుత్వం సమర్పించిన రిపోర్టులలోనే చూస్తే బ్రహ్మాండమైన అవకాశాలున్నాయి, పరిశ్రమలు పెట్టడానికి. కాని, ఆ ప్రాంతం అభివృద్ధి కావడానికి ఆ వనరులు అభివృద్ధి చేయడానికి, అక్కడ పరిశ్రమలు పెట్టడానికి ఇంతవరకూ ప్రభుత్వానికి ఆలోచన తట్టలేదు. 120 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. పరిశ్రమలు పెట్టారు. అందులో 107 కోట్ల రూపాయలు ఒక్క హైదరాబాదులోనే ఖర్చు చేశారు. పెద్ద పెద్ద పరిశ్రమలు పెట్టారు. 20 కోట్ల రూపాయలు మాత్రం విశాఖపట్టణంలో పెట్టారు. నిజంగా, నేను తెలంగాణా సెపరేటు కావాలనేవారిలో ఒకడను. కారణం ..

శ్రీ సి. వి. కె. రావు :— ఎందుచేత ?

శ్రీ వి. రత్నసభాపతి :— మంచి ప్రశ్న వేశారు, చాలా మంచిసమయంలో అడిగారు. ఇటువంటి ప్రశ్నలు అడిగితే నేను సంతోషిస్తాను. ఆంధ్రకు అన్యాయం జరుగుతోంది. అందుచేత; మనం బయటకుపోయి కావలసిన వనర్లు సమకూర్చుకోడానికి అవకాశం వుంటుంది 107 కోట్ల రూపాయలు యీ నాడు తెలంగాణాకు ఖర్చు చేశారు. విశాఖపట్టణంలో ఖర్చుచేసింది 20 కోట్ల రూపాయలు కూడా లేదు. అదికూడా ఎన్నో బాధలు పడితే వచ్చింది. అది కూడా దానికివున్న లొకేషనల్ అడ్వాంటేజస్ వల్ల వచ్చింది కాని ప్రభుత్వ ప్రయాసవైన కాదు. ఈ నాడు సి. వి. కె రావుగారు వున్న కాకినాడ బ్రహ్మాండమైన అభివృద్ధి కావడానికి అవకాశం వుంది. మరి, ఆయన ఎందుకు వ్యతిరేకిస్తున్నాడో అర్థం కావడం లేదు.

శ్రీ సి వి. కె. రావు :— నేను రెయిజ్ చేయినంతమాత్రాన అభివృద్ధి—

మిస్టర్ స్పీకర్ :— సముద్రానికి దగ్గరగా వుంది కాబట్టి ఇట్ యీజ్ సింకింగ్.

శ్రీ వి రత్న సభాపతి :—ఇదీ పరిస్థితి తరువాత. ప్రభుత్వ రంగంలో చాలా ఇండస్ట్రీస్ వున్నాయి. కాని. హైదరాబాదు అల్విన్ మెటల్ వర్క్సుగాని, సింగరేణి కాలరీస్ గాని—ముఖ్యమంత్రిగారిచ్చిన నోటులో చెప్పారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీగాని, ఆల్కహాల్ ఫ్యాక్టరీ కాని—వీటి తీసుకున్నప్పటికీ కూడా లాసే కనిపిస్తోంది అల్విన్ మెటల్ వర్క్సులో సుమారు 40 లక్షలరూపాయల లాస్ అన్నారు, సింగరేణి కాలరీసులో 97 లక్షల లాస్ అన్నారు. హైదరాబాదు కెమికల్స్‌లో 42 వేల రూపాయల లాస్, అజంజాహి మిల్సులో 25 లక్షలు లాస్ అన్నారు. లాసెస్ వచ్చినంతమాత్రాన ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు పెట్టవలసిన అవసరం లేదనేది మాత్రం లేదు. లాస్ వచ్చినప్పటికీ కూడా మన ఆశయాలు, అబ్జక్టివ్, ఎయిమ్స్ ఎచీవ్ అయ్యేటట్లు వుంటే—డజ్ నాట్ మాటర్. కాని, ఆ అబ్జక్టివ్ ఏమిటో క్లియరుగా చెప్పాలి. ఏమి సాధించడానికి ప్రభుత్వం తరపున

ఇండస్ట్రీస్ పెడుతున్నారు? ఇందులో రెండు వున్నాయి. ఒకటి, పన్నుల భారం తగ్గించుకొని, యీ ప్రభుత్వ పరిశ్రమలలోంచి డబ్బు సంపాదించి ప్రభుత్వం యంత్రాంగం నడపడానికి, అదే అబ్జక్టివ్ అయితే, లాసెస్‌కు కారణం ఏమిటి? రెండవది ఇండస్ట్రీయల్ రిలేషన్స్—వర్కర్సుకు మంచిమంచి సదుపాయాలు కలిగించేది. ఇండస్ట్రీయల్ రిలేషన్స్ ఎట్లావున్నాయని చూస్తే—మొన్ననే మంత్రి గారి దగ్గరనుంచి నేను తీసుకుని చూచాను—ప్రభుత్వ రంగంలో వున్న పరిశ్రమలు 10. కాని, ప్రతి పరిశ్రమలోకూడా స్ట్రయిక్స్ జరిగాయి. పరిశ్రమలలో 67 సంవత్సరంనుంచీ స్ట్రయిక్ జరుగుతూ వుంటే ఆ డిస్ప్యూట్ ఇంతవరకూ తేలలేదు. మూడవది, ప్రయివేటు ఎంట్రప్రనర్సు ముందుకు రాకపోతే అటువంటప్పుడు ప్రజలకు, కన్స్యూమర్సుకు అతి ముఖ్యావసరాలైన ప్రొడక్ట్సు యిక్కడ ఉత్పత్తి చేస్తున్నాము అంటే అది ఒక విధంగా నేను అర్థం చేసుకోగలను. But we are now going into a field where there is lot of scrap. ఈనాడు రిపబ్లిక్ పోర్టి వున్నది. అందులో చాలా డబ్బు పెడుతున్నాను. కాల్ బేరింగ్సు వున్నది. ఎందుకు? పంజాబులో చాలా ఫ్యాక్టరీలు వున్నాయి, వారు మనతో కంపీట్ చేస్తున్నారు ఈనాడు యీ రెండు ఫ్యాక్టరీలలో కూడా ప్రొడక్షను అయిం డంటే అక్కడ ఉత్పత్తి అయిన ప్రొడక్ట్సు ఖరీదు Can the Government assure us that they can sell the products at cheaper rates than those at which they are sold by the private entrepreneurs? We should choose such fields where the private entrepreneurs cannot enter. కనుక, అటువంటిచోట్ల కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుచేసి నష్టం అయి, ఇండస్ట్రీయల్ రిలేషన్స్‌లోవున్న అబ్జక్టీవ్స్ ఎచీవ్ చేయలేనప్పుడు ఇవి పెట్టడం ఎందుకు? వాట్ పర్పస్? ముఖ్యమైనది హైదరాబాదు అల్విన్ మెటల్ వర్క్స్. ఈనాడు 42 లక్షల రూపాయల లాసులో వున్నాము. What is the Government's relationship with this industry? Is the industry in Birlas' hands or is it in the hands of the Government? We are in an anomalous position We give a lot of loans and subsequently change them into Government shares. The Government should make the position clear, whether the industry is in the hands of Government or in the hands of Birlas. తరువాత, ముఖ్యమంత్రిగారి రిపోర్టులో కూడా చెప్పారు. కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి. ప్రయివేటు రంగంలోవున్న షుగర్ ఫ్యాక్టరీల విషయం తీసుకోండి. వారు ఎప్పుడు యిన్‌స్టాల్ చేసినప్పటికీ కూడా ఆ తరువాత పంవత్సరంనుంచి వారికి లాభాలు వస్తున్నాయి. మనకు 10 ఫ్యాక్టరీలు వున్నాయి. వాటిలో ఏ ఒక్కదాంట్లో కూడా లాభం వచ్చిన పాపాన పోలేదు. ఒక్క పాలకొల్లు ఫ్యాక్టరీ మాత్రం నో ప్రాఫిట్, నో లాస్ లో రన్ అవుతున్నది. ఆముదాలవలస 82 లక్షలు, చోడవరం 88 లక్షలు, చిత్తూరు 57 లక్షలు, నిజామాబాదు 98 లక్షలు, కాండవ 19 లక్షలు—యీ విధంగా నష్టంలోనే నడుస్తున్నాయి. ప్రతి ఇండస్ట్రీకూడా ఇన్ వేరియబుల్‌గా, అట్లా ఒక రూలు పెట్టుకున్నట్లుగా లాసులోనే నడుస్తున్నాయి. ఇది మేనేజిమెంటులో లోపం అయితే వీటినసలు మనం ఎందుకు వడపాలి? ఈనాడు మళ్ళా రెండుమూడు కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు

ఇండియా గవర్నమెంటుకు రికమెండు చేస్తున్నారు—కడపలోను, గుంటూరులోను పెట్టడానికి. I want to know from Government what is the social objective that they are going to achieve by having these industries in the co-operative sector. They have become fields of corruption and demoralisation. If that is their objective let them have satisfaction. If there are no other objectives let them tell us. తరువాత, మేనేజిమెంటు గురించి చెప్పవలసిన అవసరం వున్నది. మొత్తం దేశంపైన పబ్లిక్ సెక్టారులో 80 ఇండస్ట్రీస్ వున్నాయి. మనకు 10, 12 వున్నాయనుకోండి. మేనేజిమెంటు సక్రమంగా చేసుకోలేకపోతే చాలావల్ల ...

Mr. Speaker:—You require half-an-hour or 45 minutes? Please try to adjust it in the shortest possible time.

శ్రీ బి. రత్నసభాపతి.—భారతదేశం మొత్తంపైన మేనేజిమెంటు గురించి పబ్లిక్ సెక్టారులోగాని, ప్రయివేటు రంగంలోగాని చాలా తీవ్రంగా ఆలోచిస్తున్నారు. మనకు ఇంతవరకూ మేనేజిమెంటు కేడరు అనేది ఒకటి లేదు. ఇప్పుడు ప్రధాన మంత్రికూడా దాని గురించి చాలా ఆందోళన పడుతున్నారు. మనకు యీనాడు నష్టాలు వస్తున్నాయంటే, అండర్ యుటిలైజేషన్ ఆఫ్ లేబర్ కెపాసిటీ జరుగుతోంది అంటే, మొత్తం వున్న శక్తినంతా ఉపయోగించుకోలేకపోవడం వలన మొత్తంపైన 20 పర్సంటు, 30 పర్సంటు నష్టపడుతున్నామని అంటే దానికి అన్ని కారణాలలోనూ ఒక కారణం యీ మేనేజీరియల్ కేడరు లేకపోవడమే. మేనేజిరియల్ కేడరు లేకపోవడంవల్లనే ఇది అంతా సక్రమంగా జరగడంలేదు. ఇక ఆ పాయంటు వదలి ఒక చిన్న ముక్క చెబుతాను. మన పరిశ్రమల డిపార్టుమెంటు ఎట్లా నడుస్తున్నదో చూడండి. There is one I.A.S. Officer holding three jobs-Director of Commerce, & Export Promotion and Managing Director of Small Scale Industries Development Corporation, and Mining Corporation. ఈ మూడు డిపార్టుమెంటులు పెద్ద డిపార్టుమెంటులని తమకు తెలుసు. వీటన్నింటికి ఒకే ఆఫీసరును పెట్టి లాభాలు రావాలంటే ఎఫిషెంటుగా జరగాలంటే ఓహించడానికి కూడా వీలులేని పరిస్థితి అన్న మాట. అందుచేత మేనేజీరియల్ కేడర్ గురించి ప్రత్యేకమైన దృష్టితో ఆలోచించవలసి ఉందని తెలియచేసుకుంటున్నాను. అక్కడకు పంపే వారిగురించి కూడా ఒక కోలబద్ద పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రతి పరిశ్రమకు 10 నుంచి 18 కోట్లు వరకు పెడుతున్నాము. మానేజిమెంటుకు ఐ. ఏ. ఎస్. వారిని పంపుతున్నాము. వారు టాలెంటెడ్, బ్రెయిన్స్ ఉన్న వారు. ఐనప్పటికి అట్టి ట్యూడ్, ట్రయినింగ్, బ్యాగ్రౌండు దృష్టిలో పెట్టుకుని మానేజిమెంటు పదవులకు సరియైన వారిని పంపుతున్నామా అనేది ఆలోచించాలి. దీనివల్లనే చాలా నష్టం వస్తున్నది. ఒక పెద్ద మనిషి మానేజిమెంటు కాడర్ పై ఒక పుస్తకం వ్రాసాడు. అందులో ఇట్లా అన్నాడు, "The one factor which was neglected in this colossal effort for industrial and technical development was the managerial dimension" మానేజీరియల్ డైమన్షన్ రోజురోజు పెరిగిపోతున్నది. ప్రయివేటు రంగంలో కాని పబ్లిక్ రంగంలో కాని పరిశ్రమలు పూర్తిగా తమ కెపాసిటీకి ఉపయోగపడి లాభాలు సంపాదించడం కాని సంఘానికి ఉపయోగపడ

పడడం కాని జరగాలంటే వీటిపై ఆధారపడవలసి ఉంటుంది. ఈ విషయమై మన రాష్ట్రంలో కూడా నెగ్గట్టు చేస్తున్నాము. ఇది సక్రమంగా జరిగితే కాని ఉపయోగం ఉండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ప్రత్యేకమైన ట్రయినింగ్ ఇప్పించి ఆ సబ్జక్టును వదిలిపెట్టి మరొక దానిలో పడవేయడం కూడా జరుగుతోంది.

శ్రీ బి. రత్నసభాపతి :—నా వద్ద అపాయంటు కూడా ఉంది. కాని చెప్పడానికి సైంలేదు. స్మాల్ స్కేలు ఇండస్ట్రీస్ గురించి మాకు పెద్ద పుస్తకం ఇచ్చారు. దానికి రు. 25 లు ఖర్చు ఐనది. మన అందరికి ఉపయోగపడుతుందని మూడు రూపాయలే పెట్టి మనకు ఇచ్చారు. చదవడానికి నాలుగు రోజులు మొదలు పెట్టాను. అసలు స్మాల్ స్కేలు పరిశ్రమలు స్థాపించే ఉద్దేశమే మరుగున పడిపోతున్నది. మన ప్రభుత్వం కాని ఇండియా గవర్నమంటు వారు కాని ఏమి చెప్పారు? స్మాల్ స్కేలు పరిశ్రమలు రెండు అబ్జక్టివ్స్ సాధించాలి అన్నారు. ఒకటి, కన్స్యూమర్సుకు అవసరమైన వస్తువులను సత్వరం ఉత్పత్తి చేయడం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో. రెండవది, లార్జిస్కేలుఇండస్ట్రీకి ఆన్సిలరీగా ఉపయోగపడడం. ఇవి నెరవేరుతున్నాయా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఆంధ్రదేశంలో ఎన్నో స్మాల్ స్కేలు పరిశ్రమలున్నాయి. ఒక్కటైనా లార్జిస్కేలు ఇండస్ట్రీకి ఆన్సిలరీగా ఉపయోగపడుతున్నదా? Why is it that these industries are now promoted· పట్టంచెరువులో ఇండస్ట్రీయల్ ఎస్టేటు తయారు చేసారు. రామచంద్రాపురంలోని లార్జిస్కేలు ఇండస్ట్రీకి ఆన్సిలరీగా ఉపయోగపడుతుందని అనుకున్నారు. ఒక్క యూనిటైనా ఆ పని చేస్తున్నదా? ఇంపోర్టెడ్ రా మెటీరియలు పర్మిట్స్ కోసం శప్పమరెందుకు ఉపయోగపడడం లేదు. అప్లికేషను పెట్టిన వ్యక్తి ఆఫీసులో వారికి సంబంధాలు కలిగించడానికి ఉపయోగపడుతుంది తప్ప రా మెటీరియల్ ఉపయోగించుకుని కన్స్యూమరుకు ఇమీడియట్‌గా అందించే పరిస్థితి లేదు. ఇక స్మాల్ స్కేలు పరిశ్రమ చేసే పనిని లార్జిస్కేలు ఇండస్ట్రీ చేయవలసివస్తున్నది. మోడరన్ బేకరీ రొట్టి తినే ఉంటారు. అది స్మాల్ స్కేలు ఇండస్ట్రీ చేయవలసిన పని. లార్జిస్కేలు ఇండస్ట్రీ చేస్తున్నది. ఈ రకంగా చేయడంవల్ల ఒక దానిని మరొక దానికి కాంపిటీషను వస్తున్నది. There is a conflict; there is no question of link between the two. మనం ఎక్కడికి పోతున్నాము? At this rate of this chaotic system of development of industries are we preparing industries or economic development or are we creating chaos here? దీనిని శీఘ్రంగా ఆలోచించాలని ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. హై పవర్ కమిటీకి వేస్తే ఇటువంటివన్ని ఆలోచిస్తారు. ఇక మీరు మాకు సంబంధించినది రాయలసీమలో మైనింగు గురించి.

శ్రీ సి. వి. కె. రావు :—ఇంతేనా? మీ ఇద్దరికి సంబంధించినదంటే ఏదో అనుకున్నాం.

(శ్రీ బి. రత్నసభాపతి :—అప్పుడప్పుడు డిసప్పాయంటు ఐపోతూంటాడు)

సి. వి. కె. రావు

Mr. Speaker :— Charity begins at home.

(శ్రీ బి. రత్నసభాపతి :—రాయలసీమలో మైనింగ్ పొటెన్షియాలిటీస్ చాలా ఉన్నాయని అంటున్నాము. అనేక రిపోర్టులుకూడా ఉన్నాయి. కాని లైసెన్సింగ్ పద్ధతి చాలా అవకతవకగా ఉంది. కడప జిల్లాలోనే 180 లైసెన్సులు ఇచ్చారు. ఇందులో ఎన్ని ఉపయోగిస్తున్నారు? మూడవవంతు కూడా ఉపయోగించడంలేదు. ప్రతి లైసెన్సుకు ఏరియాకూడా డిమార్కేటు చేస్తారు. ఆ ఏరియాలో మా ఇండ్లుకూడా చేరిపోతాయి. Even the houses have been found in the leased areas. That means I cannot live if they implement that lease document. మా జిల్లా మొత్తం ఈ లైసెన్సింగు ఏరియాలతో నిండిపోయింది దీనివల్ల వచ్చే నష్టం ఏమిటంటే — ప్రభుత్వం చేసే ప్రయత్నం లేదు. మినరల్స్ ఎక్స్‌ప్లాయిట్ చేసి ఆర్థికాభివృద్ధి సాధిద్దాం అనే మాట సున్న ఐపోయింది. ప్రయివేటు రంగంలో గుజరాత్‌నుంచి మిగతాచోట్ల నుంచి వచ్చినవారు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. బోర్‌టైట్ కెమికల్స్ అని 10 కోట్ల ప్రాజెక్టు కడపలో పెట్టారు. వారికి మాసానికి 5600 టన్నుల బెరైట్సు కావాలి. వారికి ఇచ్చిన ఏరియాలో అంతా రావడంలేదు. వంద టన్నుల కంటె వస్తాయనే నమ్మకంలేదు. ఆ ఫాక్టరీ ఎట్లానడవాలి? వారికిచ్చినదానిలో మూడవ వంతు తప్ప యుటిలైజ్ చేయడంలేదు వారుకూడా బాంబేతోను, కలకటాతోను ఎగ్రిమెంట్సు కుదుర్చుకున్నారు. వారికి ఎక్స్‌పోర్టు చేయడానికి అవకాశం లేదు. ఈ పరిశ్రమలు బ్రతికేది ఎట్లా? It is like the dog in the barn yard. Neither the dog lays eggs nor allows the hen to lay the eggs. ఇదే పరిస్థితి శ్రీకాకుళంలోకూడా ఉందని విన్నాను. నాలుగు మూలలూ కాలు ఇండియా గవర్నమెంటు మైనింగ్ సర్వే డిపార్టుమెంటువారికి ఇచ్చారు. తొమ్మిది సంవత్సరాలుగా ఏ సర్వే చేయరు. మనవారిని సర్వే చేయనివ్వరు. సంవత్సరానికి కొంత ఇస్తారు. అది తీళాలకు సరిపోతుంది. మైనింగ్ పొటెన్షియాలిటీస్ లీక్ ఐపోయాయి. వారు చేయరు. డబ్బు లేదు. ఫీజిబిలిటీ రిపోర్టు తయారు చేయడానికి రిస్క్ తీసుకునే స్థితిలో ఉండరు. మైనింగ్ డెవలప్‌మెంటు ఈ విధంగా ఉంది. మన పరిశ్రమలు బాగుపడాలన్నా పెరగాలన్నా రాజకీయ దృష్టిని ప్రక్కకుపెట్టి ఉపయోగపడే మనుష్యులను తెచ్చి జరిపించాలి. దీనికి ఒక హైపవర్ కమిటీని వేసి సర్వే రిపోర్టు తయారుచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

HALF. HOUR DISCUSSION

re : RELEASE OF CONVICTS DUING THE GANDHI CENTENARY YEAR.

(శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, మీకు అందరికి తెలుసును. గాంధీ గారి జీవితం, వారి ఆశయాలను గురించి చెప్పవలసిన అవసరంలేదు. వారు బ్రతికి ఉన్నంతవరకు ఆఖరుకు వారు చచ్చిపోయిననాడు కూడా ఎవరు ఏమి చేసి

నప్పటికి శిక్షించవలసిన అవసరంలేదనే సిద్ధాంతాన్ని ప్రబోధం చేశారు. ఆయన శతజయంత్యుత్సవం జరుపుకుంటున్నాము. వారిని జ్ఞాపకం చేసుకుని కార్యాచరణ చేస్తే చాలా బాగుంటుంది అని మనందరం భావించాము. అందువల్లనే ముఖ్యమంత్రిగారికి రెండు మూడు సార్లు ప్రాధేయపడి చెప్పుకోవడం జరిగింది. కేవలం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన విషయంకాదు. నిన్న నాకు ఒక ఉత్తరం వచ్చింది. క్రిమినల్ దగ్గరనుంచి కాదు, ఎడ్వకేటు దగ్గరనుంచి కాదు, నా కాన్‌స్టిట్యుయన్సీనుంచి. శతజయంత్యుత్సవం జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వం చేయవలసిన ప్రధానమైన కార్యక్రమాలున్నాయి. ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పుడు చేశాము. ఇంతకుముందు చేశారు. ఈ సందర్భంలో వారిని స్మరణ చేసుకోవడంలో ఏదయినా ఒక కార్యక్రమం చేసుకుంటే బాగుంటుందని ఉద్దేశించారు. అందులో యింతకంటె మనం చేయగలిగింది ఏమీలేదు. మిగతా ఏమి చేసినప్పటికి కూడా ఖైదీల విషయంలో దయ చూపించి విడిచిపెడితే బ్రహ్మానందరెడ్డిగారి పటాన్ని జేబులో పెట్టుకుని శ్రీ వెంకటేశ్వర్లువారి పటం పెట్టుకున్నట్లు పెట్టుకుని పూజచేస్తారు అనుకుంటాను. వారు అఫీషియేట్ చేస్తారు. వారిని విడుదల చేస్తారని మా పార్టీ తరపున ఆశిస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, గాంధీగారి శతజయంతి ఉత్సవం అక్టోబరు రెండవ తారీకున జరుగుతుంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని యివ్వడు రకరకాలుగా ఉండే ఖైదీలు జైలులో ఉన్నారు. వారిలో రాజకీయ ఖైదీలు ఉన్నారు. మామూలుగా శిక్షించబడిన ఖైదీలున్నారు. వారందరినికూడా విడుదల చేయవలసినదిగా అన్నిపార్టీలతో కూడిన నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ అనేటటువంటిది ఒకటి ఏర్పడినది, ఈ శతజయంతోత్సవముల సందర్భంలో వారు యిచ్చిన రికమెండేషన్ను ప్రకారంగా శ్రీ కన్విక్టుని ఎక్సెప్ట్ స్పెయింగ్‌కోసం జైలులో పెట్టబడినవారు తప్ప తక్కిన వారిని విడుదల చేయాలని, తరువాత రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని అన్నారు. అందులో స్టీల్ ప్లాంట్ యాజిటేషన్‌లో జైలులో పెట్టబడినవారున్నారు. తెలంగాణా ఉద్యమం వారున్నారు, అదేవిధముగా యాంటీ హిందీ యాజిటేషన్ క్రింద ఖైదీలున్నారు. వారినందరిని విడుదల చేయాలి. అదీకాకుండా అండర్ ట్రయిల్ ప్రిజనర్సు ఉన్నారు. స్టీల్ ప్లాంట్ యాజిటేషన్ ప్రిజనర్సు ఎప్పటినుంచో ఉన్నారు. వారు చాలాకాలం నుంచి కోరుతున్నారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు అసెంబ్లీలో ఉన్నప్పటినుంచి వారిని విడుదల చేయాలని కోరుతూ వచ్చారు. రాజకీయ సందర్భంగా ఒక సమస్యపైన జరిగిన వ్యవహారం కాబట్టి దానిని తప్పకుండా ఆలోచనచేయాలి. ఇదేదో మామూలుగా కాకుండా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు జనరల్ యామ్నెస్టీ ఇచ్చాము. అయితే దానిలో కొన్ని ఇబ్బందులున్నాయి. ఏది మంచి చేసినా చెడురావచ్చును. అది ప్రభావంగా తీసుకోకూడదు, తప్పనిసరిగా ఆమ్నెస్టీ డిక్లేరు చేస్తే గాంధీ శతజయంతోత్సవంలో ఫిట్టింగా ఉంటుంది. అలాకాకుండా జి. ఓ. 200 డేటెడ్ 16-2-69 అనుకుంటాను. ఆ జి. ఓ లో సంవత్సరానికి ఒక నెలమాత్రమే తగ్గిస్తామన్నారు. అది ఏమాత్రం సరిపోదు. ధేనికి కూడా

కాకుండా పోతుంది. ఎవరో చేసినారు కాబట్టి మనం చేశాం అనేది కాకుండా ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే కూడా మనం ఇచ్చే రెమిషన్ చాలా తక్కువగా ఉంది. క్యాబినెట్ సమావేశం కాబోతున్నది. ఈ సందర్భంలో అన్ని దృక్పథాల నుంచి ఆలోచన చేసి చేస్తే గాంధీగారి ఆత్మ శాంతి కలుగుతుంది. కుడి చెంప కొడితే ఎడమచెంప ఇవ్వాలనే సిద్ధాంతాన్ని నమ్మినవారు గాంధీజీగారు. అందుచేత చాలా ఉదారంగా ఆలోచన చేసి అందరిని విడుదల చేస్తారని నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చేసిన సిఫార్సులను తప్పకుండా దృష్టిలో పెట్టుకొని యామ్నెస్టీ అమేరకైనా చేసి తమ ఉదారతను ఈ శుభ సందర్భంలో డిక్లేరు చేయాలని కోరుతూ కలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు):—అధ్యక్షా, ఈ సమస్య పైన క్యాబినెట్టు సమావేశం ఉండడానికి ముందు నేను ముఖ్యమంత్రి గారికి చాలా హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. దీని విషయం లోపల చాలాగుంది చాల ఆతృత పడుతున్నారు. ఏదో ఇచ్చామంటే ఇచ్చామని ఏడాదికి ఒక నెల అంటే అది కూడా కాదు ఆన్ ఎక్స్‌పైర్డ్ పోర్షన్ ఆఫ్ ది సెంటెన్స్‌లో ఏడాదికి ఒక నెల. అది ఇచ్చినా ఇవ్వకపోయినా ఒకటే. అందుచేత ఆ పాలసీ వదిలి పెట్టి నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ వారు చేసిన రికమెండేషన్సును పాటించి కనీసం 5 సంవత్సరాలైనా ఇవ్వాలి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు చేశారు. నాగార్జునసాగర్ కాలువలు వదిలిపెట్టినప్పుడు రెండు సంవత్సరాలు ఇచ్చారు. గాంధీ సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంలో క్రిమినల్స్ ఇంపాజిబుల్ ఆఫ్ రిఫర్మేషన్ అనే వద్దతిలో పాత దృక్పథంతో చూడడం మంచిది కాదు. నేను ఈ మధ్య చూశాను. ఏదో భార్యతో జాఫ పడలేక పంచాయతీలలో కాకాలికావేళంలో చేసినటువంటి తప్పుకి జన్మంతా మర్డర్సు చేస్తారనేటట్లు చేయడం మంచిది కాదు. గాంధీగారి శాంతికోసం ఖైదీలను విడుదల చేసి పుణ్యం కట్టుకోవాలని ప్రార్థిస్తూ ఉదారంగా చేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బి నరసింహారెడ్డి (కొల్లాపూర్):—అధ్యక్షా, నేను చాలసార్లు అక్రమంగా జైలుకు వెళ్లాను. ఖైదీలతో నివసించడం జరిగింది. నేరప్రవృత్తిని పెంచే పద్ధతిలోనే శిక్షించే పద్ధతి జరుగుతున్నది. గాంధీ శతజయంత్యుత్సవ సందర్భంగా ఆయన సిద్ధాంతాలకు పూర్తిగా అంకితం అవుతున్నామని చెబుతున్న మన పాలకులు కనీసం చెప్పే అభిప్రాయాలకి వ్యతిరేకం చేకూర్చడానికి గాంధీజీ హృదయప్రవర్తన సిద్ధాంతం ప్రధానంగా ఆధారం తీసుకున్నప్పుడు నేరప్రవృత్తిని ఈ పద్ధతులలో కాకుండా నేరస్తుల మనస్తత్వం దూరం చేయాలని గాంధీ సిద్ధాంతాల మార్గం తీసుకోదలచుకున్నప్పుడు ఈరోజు జనరల్ అమ్నెస్టీ ప్రకటించడం అవశ్యం అని చెప్పదలచుకొన్నాను. అందువల్ల జనరల్ అమ్నెస్టీ ప్రకటించడానికి సిద్ధంగాలేని పరిస్థితులలో సంవత్సరానికి ఒకనెల ప్రకటించడం కళ్ళుతీళ్ళు తుడిచేటట్లుంది. గాంధీ శతజయంత్యుత్సవాలకు న్యాయం చేకూర్చినట్లు కాదు. అపహాస్యం చేసినట్లు అవుతుంది. ఖైదీల ఎడల అపహాస్యం చేసినట్లు అవుతుంది. నేరప్రవృత్తిని తొలగించే చర్య తీసుకోవాలంటే జనరల్ అమ్నెస్టీ ప్రకటించడం

ఒకటే మార్గం. కనీసం ఒకటి రెండు సంవత్సరాలు శిక్ష అనుభవించిన వారందరిని విడిచిపెట్టాలి. రాజకీయ ఖైదీలందరిని వదిలిపెట్టాలి. జనరల్ అమ్నెస్టీ ప్రకటించాలని మా ఉద్దేశ్యం.

(శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, మూర్తిగారు చెప్పినట్లు సాధారణంగా ఎక్కువ కేసులు తాత్కాలిక ఉద్రేకాల వల్లనే జరిగినవి. వారి విషయంలో గాంధీగారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి. ఉదార వైఖరిని అనుసరించాలి. బాల నేరస్తులు బోర్‌స్టల్ స్కూల్సులోను వర్టిఫైడ్ స్కూల్సులోను ఉంటున్నారు. వారిని ఉద్రేకంలో తలిదండ్రులు పంపించినప్పటికి తరువాత తండ్రుల కంటె తల్లులు ఎక్కువగా తోలించి పోతున్నారు. మా తాలూకాలో ఇద్దరు బాలకులను పంపించినప్పుడు పంపించారు. తరువాత తల్లులు ప్రతినిత్యం బాధ పడుతున్నారు. వారి హృదయ తోభ నాకు తెలుసును.

(శ్రీ అర్. మహానంద :—ఇది చాల గొప్ప విషయము. జనరల్ అమ్నెస్టీ కాబట్టి అందరిని వదలిపెడితే బాగుంటుంది. ఈ కేసు, ఆ కేసు అని తరతమ భేదాలు లేకుండా చేస్తే చాల బాగుంటుంది. దానితోపాటు రాజకీయ నాయకులు కూడ వున్నారు. అందరిని దగ్గరకు తీసుకొనిరావడానికి అవకాశము కల్గిస్తుంది. ముఖ్యమంత్రిగారు విశాల దృష్టితో ఆలోచించి అందరిని వదలిపెట్ట డానికి చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri G. Sivaih :–Mr. Speaker. I do not recommend to the Government to release all the prisoners who are now undergoing imprisonment in the various categories. But however I would like to advise the Government to release all except the prisoners who have been convicted under various charges like corruption, Smuggling; black-marketing, tampering of records, cheating, espionage, etc. Other than these, all others may be released. Prisoners who might have been undergoing imprisonment for hurt cases or theft, etc. – it is a different line of thinking in these cases. One might have Committed theft because of hunger or one might have murdered some other person because of certain ill-feelings; that is only in between two persons whereas this affects the entire State and the entire public. Therefore the people may not be released, Sir.

One more point is - the Minister should take bold steps to release all the Naxalite Communists because they have fought against certain corrupt methods in the State. We must have sympathy; they have now taken up certain revolution with the outlook of rectifying certain defects in society. The idea seems to be very good. The ideals are good; I may not agree with the methods of the Naxalite Communists. They shall be released under the present circumstances, Sir. That is all what I can urge, Thank you.

(శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య :—జైలులో వున్నవారిని వదిలిపెట్టా లన్నప్పుడు వారు తప్పు చేయలేదు కనుక వదిలిపెట్టాలని చెప్పడానికి సిద్ధముగా లేము. నేరాలు చేశారు. ఆ నేరాలను బట్టి కోర్టు శిక్షలు చెప్పినవి. పూర్వం

రాజధికాలు వున్నప్పుడు రాజుగారి పుట్టినరోజు అనో, చనిపోయిన రోజు అనో అమ్నెస్టీ ఇవ్వడం ఉండేది. ఆట్లాగే ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు మనమే కాకుండా జైల్లులో వున్నవారు కూడ సంతోషంగా ఉండాలని ఖైదీలను వదిలి పెట్టడం జరిగినది. ఎవరెవరిని వదిలిపెట్టాలనే సమస్య వచ్చినప్పుడు ఒక్క మినహాయింపు కూడ అక్కరలేదని నా అభిప్రాయం. ఇప్పుడు తప్పులు ఎంచ డము లేదు. అదిచేస్తే ప్రారంభించాలి. అది మరల అక్కడున్న పోలీసు అధి కారులు చెప్పాలి. ఇప్పుడున్న అడ్వయిజరీ బోర్డుకు కాగితం రావాలి అంటే అక్కడున్న సబ్-ఇన్ స్పెక్టర్ నుంచి రావాలి. వారికి ఏ 100 రూపాయలో లంచం ఇస్తేగాని ఆ కాగితం అక్కడ నుంచి కదలదు. ఆ కండిషన్ పెడితే కరప్షన్‌ని నేర్పినట్లు అవుతుంది. ఖైదీలు అందరూ నేరం చేసే జైలుకు పెళ్ళా రని అనుకోవద్దు. అక్కడ వున్న ఎవిడెన్స్‌నుబట్టి అధారపడి ఉంటుంది. ఎవరి కైనా రాజకీయ నాయకునికి కోపం వచ్చి వీడిని పెట్టరా అంటే పోతాయి. అదే విధంగా నాగార్జునసాగర్ నీరు వదిలే సందర్భంలో జబ్బుగా ఉన్నవారిని వదిలి పెట్టాము అన్నారు. చీటింగ్ క్రింద శిక్షపడిన నేరస్థులను వదిలిపెట్ట వచ్చునా ? హత్య కేసుల సంబర్భంలో శిక్ష పడిన వారిని వదిలిపెట్టవచ్చునా అనే వ్యవహారమంతా వస్తుంది. మరల అడ్మినిస్ట్రేటివ్ అధికారుల చేతులలోకి పోతున్నాం. ఖైదీల మీద ప్రేమా, గాంధీజీపైన ప్రేమా అని ముఖ్యమంత్రి గారు అన్నారు. రెండూ వుండడం వల్లనే ఈ సందర్భంలో ఇది చేస్తే బాగుం టుందని మనవిచేస్తున్నాము. లైఫ్ సెంటెన్సు, ద్వీపాంతరవాసము అన్నప్పుడు 20 సంవత్సరాలు వాస్తవంగా 14 సంవత్సరములు రెమిషన్సు వస్తే 6 సంవత్స రములు, 8 సంవత్సరములకు వచ్చినవవారువున్నారు. అంతకంటే తెలివితేటలు వున్నవారు శిక్షపడిన 8 నెలలకు, 6 నెలలకు పెరోలుపైన బయటకు వచ్చిన వారు వున్నారు. దిక్కులేనివారు అక్కడే వున్నారు. నిన్న వచ్చిన వారు ముందు పోతున్నారేమిటి అని అనుకొంటున్నారు. జనరల్ అమ్నెస్టీ లోనే వారికి సంతృప్తి వస్తుంది. రూల్స్ పెడితే వారికి సహాయం ఎవ్వరూ చేయ లేరు. దేవుడు ఒక్కడే సహాయం చేయాలి. ఏ చిన్న కన్షెషన్ ఇచ్చినా తెలివికలవారు, డబ్బు వున్నవారు సంపాదించు కొంటారు. దిక్కులేని వారికి ఇస్తాము అనే ప్రధానమైన పాయింటును ఆలోచించినపుడు జనరల్ అమ్నెస్టియే మార్గము. బయటకు దొంగలు వస్తే ఏమి అవుతుంది. పెరోలు మీద వస్తే ఏమీ చేశాము ? 6 నెలలో, 8 నెలలో శిక్ష అయిన తరువాత వచ్చి చేతులు కొడితే ఏమి చేస్తాము ? ఒక హిస్టారికల్ ఈవెంటు చేయడానికి బోల్డ్ స్టెప్ తీసుకొంటామా లేదా అనేది తప్ప వివరాల లోకి పోవడము నా కొరిక కాదు.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ) :—అధ్యక్షా, మిత్రులు అందరు చెప్పి నట్లుగా ఏ కేటగిరీకి చెందిన ఖైదీలు అయినప్పటికి అందరిని వదిలిపెట్టాలని మనవి చేస్తున్నాను. జైలులో వుంటే ప్రశాంతత ఆయా ప్రాంతాలలో వుండదా అంటే ఖైదీలు జైలులో వున్నా గలాటాలు జరుగుతున్నవి. వారిని కొట్ట

పెట్టినా గలాటాలు జరుగుతున్నవి. మూటికి 95 మంది సభ్యులు అందరు ఖైదీలను వదిలిపెట్టాలనే అభిప్రాయముతోనే వున్నారు. మంచి అవకాశాన్ని తీసుకొని అందరిని వదిలిపెడితే ముఖ్యమంత్రి గారి పేరు చిరస్థాయిగా ఉండిపోతుంది. అందువల్ల తప్పకుండా అందరిని వదిలిపెడతారని ఆశిస్తున్నాను.

(శ్రీ) డి. వెంకటేశం :—అధ్యక్షా, గాంధి శతజయంతిని మనం జరుపుకొంటున్నాము. మా ప్రాంతంలో జరిగిన ఒక సంఘటన చెబుతాను. పొరుగు రాష్ట్రంనుండివచ్చి మా ప్రాంతంలో ఒకరి ఇంటిపై 25 మంది దాడిచేశారు. సెల్ఫ్ ప్రొటక్షన్ కోసం తుపాకితో రెండుసార్లు కాల్చారు. అయినా కేసు పట్టాయించి మర్డర్ కేసుక్రింద అతనికి 7 సంవత్సరాలు శిక్ష వేశారు. ఇటువంటి కేసులు చాలావున్నాయి. 1956 లో ఆంధ్రరాష్ట్రం వర్ధిల్లినప్పుడు ప్రకాశం గారు శుభసూచకంగా, సహృదయంతో అందరూ సుఖంగా వర్ధిల్లాలని ఖైదీల నందరనూ విడుదలచేశారు. బ్రహ్మానందరెడ్డిగారు వారికంకేటి తీసిపోయినవారు కారు. వీరికీర్తి తగ్గిపోకుండా యింకా ఇనుమడించేటట్లుగా ఖైదీలనందరినీ ఊకుమ్మడిగా అక్టోబరు 2 వతేదీలోపు విడుదల చేయాలని మనవిచేస్తున్నాను

(శ్రీ) సిహెచ్. సుబ్బారాయుడు :—అధ్యక్షా, మీరు క్రిమినల్ లాయరు, రాయలసీమ జిల్లాలలో ఖూనీలు ఎక్కువగా జరుగుతూవుంటాయి. మామూలుగా ఎఫ్.ఐ.ఆర్ ఇవ్వటం, సమయానికి అక్కడలేనివారిని, గ్రామంలోలేని వారిని కేసుల్లో మొదటి ముద్దాయిగా పెట్టడం జరుగుతూ వుంటుంది. ఇవన్నీమీకు తెలుసు. అటువంటివారికికూడ సాత్యం పై శిక్ష వేయటం జరుగుతూవుంటుంది. ఉరిశిక్షవిధించిన కేసులుకూడ చాలావున్నాయి. కనుక ముఖ్యమంత్రిగారుచాలా ఉదారంగా వ్యవహరించాలి. 57 లో విడుదల చేసిన సందర్భంలో చాలామంది మంచి ప్రవర్తనకలిగినవారైనారు. ఈనాడు గాంధీగారి పుణ్యమా అని వారు మంచి ప్రవర్తనలోకి రాగలరు కనుక ముఖ్యమంత్రిగారు ఖైదీలనందరనూ విడచి పెట్టాలని కోరుతున్నాను.

(శ్రీ) కె. ప్రభాకరరావు :—ముఖ్యమంత్రిగారు విచక్షణరహితంగా —ఏ ఖైదీ ఏ నేరంక్రింద శిక్షఅనుభవిస్తున్నాడని కాకుండా అందరు ఖైదీలను విడుదల చేసి వారంతా రిఫార్మ్డ్ మెనుగా బ్రతికే అవకాశం కల్గించి ఆ క్రెడిట్ పొందాలనిమనవిచేస్తున్నాను.

(శ్రీ) సిహెచ్. వెంగయ్య :—ముఖ్యమంత్రిగారు హృదయంలో ఇవాళ జరిగే కాబినెట్ మీటింగులో తగునిర్ణయం తీసుకొంటారనే విశ్వాసం మాకుఉంది. ఈనాడు బయటవారిలో చాలామందికి గాంధిగారిపై భక్తి తగ్గిపోయింది. ఖైదీలకు గాంధిగారిగురించి చెప్పివారి పేరుతో విడుదలచేస్తున్నామనిచెప్పి వారిలో గాంధిగారిపట్ల భక్తి విశ్వాసాలుకలిగివుండేట్లుగా బోధించి వారిజీవితాలు చిరస్థాయిగా వీరిని జ్ఞాపకం వుండుటకేట్లుగా ముఖ్యమంత్రి అదేమాట విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ) జి. సూర్యనారాయ ;—గాంధి శతజయంతి ఉత్సవ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఖైదీల నందరనూ విడుదల చేయాలనే ప్రతిపాదనను నేను బలపరుస్తున్నాను. దీనితోపాటు ప్రతి గ్రామంలో ఈ ఉత్సవ సందర్భంగా 100లో 50 మందికో అన్నదానం చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) ఎం. రఙ్గయ్య (ఖమ్మం):—అధ్యక్షా, చారిత్రాత్మక సంఘటనలు ఆనన్నం అయినప్పుడు నిర్భంధంలో వున్న కొంతమందిని వదిలిపెట్టటం జరుగుతున్నది. గతంలో నైజాం నవాబు తన సిల్‌గిరా సందర్భంలో కఠిననేరాలు చేసినవారినే ఊకుమ్మడిగా విడుదల చేశారు. జైళ్ళలో అనేక రకాల వారు వున్నారు, భయంకరమైన వ్యాధిగ్రస్థులు ఉన్నారు. వారంతా మానసికంగా ఎంతో బాధ పడుతున్నారు. ఈ మెమోరీ సామాన్యమైనది కాదు. ఈ సందర్భంలో వారిని విడుదలచేసే పుణ్యాన్ని బ్రహ్మానంద రెడ్డి గారు కట్టుకొని అందరకూ ఊకుమ్మడిగా విడుదలచేస్తే వారిని అభినందించని వారు వుండరని మనవి చేస్తున్నాను.

(శ్రీ) జి. లచ్చన్న:—అధ్యక్షా, ఈ ప్రతిపాదన మంచిది కాదు అనేవారు ఎవరైనా వుంటే మాట్లాడమనండి. ఈ నాడు గాంధిగారి శతజయంతి జరుపుకొనే సందర్భం చాటిపోయిన తర్వాత గాంధిగారి పేరుచెప్పుకొనే అవకాశం దొరుకుతుందో లేదోననే భయం వుంది. వారు చెప్పినా అహింసా సిద్ధాంతంలో ఏ పని చేయకపోయినా కనీసం ఈపని చేసినా కొంత బాగుంటుంది. ఈ ప్రతిపాదన మంచిది కాదని చెప్పేవారు వుండరని నా భావం. అలాంటివారు వుంటే వారికి అవకాశం ఇవ్వండి.

(శ్రీ) అబ్రహం:—సాధారణంగా జైళ్ళకు వెళ్ళే వారిలో అలవాటు ప్రకారం వెళ్ళేవారు ఉంటారు, బయట బ్రతకటానికి జీవనోపాధిలేక తిరిగి జైలుకు వెళ్ళేవారు ఉంటారు. అటువంటివారికి 2/3, ఎకరాల భూమి ఇచ్చి ఊకుమ్మడిగా విడుదలచేస్తే బాగుంటుంది.

(శ్రీ) వెంకటరెడ్డి:—Once a criminal is always criminal అనే అభిప్రాయం వుండటం పొరపాటు. క్రిమినల్స్‌గా వున్నవారితో చాలా మార్పులు వచ్చినవారున్నారు. అమాయకులైన వారు ఇన్‌వాల్వ్ అయినవారు వున్నారు. ఈ సందర్భం ప్రతి సంవత్సరం రాదు. ఈ సదవకాశాన్ని తీసికొని ముఖ్యమంత్రి గారు కాబినెట్ మీటింగులో General Imnesty ఇస్తారని ఆశిస్తున్నాను.

